పడితే, ప్రభుత్వం కూలిపోకుండా ఉండేందుకు ఎన్‌సిపిలోని అజిత్ పవార్ గ్రూపును కూడా ప్రభుత్వంలో చేర్చుకొని ఆయనకు కీలకమైన డిప్యూటీ సిఎం పదవిని కూడా ఇచ్చింది. షిండే గ్రూపు ప్రభుత్వం నుండి వైదొలగవలసి వస్తే, ప్రభుత్వం పడిపోకుండా అజిత్‌పవార్ గ్రూపు ఆదుకొంటుందని బిజెపి భావించి ఉండవచ్చు. షిండే శివసేనకు 34 మంది ఎమ్మెల్యేలుండగా, అజిత్‌పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి 44 మంది ఎమ్మెల్యేలున్నారు. ఎన్సీపి చీఫ్ అయిన శరద్‌పవార్ వైపు మిగిలింది 9 మంది ఎమ్మెల్యేలు మాత్రమే. అటు ఉద్ధవ్‌కు మిగిలింది 10మంది ఎమ్మెల్యేలు. ఇలా నంబర్ గేమ్‌లో షిండే గ్రూపు, అజిత్ గ్రూపుతో కలిసి బిజెపి ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఈ పరిస్థితిలో అసలు శివసేన షిండేదే అని స్పీకర్ చెప్పడంతో అజిత్ గ్రూపు అదే ప్రాధాన్యంతో ఉంటుందా, లేక సమీకరణాలు మారుతాయా అనే సందేహం కూడా కలుగుతుంది. 16 మంది శివసేన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హతవేటు వేసి ఉంటే బలాబలాలు తారుమారయ్యేవి. కానీ ఆయన అటువంటి చర్య తీసుకొనకపోవడంతో షిండే ప్రభుత్వానికి ముప్పు తప్పినట్లయింది. షిండే గ్రూపులోని శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడలేదు గనుక, అజిత్ పవార్ గ్రూపులోని ఎమ్మెల్యేలపై కూడా ఎటువంటి అనర్హత వేటు పడకపోవచ్చు. ఇలా షిండే ప్రభుత్వం ఎటువంటి ముప్పు లేకుండా బయటపడినప్పటికి, లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొనడంలో అనేక సమస్యలు చుట్టుముట్టవచ్చు. షిండే గ్రూపు వైదొలగితే, ఆ స్థానంలోకి తాను వచ్చి ముఖ్యమంత్రి అవ్వాలనే అభిప్రాయంతో ఉన్న అజిత్ పవార్‌కు ఈ తాజా పరిణామం మింగుడుపడకపోవచ్చు. ఎన్సీపిలో చీలిక తెచ్చి బిజెపితో ఆయన అందుకే చేతులు కలిపారని కూడా అప్పట్లో అందరు అనుకొన్నారు. ఇప్పట్లో అటువంటి మార్పులు ఇక రావని తేలడంతో ఆయన భవిష్యత్ వ్యూహం ఎలా ఉంటుందనే విషయంలో కూడా రకరకాల అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అజిత్‌వర్గం, షిండే వర్గం ఒకే రకమైన ప్రయోజనాలతో ప్రభుత్వంలో కొనసాగడం కూడా కష్టమే. షిండే గ్రూపు కంటె అజిత్ గ్రూపునకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నారు గనుక తనకు మరింత ప్రాధాన్యం కల్పించాలని అంటే ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అజిత్ కోరే అవకాశం లేకపోలేదు. ఇది షిండేకు ఉండే నిరంతర సమస్య. ఉద్ధవ్ మళ్లీ సుప్రీంను ఆశ్రయిస్తే అప్పుడు ఎటువంటి తీర్పు వస్తుందో అన్నది షిండేకు మరో సమస్య. రెండు మూడు నెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు షిండే, అజిత్ వర్గాలకు పెద్ద పరీక్షగా మారుతాయి. ఆ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించిన వర్గానికి తర్వాత ప్రాధాన్యం పెరగవచ్చు. నంబర్ గేమ్‌లోనైతే షిండే నెగ్గారు కానీ, తర్వాత జరిగే ఎన్నికల గేమ్‌లో ఏం జరుగుతుందో చూడాలి. ఆ గేమ్‌లో ఫలితాలు మారితే ప్రభుత్వంలో పదవులు కూడా మారుతాయనే చెప్పాలి. ఏదిఏమైనా షిండేకు లభించిన ఈ ఊరటను ఆయన ఎంతకాలం కొనసాగించగలుగుతారో చూడాలి. లోక్‌సభ ఎన్నికల తర్వాత మరికొన్ని పరిణామాలు జరగవచ్చనే పరిశీలకులు భావిస్తున్నారు. ●

# తైవాన్‌పైనే ప్రపంచ దేశాల ఫోకస్

తైవాన్

**గన్ని మోహన్**

తూర్పు ఆసియా ప్రాంతంలో స్వతంత్ర దేశంగా కొనసాగుతున్న తైవాన్ ఎన్నికలు ఇప్పుడు ప్రపంచదేశాలన్నింటికీ ఉత్కంఠ భరితంగా మారాయి. ఇందుకు కారణాలు అనేకం అయినా ఆదేశం వెనక్కి తగ్గడంలేదు. ప్రస్తుత అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్ వెన్ రెండు పర్యాయాలు పూర్తిచేసుకోవడంతో మళ్లీ పోటీచేసే అవకాశం లేదు. పైగా ఆమె అనుసరించిన విదేశాంగ విధానంతో చైనా ఆధిపత్యం పెరిగిందని, చైనాతో దూకుడుగా వ్యవహరించడంవల్లనే ఇప్పుడు తైవాన్ భూభాగం మాదేనంటూ బీజింగ్ పాలకులు దుందుడుకుతనంతో ఉన్నారన్న విమర్శలు ఆమె ఎదుర్కొన్నారు. అదే అధికార పార్టీనుంచి ఇప్పుడు గత ఉపాధ్యక్షుడు విలియమ్ లాయ్‌చింగ్‌తే అధ్యక్షబరిలో నిలుచున్నారు. శనివారం జరిగిన పోలింగ్‌లో సుమారు రెండుకోట్ల మందివరకూ ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు సిద్ధం అయ్యారు. దేశవ్యాప్తంగా 18వేల పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేసిన ఈ ద్వీపంలో అధికార మార్పిడి జరిగేందుకు చైనా ఇప్పుడు సుతరాము అంగీకరించడంలేదు. ఎందుకంటే 180 కిలోమీటర్లమేర విస్తరించి ఉన్న తైవాన్ జలసంధి ప్రపంచదేశాల వాణిజ్య జలరవాణాకు కీలకం. దక్షిణ హిందూ సముద్రం మాదేనని చెపుతూ వస్తున్న చైనా ఈ జలసంధి అదే ప్రాంతంలోకి వస్తుండటంతో ఎప్పటికైనా సైనిక చర్యతో అయినా సరే తైవాన్‌ను తమ దేశంలోకి విలీనం చేసుకుంటామని చెపుతూ వస్తోంది. యుద్ధ విమానాలు చక్కర్లు కొట్టాయి. సముద్రజలాల్లో యుద్ధనౌకలను మొహరింపచేసింది. తైవాన్‌ను నయాన్నోభయాన్నో దారికి తెచ్చుకోవాలని శత విధాలా ప్రయత్నించింది. అయినా కూడా ప్రస్తుత అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్‌వెన్ ఎంతమాత్రం తగ్గలేదు. ఎన్నికలకు పిలుపునిచ్చింది. ఎన్నికలు జరిగినా ఉపేక్షించబోమని, తమ భూభాగంలో ఎప్పటికైనా తైవాన్ కలిసిపోతుందంటూ చైనా పాలకులు మరింతగా భయపెడుతున్నారు. ఇప్పుడు ఈ ద్వీపదేశానికి కావాల్సింది ప్రజాస్వామ్యం, స్వయం ప్రతిపత్తితోపాటు అంతర్జాతీయ అగ్రరాజ్యాలతో దౌత్యబంధం పెంచుకోవడం. అంతేకాకుండా చైనాను కట్టడిచేసేందుకు తైవాన్‌కు కలిసొచ్చే దేశాలతో మరింత సంబంధాలు పెంచుకోవడం అన్నదిశగా ఆలోచిస్తోంది. అధికారంలో ఉన్న డెమొక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ అభ్యర్థి విలియమ్ లాయ్‌చింగ్‌తే ఇందుకు అన్నివిధాలా అర్హుడని ఆదేశ ఓటర్లు విశ్వసిస్తున్నట్లుగానే కనిపిస్తోంది. ఎక్కువ మంది అయితే ఆయనవైపే మొగ్గుచూపిస్తున్నట్లు తెలుస్తోంది. తైవాన్ ఎప్పటికీ సార్వభౌత్వం కలిగిన దేశమేనని, అదే నిజమని చెపుతున్న లాయ్‌కే ఈసారి ఎన్నికల్లో



లాయ్‌చింగ్‌తే

నప్రాధాన్యం లభిస్తుందని చెపుతున్నారు. అయితే ఆదేశ సార్వభౌమత్వాన్ని కేవలం 12 దేశాలు మాత్రమే గుర్తించాయి. అయితే ఫ్రాన్స్, అమెరికా, బ్రిటన్ వంటి అగ్రరాజ్యాలు మాత్రం తైవాన్‌పై చైనా జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకంటే తైవాన్ జలసంధి మీదుగానే జలరవాణా జరుగుతుంది. ఆదేశాల నౌకలన్నింటిపైనా చైనా పెత్తనాన్ని ఎంతమాత్రం సహించవు అందుకే ఇప్పుడు తైవాన్‌లో లాయ్‌చింగ్‌తేకు ఎక్కువ ప్రాధాన్యత కనిపిస్తోంది. పైగా ఇప్పుడు తైవాన్‌లో ఉన్న ఏకైక సెమికండక్టర్ కంపెనీనుంచి వచ్చే చిప్‌లే ప్రపంచ దేశాలకు అత్యంత కీలకంగా మారుతున్నాయి. ఎంతో పోరాటం చేసిన తైవాన్‌కు ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించుకున్నామని, ఈ వ్యవస్థను ఎవ్వరూ చీల్చలేరని చెపుతున్న లాయ్‌చింగ్‌తేకు ఎన్నికల్లో జనాదరణ కూడా పెరుగుతోంది. ప్రతిపక్షంలో ఉన్న హైయూయి చైనాతో అంటకాగడానికే ప్రాధాన్యతనిస్తున్నారు. చైనాతో సంబంధాలు మరింత పెంచుకుంటేనే తైవాన్‌కు భవిష్యత్తు అంటూ చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో జరుగుతున్న ఎన్నికల్లో అత్యధికులు ప్రస్తుత ఉపాధ్యక్షుడికే పట్టం కడతారని పోలింగ్ సరళి చెపుతోంది. వాస్తవానికి తైవాన్ పసిఫిక్ మహాసముద్రం, దక్షిణచైనా సముద్రాలను కలుపుతూ గేట్‌వేగా ఉంటున్నది. ఆర్థికవ్యవస్థలకు అత్యంత కీలకమైన సెమికండక్టర్ మైక్రోచిప్స్ ఈదేశంనుంచే ఎగుమతులు అవుతుంటాయి. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు ఒకవిధంగా తైవాన్ స్వయంప్రతిపత్తి, సార్వభౌమత్వానికి గుర్తింపుఅని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. మొత్తం 113సీట్లు ఉన్న పార్లమెంటుకు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఇతర సభ్యులను ఎన్నుకుంటారు. అలాగే ఇతర స్థానిక సంస్థలకు సైతం ఒకేసారి ఎన్నికలు పూర్తవుతాయి. ఎన్నికలు పూర్తిఅయితే తమకు దౌత్యపరంగా కొంత వెసులుబాటు పెరుగుతుందని భావిస్తున్న తైవానీయులు ఎన్నికల్లో భారీ సంఖ్యలో ఓటు వేసేందుకు రావడం చూస్తే తైవాన్ ప్రజాస్వామ్య వ్యవస్థకే వారంతా కట్టుబడి ఉన్నట్లు స్పష్టం అవుతోంది. బరిలో ప్రస్తుత అధ్యక్షుడు లాయ్‌చింగ్‌తే తోపాటు అమెరికాకు రాయబారిగా వ్యవహరించిన హిసియావో భికిమ్‌తోపాటు ప్రధాన ప్రతిపక్షం కెఎంటినుంచి కువోమింటాంగ్ పోటీలో ఉన్నారు. వీరితోపాటే బిలియనీర్ టెర్రిగౌ అంటే స్మార్ట్‌ఫోన్ల తయారీసంస్థ ఫాక్స్‌కాన్ అధినేత టెర్రిగౌవ్ కూడా తైవాన్ ఎన్నికల బరిలో ఉన్నారు. అయితే ఆయన గత నవంబరులోనే ప్రజల మద్దతు తక్కువగా ఉన్నట్లు సర్వేల్లో తేలడంతో పోటీ నుంచి వైదొలిగారు. వచ్చే మే నెల నాటికి తైవాన్‌కు కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఈతరుణంలో అత్యధిక తైవాన్ దేశస్తులుమాత్రం విలియమ్ లాయ్‌చింగ్‌తేకు మొగ్గుచూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు జరిగే తైవాన్ ఇప్పుడు ఆదేశానికి ఉన్న జలసంధి కారణంగా ప్రపంచంలోని అగ్రరాజ్యాలన్నీ కూడా ఉత్కంఠతో పరిశీలనచేస్తున్నట్లు తెలుస్తోంది. లాయ్‌చింగ్‌తే ఎన్నికైన పక్షంలో చైనా ఆధిపత్యానికి కొంతవరకూ తెరపడుతుందన్న నమ్మకం కూడా ఆదేశ ప్రజల్లో వ్యక్తం అవుతోంది. అదే జరిగితే అగ్రరాజ్యాల మద్దతుతో తైవాన్ కొత్తఅధ్యక్షుడు చైనాను సాధ్యమైనంతగా దూరం పెట్టవచ్చని పరిశీలకుల అంచనాలు, విశ్లేషణల్లో వాస్తవం లేకపోలేదు. ●

# బంగ్లాలో సమ్మిళిత అభివృద్ధికి అవామీలీగ్ కృషి



పతకమూరు దామోదర్ ప్రసాద్

బంగ్లాదేశ్ పార్లమెంట్ జాతీయ సంసద్ 300 స్థానాలకు జనవరి 7న జరిగిన ఎన్నికల్లో అనుకున్నట్లుగానే అధికార అవామీలీగ్, ఇతర మిత్రపక్షాలు అఖండ విజయం సాధించాయి. అవామీలీగ్ స్వయంగా 222 స్థానాలలో గెలుపొందగా జాతీయపార్టీ వంటి మిత్రపక్షాలు, స్వతంత్రులు 62 స్థానాలు చేజిక్కించుకున్నారు. శ్రీమతి ఖలీదా జియా నేతృత్వంలో ప్రధాన ప్రతిపక్షం బంగ్లానేషనలిస్టు బిఎన్‌పి ఇస్లామిక్ మతవాద జమాత్ పార్టీలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగడం లేదని ఎన్నికలను బహిష్కరించాయి. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా, తటస్థ ఆపద్ధర్మ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎన్నికలు జరపాలని బిన్‌పి చేసిన డిమాండ్‌ను హసీనా తిరస్కరించారు. గోపాల్ గంజ్ 3స్థానం నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన షేక్‌హసీనా వరుసగా 4వ సారి మొత్తంమీద 5వసారి బంగ్లాదేశ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఈ ఎన్నికలు బూటకమని బిఎన్‌పి ఆరోపించగా, ప్రధాని ప్రతిపక్షం పాల్గొనని పార్లమెంట్ ఎన్నికలకు మాన్యత లేదని అమెరికా తదితర పాశ్చత్యదేశాలు అభివర్ణించాయి. ఎన్నికల బహిష్కరణ పిలుపు ప్రభావం కొంత పని చేసినట్లుంది. దాదాపు 12 కోట్ల ఓటర్లలో 42 శాతంమంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవడం అందుకు నిదర్శనం, అయితే ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో హైదరాబాద్ మహానగరంలో కేవలం 39శాతం ఓటింగ్ జరగడాన్ని బట్టి చూస్తే ఆసక్తి, ఉత్సాహం లేని ఎన్నికల్లో ప్రజలు పాల్గొనడం తక్కువేనని స్పష్టమవుతున్నది. బంగ్లాదేశ్‌లో కూడా అవామీలీగ్ అధికార అభ్యర్థులపై పార్టీ తిరుగుబాటుదార్లు, ఇతరులు స్వతంత్రులుగా బరిలో నిలిచారు. బంగ్లానేషనలిస్ట్ పార్టీ 2014 సందర్భంగా కూడాఇవే ఆరోపణలుచేసి ఎన్నికలుబహిష్కరించింది. అయితే 2018ఎన్నికలలో పాల్గొన్నా కేవలం 7స్థానాలే గెలిచింది. వచ్చేఐదేళ్లలో బంగ్లాదేశ్‌ను అన్నిరంగాలలో అభివృద్ధి చేసి ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని హసీనా అన్నారు. ఎన్నికలలో పాల్గొనాలో వద్దో నిర్ణయించుకునేహక్కు ప్రతిపార్టీకి ఉంటుందని, ఒకపార్టీ ఎన్నికలలో పోటీ చేయనంత మాత్రన బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం లేదనడం సరికాదని హసీనా అన్నారు. గత 15ఏళ్ల అధికారంలో వున్న షేక్‌హసీనా అవామీ లీగ్ ఈసారి కూడా ఘనవిజయం సాధించడంతో ప్రస్తుత బంగ్లాపార్లమెంటరీ వ్యవస్థలో తిరుగులేని నాయకురాలిగా నిలిచారు. భారత సైన్యం దన్నుతో బంగ్లా ముక్తివాహిని జరిపిన పోరాటంలో విజయం సాధించి దేశనాయకత్వ బాధ్యతలను చేపట్టిన వంగబంధుషేక్ ముజీ బుర్రహ్మాన్‌ను, ఆయన భార్య, ముగ్గురు కుమారులను 1975లో అప్పటి సున్యాధికారులు దారుణంగా హతమార్చిన విషయం తెలిసిందే. అప్పుడు విదేశాలలో చదువుకుంటున్న షేక్‌హసీనా, ఆమె చెల్లెలు ప్రాణాలతో మిగిరాలు. ఆ తర్వాత 1996లో షేక్‌హసీనా తొలిసారి బంగ్లా ప్రధాని అయ్యారు. తర్వాత ఖలీదా జియా నాయకత్వంలో అధికారానికి వచ్చిన బంగ్లా నేషలిస్టు పార్టీ జమాత్ ఇస్లామ్ తదితర జిహాదీ శక్తుల ఒత్తిడికి లొంగి ఇస్లామిక్ రాజ్యాంగంగా మార్చిహిందువులకు హక్కులులేకుండా చేసిన మతవాద, భారతవ్యతిరేక, అమెరికా అనుకూల విధానాలను అనుసరించి ఉపఖండంలో అశాంతికి అజ్యం పోశారు. 2018 పార్లమెంట్ ఎన్నికలలో 80శాతం ఓట్లుపోలవ్వగా ఈసారి 42శాతంమంది మాత్ర మే ఓటింగ్‌లో పాల్గొన్నట్లు బంగ్లాదేశ్ ప్రధాన ఎన్నికల కమిషనర్ కాజీ హబీబుల్ అవల్ తెలియజేశారు. గెలిచిన వారిలో 62మంది అవామీ లీగ్ తిరుగుబాటుదారులు, అనుకూల స్వతంత్రులున్నందున, అర్థవంతమైన ప్రతిపక్షం ఉండకపోవచ్చని పరిశీలకులు అభిప్రాయడ్డారు. స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరిగాయని ప్రపంచానికి చాటడానికి వారిని పోటీకి అవామీలీగ్ ప్రోత్సహించింది. బంగ్లా నేషనలిస్టు పార్టీ చేసిన ఆరోపణలను ఆ పార్టీ ఖండించింది. మాన్యతలేని ఈ బూటకపు ఎన్నికలను రద్దుచేసి, తటస్థ ప్రభుత్వ ఆధ్వర్యంలో మళ్లీ ఎన్నికలు జరపాలని బిఎపి డిమాండ్ చేయడం గమనార్హం. భారత్‌లో



కూడా శ్రీనరేంద్ర మోడీ నాయకత్వంలోని కమలం పార్టీ వచ్చే ఏప్రిల్, మేలో జరిగే లోక్‌సభ ఎన్నికలలో గెలిచి 3వసారి అధికారంలోకి రావడానికి బహుముఖ వ్యూహాలు అనుసరిస్తూ ప్రాంతీయ పార్టీలను కట్టడిచేస్తూ తమకు అనుకూలంగా మార్చికోవడానికి శతవిధాలా యత్నిస్తున్నది. ప్రతిపక్ష ఇండియకూటమి బలపడకుండా చేయవలసినదంతా చేస్తోంది. భారతీయసంస్కృతి సాంప్రదాయాల వైభవాన్ని, ప్రతిష్టను నిలిపి, అయోధ్యలో దివ్యమైన, భవ్యమైన రామమందిర నిర్మాణాన్ని పూర్తిచేసి, మర్యాదా పురుషోత్తముడు శ్రీరామచంద్రుని ఆదర్శాలను నిలిపి భారతదేశ కీర్తిప్రతిష్టలుపెంచిన శ్రీ నరేంద్రమోడీ 3వ దఫాప్రధాని కావడం ఖాయమని కాషాయ పార్టీ శ్రేణులు ధీమావ్యక్తం చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో కూడా ఇలాగే వ్యక్తి పూజా పరాకాష్టకు చేరి సేక్ హసీనాను బంగ్లా మాతగా అభివర్ణిస్తున్నారు. గతంలో దేశంలో అత్యసవర పరిస్థితులు అమలులో ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీడికె బారువా నాటి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఇందిరే ఇండియా, ఇండియా ఏ ఇందిర అనికీర్తించిన విషయం తెలిసినదే. బంగ్లాదేశ్‌కు 5వసారి ప్రధాని అవుతున్న హసీనా భారత్‌కు గొప్ప స్నేహితురాలు. వారి కుటుంబమంతా దారుణహత్యలకు గురైనపుడు హసీనా తదితరులకు భారత్ ఆశ్రయిమిచ్చింది. 1971లో బంగ్లావిముక్తి కోసం పోరాడినప్పుడు, 1975లో షేక్ ముజీబర్ రహ్మాన్ కుటుంబ సభ్యులు దారుణహత్యకు గురైనప్పుడు భారత్ చేసిన సాయాన్ని మరువలేని హసీనా తరచూ అం టుంటారు. అందుకే భారత బంగ్లాదేశ్ మధ్య భూ, సుద్ర సరిహద్దుల వివాదం ఉభయ తారకంగా పరిష్కారమయ్యాయి. పలు నగరాలకు రైళ్లునౌకల ప్రయాణ, సరుకుల రవాణా పెరిగి వాణిజ్యం ఊపందుకుంది. 5వ సారి ప్రధాని అవుతున్న షేక్ మసీనాకు భారత ప్రధాని ఫోన్‌చేసి అభినందించారు లేఖ కూడా రాశారు. ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేసిన బంగ్లా ప్రజలను కూడా అభినందించారు. భారత బంగ్లాదేశ్ మధ్యప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి భారత్ కట్టుబడిఉందని, బంగ్లా అభివృద్ధికి అన్నివిధాలా తోడ్పతామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ ప్రజాస్వామ్యప్రస్థానం అంతసజావుగా సాఫీగా జరగలేదు. 1971లో పాక్ సైనిక, పశ్చిమ పాక్ నాయకులను ఎదిరించిపోరాడి ప్రజలు స్వతంత్ర బంగ్లాదేశ్‌ను సాధించారు. పశ్చిమపాక్ ఆహార అలవాట్లు, సంస్కృతీ సంప్రదాయాలకు, బంగ్లా సంస్కృతి సంప్రదాయాలకు పొంతన కుదరక అణచివేతకుగురైన బంగ్లాప్రజలు పోరుబాట ద్వారా స్వాంతంత్ర్యం సాధించుకుని వెనుకబడినస్థాయి నుంచి వర్ధమాన దేశంగా ఎదగడానికి ప్రయత్నిస్తున్నది. బంగ్లాదేశ్‌లో 91శాతం జనాభా ముస్లింలే. హిందు జనాభా 1941లో 28శాతం. స్వతంత్ర దేశంగా ఏర్పడిననాడు హిం దువుల జనాభా 13.5శాతం. ప్రస్తుతం హిందువుల జనాభా 8 శాతం. హిందువులకు సమాన హక్కులు ఇవ్వరాదని జిహాదీల డిమాండ్. బీఎన్‌పి వారికి వత్తాసు పలుకుతూ భారత వ్యతిరేక వైఖరి అనుసరిస్తోంది. ఉపఖండంలో కీలక స్థానంలో ఉన్నందున చైనా, అమెరికా బంగ్లాదేశ్‌పై ప్రభావం చూపి ప్రాబల్యం పలుకుతూ భారత వ్యతిరేకత వైఖరి అనుసరిస్తోంది. ఉపఖండంలో కీలకస్థానంలో ఉన్నందున చైనా, అమెరికా బంగ్లాదేశ్‌పై ప్రభావం చూపి ప్రాబల్య విస్తరణకు ప్రయత్నిస్తున్నాయి. చైనా బంగ్లాదేశ్‌లో ఎన్నోమౌలిక సదుపాయల ప్రాజెక్టులలో భాగస్వామిగాఉంది. భారత రష్యాలు కూడా బంగ్లాలో అణువిద్యుత్ కేంద్రం నిర్మాణానికి తోడ్పడుతున్నాయి. అందరి సహకారంతో ఆర్థికాభివృద్ధి సాధించాలాని హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. హిందువులకు కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పిస్తూ సమ్మిళిత అభివృద్ధి అవామీలీగ్ ప్రభుత్వం కృషి చేస్తున్నది. బంగ్లావిముక్తి వ్యతిరేకశక్తులను హసీనా కఠినంగా అణచివేస్తుండటంతో, బీఎన్‌పి, జమాత్ పార్టీల కిందిస్థాయి కార్యకర్తలు అధికాధికంగా అధికారపార్టీలో చేరుతున్నారు. వీరి మతవాద దృక్పథం అవామీ లీగ్‌లౌకిక వాదాన్ని నీరుగారుస్తున్నది. సాహిత్యంలో నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ వంగకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రముఖ నవలా రచయిత శరత్ చంద్ర చటర్జీల రచనలలో దుర్గామాత ప్రస్తావనలున్నాయని మతవాదులు వాటిని పాఠ్యపుస్తకాల నుండి తొలగింపజేయడం విచారకరం. అవామీలీగ్ హసీనా తర్వాతితరం క్రమంగా చైనా వైపు మొగ్గినా ఆశ్చర్యంలేదంటున్నారు. 17 కోట్లకు పైగా జనాభా గల బంగ్లాదేశ్ శాంతి సుస్థిరలతో పురోభివృద్ధిచేం దాలని భారత్ పొరుగు మిత్రదేశంగా బలంగా కోరుకుంటున్నది. ●

14-1Pg5:Layout 1 1/1/02 5:57 AM Page 1



# అది 'వర్చువల్' కూటమి

## అందుకే సమావేశాలు కూడా వర్చువల్: బిజెపి అధ్యక్షుడు నడ్డా ఎద్దేవా

**న్యూఢిల్లీ, జనవరి 13:** ప్రతిపక్ష కూటమి ఇండియాపై బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా శనివారం ధ్వజమెతానతరు. అదో వర్చువల్ కూటమి మాత్రమేనని ఎద్దేవాచేసారు. ఈ కూటమి వారి కుటుంబాలను, ఆస్తులను పెంచుకోవడం, కాపాడుకోవడమే అజెండాగా పనిచేస్తోందని అన్నారు. అభివృద్ధి భారత్‌కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషిచేస్తున్నారని, యువత రైతులు మహిళా సాధికారతకోసం తపిస్తున్నారన్నారు. పేదరికాన్ని నిర్మూలిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ప్రతిపక్షం మాత్రం దేశం కోసం తపించే మోడీని తొలగించాలని చూస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష కూటమి పార్టీలు వర్చువల్‌గా సమావేశం అవుతాయని, ఒక వర్చువల్ కూటమి వర్చువల్ సమావేశాలు మాత్రమే నిర్వహించుకోగలదని ఎద్దేవా చేసారు. కరుణానిధి, ప్రకాశ్‌సింగ్ బాదల్ వంటి వారు ఎప్పుడూ తమ పిల్లల రాజకీయ భవిష్యత్తు గురించి ఆందోళన చెందేవారని, ఇపుడు మమతా బెనర్జీ, శరద్‌పవార్, ఫరూక్ అబ్దుల్లా, ఎంకె స్టాలిన్‌ల పరిస్థితీ అదే అన్నారు. అఖిలేష్ బాధ అంతా తన భార్య డింపుల్‌యాదవ్ రాజకీయ భవిష్యత్తుపైనే అని అన్నారు. వీరంతా అవినీతి అక్రమాలకు పాల్పడి సిబిఐ, ఈడీ కేసులు ఎదుర్కొంటున్నారని, కానీ దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తు న్నారని తిరిగి తమపైనే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు బెయిల్‌పై బయట ఉన్నారని గుర్తుచేసారు. సబ్‌కాసాథ్, సబ్‌కా వికాస్ అంటూ మోడీ మాత్రం రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పారని గత ప్రభుత్వాలు మతం, కులం పేరుతో విభజించి పాలించాయని మోడీ మాత్రం సాంప్ర దాయ విధానాన్ని మార్చారని అన్నారు.



పేదలు యువత, రైతులు మహిళలను నాలుగు పెద్దకులా లుగా ప్రధాని గుర్తించారని పేర్కొన్నారు. ఒబిసిల కోసం మోడీ ఎంతోకృషిచేసారని, ప్రతిపక్షాలకు కాషాయభయం పట్టుకుందన్నారు. ప్రజలంతా మంచి,చెడులు గుర్తించి మెలగాలని పిలుపునిచ్చారు. ఐఐటిలు,ఐఐఎంలు, ఎయిమ్స్, ఇతర సంస్థల సంఖ్య పెరగడాన్ని నడ్డా ఉదహరిస్తూ యువతకు అవకాశాలకు సంబంధించినంతవరకూ మోడీ ప్రభుత్వంలో దేశం పరివర్తన చెందిందన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవమైన 25నాటికి తమ సభ్యులను ఉద్దేశించి మోడీప్రసంగించే నాటికి కోటిమంది కొత్త ఓటర్లను నమోదుచేయాలని లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు.



# యెమెన్‌పై కొనసాగుతున్న క్షిపణి దాడులు

## నౌకలు రావొద్దని అమెరికా హెచ్చరిక

**వాషింగ్టన్, జనవరి 13:** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలతో అట్టుడుకుతున్న పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్న హౌతీ రెబల్స్‌పై అమెరికా ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. యెమెన్‌లోని హౌతీల కేంద్రంపై అమెరికా శనివారం మరోసారి క్షిపణులతో దాడులు చేసింది. రాజధాని సనాలో భారీ పేలుడు శబ్దం వినిపించినట్లు కొన్ని కథనాలు వెల్లడించాయి. ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లోని యెమెన్ తీర ప్రాంతాల వైపు రావొద్దని అమెరికా జెండాలతో ఉన్న వాణిజ్య నౌకలను యుఎస్ నేవీ శుక్రవారం రాత్రి హెచ్చరించింది. మరో 72 గంటల పాటు ఆ మార్గంలో వెళ్లొద్దని సూచించింది. ఆ కొద్ది గంటలకే యెమెన్‌లోని హౌతీ కేంద్రంపై క్షిపణి దాడి జరిగింది. ఈ తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ, 'హౌతీలు మరిన్ని భీకర దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని హెచ్చరించారు. దీని బట్టి చూస్తుంటే, ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు ఇప్పుడప్పుడే తగ్గేలా కనిపించట్లేదు. శుక్రవారం తెల్లవారుజామున యెమెన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా, బ్రిటన్ సైన్యాలు ప్రతీకార దాడులు చేపట్టిన విషయంవిదితమే. ఈ సాయుధ ముఠాకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణుల వర్షం కురిపించాయి. రాజధాని సనా సహా 28 ప్రాంతాల్లో 70కిపైగా లక్ష్యాలను ధ్వంసం చేశాయి. ఈ ఉద్రిక్తతలు ఆందోళనకు దారితీశాయి. అమెరికా, యుకె దాడులను వ్యతిరేకిస్తూ సనా ప్రాంతంలో హౌతీ మద్దతుదారులు నిరసన చేపట్టారు.

అయితే ఈ దాడులకు అమెరికా, బ్రిటన్ మూల్యం చెల్లించుకోక తప్పదని హౌతీ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్‌కు సంబంధించిన నౌకలపై దాడులు ఏ మాత్రం ఆగబోవని హౌతీ మంత్రి హుస్సేన్ అల్ ఎజ్జి ప్రకటించారు. ఈక్రమంలోనే శుక్రవారం రాత్రి ఎర్ర సముద్రంలోని ఓ నౌకపై హౌతీ రెబల్స్ క్షిపణి దాడి చేశారు. అది గురితప్పి వాణిజ్య నౌకకు 500 మీటర్ల దూరంలో పడినట్లు తెలుస్తోంది.



# చైనా బొగ్గుగనిలో పేలుడు

## 10 మంది మృతి, ఆరుగురు గల్లంతు

**బీజింగ్,జనవరి 13:** చైనాలోని హెన్స్ ప్రావిన్సులోని ఓ అండర్ గ్రౌండ్ బొగ్గు గనిలో భారీపేలుడు సంభవించింది. బొగ్గు గనిలో సహజంగా ఉత్పత్తయిన గ్యాస్ కారణంగా ఈ పేలుడు జరిగింది. పేలుడు ధాటికి 10మంది కార్మికులు మరణించగా మరో ఆరుగురు గల్లంతు అయ్యారు. ఈ విషయాన్ని చైనా అధికారిక మీడియా సిసిటివి వెల్లడించింది. పేలుడు జరిగినప్పుడు బొగ్గుగనిలో 425 మంది కార్మికులు పనిచేస్తున్నారు. పేలుడు తర్వాత బొగ్గుగనిలో అధికారులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. గనుల భద్రతకు సంబంధించి ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ఇటీవలి కాలంలో చైనాలోని బొగ్గుగనుల్లో ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. గనులపై ప్రభుత్వానికి సరైన నియంత్రణ లేకపోవడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.



# ప్రముఖ సంగీత విద్వాంసురాలు ప్రభా ఆత్రే కన్నుమూత

## పద్మవిభూషణ్ అందుకొన్న మేటి గాయని

**ముంబయి, జనవరి 13:** శాస్త్రీయ సంగీత విభాగంలోమూడుసార్లు పద్మ అవార్డులు అందుకున్న ప్రముఖ శాస్త్రీయసంగీత గాయకురాలు ప్రభా ఆత్రే కన్నుమూసారు. 92వ ఏట ఆమె శనివారం ఉదయం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ముంబయిలో ఆమె వాస్తవానికి ఒక కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. ఈలోపే శ్వాస ఇబ్బందులు తలెత్తడంతో ఆమెను దీనానాద్ మంగేష్కర్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే ఆసుపత్రికి చేరుతున్న సమయంలోనే ఆమె కన్నుమూసినట్లు వైద్యులు తేల్చారు. భారతీయశాస్త్రీయ సంగీతం ఒక మేలిమి వజ్రంకోల్పోయిందని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చెప్పారు. ఆమె కుటుంబానికి జరిగిన నష్టంనుంచి కోలుకోడానికి ఆభగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ కూడా ఆత్రే మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఇతర సీనియర్ నాయకులు ప్రభా ఆత్రే శాస్త్రీయ సంగీతానికి చేసిన సేవలను గుర్తుచేసారు. పూణెలో 1932 సెప్టెంబరు 13వ తేదీ జన్మించిన ప్రభా ఆత్రే తన జన్మదినం రోజుననే కన్నుమూసారు. 2022లో ఆమెకు పద్మవిభూషణ్ అవార్డు లభించింది. మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఆమెకు అటల్ సంస్కృతి అవార్డును అందచేసారు. అంతకుముందు ఆమె 1990లో పద్మశ్రీ అవార్డును కూడా అందుకున్నారు. 2002లో పద్మభూషన్ అవార్డును ఇచ్చి కేంద్రం ఆమెను సత్కరించింది. 2022లో పద్మవిభూషణ్ సత్కారం లభించింది. పిన్నవయసునుంచే శాస్త్రీయ సంగీతం అలవరుచుకున్నారు. మరాఠి థియేటర్ ఆర్ట్స్‌లో కూడా ఆమె వివిధ పాత్రలు పోషించారు. సంగీత్‌నాటక్స్, సంశయ్‌కల్లోల్, మానాప్‌మాన్, సుభద్ర, విద్యాహరణ్ వంటి వాటిలో కూడా ఆమె పాత్రలుపోషించారు. భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని ప్రపంచం నలుమూలల విస్తరించడంలో ఆమె విశేషకృషిచేసారు. ఖ్యాల్, తుమ్రి, దాద్రా, ఘజల్, గీత్; నాట్యసంగీత్ వంటి వాటిలో ఆమె అత్యంతనైపుణ్యం సాధించారు.

# మాండ్య నుంచి లోక్‌సభకు సిద్ధమవుతున్న కుమారస్వామి

## రిసార్టులో పార్టీ నేతలతో రహస్య మంతనాలు

**బెంగళూరు, జనవరి 13:** కేంద్రంలో మరోసారి బిజెపికి అవకాశాలు ఉన్నాయనే సర్వేలతో కుమారస్వామి జాతీయ రాజకీయాల వైపు దృష్టి సారించారు. రాష్ట్రంలో బిజెపితో జెడిఎస్ పొత్తుపెట్టుకున్న తరుణంలో అనూహ్యమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. బిజెపితో పొత్తు విషయమై ఢిల్లీ పెద్దలతో చర్చలు సాగిన నేపథ్యంలోనే కేంద్రంలో మంత్రిని చేస్తామని కుమారస్వామికి భరోసా ఇచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలోని 28 లోక్‌సభ స్థానాల్లో జెడిఎస్ మూడు లేదా నాలుగింటికి మాత్రమే పరిమితమై మిగిలిన అన్ని చోట్ల బిజెపికి మద్దతు ఇవ్వాలని దాదాపు తీర్మానించినట్లు తెలుస్తోంది. వీటిలో హాసన్, మాండ్యకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. మాండ్య లోక్‌సభ స్థానం నుంచి ఉమ్మడి అభ్యర్థిగా కుమారస్వామి రంగంలోకి దిగే అవకాశంపై రెండు రోజులుగా కసరత్తు సాగుతోంది. చిక్కమగళూరు జిల్లాలోని ఓ రిసార్టులో మాండ్య జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల ముఖ్యనేతలతో చర్చలు జరిపారు.మాండ్య నుంచి ప్రస్తుతం సుమలత ఇండిపెండెంట్‌గా ఉన్నారు. ఇటీవలే ఆమె బిజెపికి మద్దతు ప్రకటించారు. వాస్తవానికి రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా సుమలత రంగంలోకి దిగాలనే ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం బబిజెపి, జెడిఎస్ మధ్య పొత్తుతో మాండ్య స్థానం జెడిఎస్ నేతలు నిర్ణయించిన వారికే టికెట్ దక్కుతుంది. అదే జరిగితే సుమలత కాంగ్రెస్‌లో చేరి అభ్యర్థి అవుతారా లేదా గతంలో మాదిరిగా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా అనేది కీలకం కానుంది. ఇటీవల కుమారస్వామి ఓ అడుగు ముందుకేసి సుమలతను కలుస్తానని అందులో తప్పేమిటని చేసిన ప్రకటన మాండ్య పరిధిలో ఏ విధంగా పని చేసిందనే అంశంపైనా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా బిజెపి నేతలకు వదిలేసి జాతీయ రాజకీయాల వైపు వెళ్లడం ద్వారా కేంద్రంలో మంత్రిగా కొనసాగవచ్చునని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి పండుగ తర్వాత కుమరస్వామి ఢిల్లీ వెళ్లి సీట్ల అంశాన్ని కొలిక్కి తీసుకువచ్చిన వెంటనే మాండ్య నుంచి పోటీ చేసే విషయాన్ని ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.



# అయోధ్యకు హైటెక్ భద్రత!

**లక్నో, జనవరి 13:** అయోధ్యలో రామమందిర ప్రతిష్టాపనకు ముందు భారీ భద్రతా ఏర్పాట్ల నేపథ్యంలో అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నారు. దాడులు, చొరబాట్లను అడ్డుకునేందుకు రామజన్మభూమి ప్రాంతం 24 గంటలూ ఫూల్ ప్రూఫ్ భద్రతతో నిమగ్నమవుతోంది. అందుకోసం రూ.90 కోట్ల విలువైన హైటెక్ పరికరాలు, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు.

ఏదైనా దాడి నుంచి రక్షించడానికి రూపొందించబడిన క్రాష్ రేటెడ్ బొల్లార్డ్‌లు, జన్మభూమి మార్గంగుండా వెళుతున్న రహదారిపై ఏదైనా వాహనాన్ని గుర్తించే అండర్ వెహికల్ స్కానర్‌లు ఏర్పాటు చేశారు. దీంతోపాటు రిమోట్ ఆపరేటెడ్ బూమ్ బారియర్స్, ముడుచుకునే మెటాలిక్ గేట్లు కూడా సిద్ధం చేశారు.

సిసిటివి నిఘావ్యవస్థ, యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్, క్రాష్‌రేటెడ్ బోలార్డ్స్, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, భద్రతా సిబ్బందికి బుల్లెల్ ప్రూఫ్ జాకెట్లు, యాంటీ డ్రోన్ సిస్టమ్స్, నైట్‌విజన్ పరికరాలు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ డివైజ్‌లు, డి ఆర్మర్ డిస్‌రప్టర్ సహా అనేక పరికరాలను ఉపయోగిస్తున్నారు.

దీంతోపాటు అయోధ్య ప్రాంతాన్ని ఎల్లోజోన్, రెడ్ జోన్‌లుగా కమాండ్ కంట్రోల్ కేంద్రాలను విభజిస్తూ అన్ని కెమెరాల ఫీడ్ స్టోర్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతోపాటు సెక్యూరిటీ చెక్‌పోస్ట్‌ల నుంచి వ్యక్తులు వచ్చే క్రమంలో ప్రసాదం లేదా ఇతర బహుమతి లాంటి వస్తువులను తీసుకెళ్లడం అనుమతించబడదని అధికారులు అన్నారు. వాటిని లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్స్, స్మార్ట్‌వాచ్, హెడ్‌ఫోన్‌లు, బ్లూటూత్ ఇయర్‌బడ్‌లు లేదా వ్యక్తిగత ఆరోగ్య గాడ్జెట్‌లతో సహా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు జనవరి 22న సెక్యూరిటీ గేట్‌ల నుంచి అనుమతించబడవని అధికారులు స్పష్టం చేశారు.

# నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## 12 మంది దుర్మరణం

**ఖాట్మండు,జనవరి 13:** నేపాల్‌లోని దంగ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 12మంది దుర్మణంచెందగా, మృతుల్లో ఇద్దరు భారతీయులు ఉన్నారు. ఓ ప్రవేటు బస్సులో నేపాల్ గంజ్‌లోని బంకే నుంచి ఖాట్మండ్‌కు ప్రయాణికులతో బయల్దేరింది. రాప్తినది మీదుగా వెళ్తున్న సమయంలో బస్సు అదుపు తప్పినదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 12 మంది మృతిచెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇందులో ఇద్దరు భారతీయులని, ఎనిమిది మందిని గుర్తించినట్లు,మరో నలుగురి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ ప్రమాదంలో మరో 22 మందికి స్వల్పగాయాలతో బయటపడ్డారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

# మాజీ మోడల్ దివ్య హత్య కేసు..

## 11 రోజుల తర్వాత కాలువలో మృతదేహం లభ్యం



**చండీగఢ్, జనవరి 13:** గ్యాంగ్‌స్టర్ నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో నిందితురాలైన మాజీ మోడల్ దివ్యా పాహుజా ఇటీవల హత్యకు గురైన విషయం విదితమే. ఈ నెల 2వ తేదీన గురుగావ్‌లోని హోటల్‌లో ఆమెను కొందరు వ్యక్తులు కాల్చి చంపారు. ఆమె మృతదేహాన్ని అక్కడి నుంచి తరలిస్తున్న దృశ్యాలు సిసి కెమెరాలో రికార్డయ్యాయి. వీటి ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు, హోటల్ యజమాని అభిజీత్ సింగ్‌తో పాటు ఇద్దరు సిబ్బందిని అరెస్టు చేశారు. నాటి నుంచి ఆమె మృతదేహం కోసం పోలీసులు తీవ్రంగా గాలింపు చేపట్టారు. 11 రోజుల తర్వాత హర్యానాలోని ఓ కాలువలో గుర్తించారు. హత్య జరిగిన తర్వాత దివ్య శవాన్ని నిందితులు పంజాబ్‌లోని భక్రా కెనాల్‌లో పడేసినట్లు పోలీసులు వెల్లడించారు. అది హర్యానాకు కొట్టుకొచ్చినట్లు తెలిపారు. తోహానా జిల్లాలోని ఓ కాలువ నుంచి మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తన అభ్యంతరకర ఫోటోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నందువల్లే దివ్యను చంపానని నిందితుడు అభిజీత్ విచారణలో చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఐదుగురు వ్యక్తులు ఆమెను హోటల్‌కు తీసుకెళ్లి తుపాకీతో కాల్పులు జరిపినట్లు గుర్తించారు. హర్యానా గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలీతో దివ్యకు సంబంధాలున్నాయని పోలీసులు వెల్లడించారు. 2016లో ముంబైలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో సందీప్ మరణించాడు. అయితే అది నకిలీ ఎన్‌కౌంటర్ అని, సందీప్‌నకు ప్రత్యర్థి అయిన బిందర్ గుజ్జర్ అనే గ్యాంగ్‌స్టర్, హర్యానా పోలీసులతో కుమ్మక్కై చేయించాడని తేలింది. బిందర్ కుట్రలో భాగంగానే సందీప్‌ను ఆమె అక్కడికి తీసుకొచ్చినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసులో ఆమె ఏడేళ్లపాటు జైల్లో గడిపింది.

# ప్రపంచంలోనే తొలి పోస్టల్ స్టాంప్ వేలానికి





**లండన్, జనవరి 13:** ప్రపంచంలోనే మొదటిదని భావిస్తున్న 180 ఏళ్ల నాటి పోస్టల్ స్టాంప్‌వేలానికి వచ్చింది. ఒక పెన్నీ ముఖ విలువతో కూడిన దీనికి దాదాపు రూ20 కోట్ల దాకా పలకవచ్చని భావిస్తున్నారు. 1850 మే 2 నాటికి తేదీ ఉన్న ఈ నల్లరంగు స్టాంప్‌ను పెన్నీ బ్లాక్ స్టాంప్‌గా పిలుస్తారు. ఇంగ్లండ్‌లో బెడ్లింగ్టన్ పట్టణానికి చెందిన విలియం బ్లెంకిన్ స్లోప్ అనే వ్యక్తికి అక్కడికి 300 మైళ్ల దూరంలో లండన్ నుంచి పంపిన లెటర్‌పై దీన్నిఅంటించారు. ఇలా స్టాంపులంటించడం ద్వారా ముందుగానే చార్జీలను చెల్లించే పద్ధతి ముందుగా ఉండేది కాదు.పోస్టుమెన్‌లకు రుసుము చెల్లించే వారు వాళ్లు గనకు నిరాకరిస్తే పోస్టలు వారికి నష్టమే మిగిలేది.

దీనిని చెక్ పెట్టేందుకు సర్ రోలాండ్ హిల్ పెన్నీ బ్లాక్ పోస్టల్ స్టాంప్‌ను రూపొందించారు. ప్రఖ్యాత వేలం సంస్థ సౌత్ బీ ఫిబ్రవరిలో దీన్ని వేలం వేయనుంది. ఈ పోస్టల్ వేలానికి రావడం ఎంతో ఎక్సైటింగ్‌గా ఉందని సౌత్‌బీ గ్లోబల్ హెడ్ రిచర్డ్ ఆస్టిన్ అన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి సమన్లు

## 18న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) శనివారం నాడు మరోసారి సమన్లు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఇడి సిద్ధమవడం తెలిసిందే. ఇందుకుగానూ ఆయనకు ఇప్పటికే మూడుసార్లు ఇడి అధికారులు సమన్లు జారీ చేయడం విదితమే. ఇడి అధికారులు తనను అకారణంగా వేధిస్తున్నారని, తనకు సమన్లు జారీచేసే అధికారం ఇడికి లేదని, వీటిని కొట్టివేయాలని ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు మరో సారి సమన్లు జారీచేసి ఈ నెల 18వ తేదీన విచారణకు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# అమెరికాను భయపెడుతున్న శీతాకాల తుఫాను

## 2000 విమానాల రద్దు!





**వాషింగ్టన్, జనవరి 13:** అమెరికాలో శీతాకాల తుఫాను ప్రభావంతో దాదాపు 2,000 విమానాలు నడుస్తుండగా.. మరో 2 వేల విమానాలు రద్దయ్యాయి.అమెరికాను శీతాకాల పెనుతుఫాను భయపెడుతోంది..మిడ్‌వెస్ట్, దక్షిణ ప్రాంతాల్లో దాదాపు 2,400 విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, మరో 2000 సర్వీసులను రద్దు చేసినట్లు అక్కడి ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ పేర్కొంది. దీంతో విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.షికాగోలోని ఓ-హారే అంతర్జాతీయ విమానాశ్రయంలో 40శాతం విమానాలు ల్యాండింగ్ టేకాఫ్‌ను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. షికాగో మిడ్‌వే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లు 60 శాతం ఇన్ బౌండ్, ఔట్‌బౌండ్ విమాన సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ తుఫాను ప్రభావం డెన్వర్, మిలావ్‌కీ మిచెల్ అంతర్జాతీయ విమానాశ్రయాలపైనా ఉన్నట్లు అక్కడి అధికారులుతెలిపారు.

తుఫాను ప్రభావంతో అమెరికా తూర్పు భాగంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చలిగాలులు తీవ్రత వల్ల దాదాపు 150 మిలియన్ల మందికి పైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు అక్కడి ప్రభుత్వ అధికారులు తెలిపారు. గ్రేట్‌లేక్స్ ప్రాంతం (లేక్ సుపీరియర్, లేక్ మిచిగాన్, లేక్ హురాన్, లేక్ ఏరియే, లేక్ ఒంటారియో)లో దాదాపు 2,50, 000 ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. తుఫాను కారణంగా కొన్నిప్రాంతాలలో అర అడుగు మేర మంచు పేరుకుపోయింది.

# మైసూర్‌శ్యాండల్ నకిలీ సబ్బుల తయారీ

## హైదరాబాద్‌లో దాడి, 2 కోట్ల విలువైన సబ్బులు స్వాధీనం

**బెంగళూరు,జనవరి 13,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో పేరుమోసిన మైసూరుశ్యాండిల్ సబ్బులను నకిలీగా తయారుచేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్న కర్మాగారంపై శనివారం ఇక్కడి కెఎస్‌డిఎల్ అధికారులు దాడిచేశారు. సుమారు 2కోట్ల రూపాయల విలువైన సబ్బులను ఇతర సామాగ్రిను సీజ్ చేశారు.కర్ణాటక సోప్స్ డిటర్జెంట్స్ లిమిటెడ్ అధికారులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్‌లోని మలక్‌పేటకు చెందిన రాకేష్‌జైన్, మహవీర్ జైన్ అక్కడ సబ్బుల కర్మాగారం తెరిచి నకిలీ మైసూర్ శ్యాండిల్ సబ్బులను తయారుచేసి విక్రయిస్తున్నారు.కెఎస్‌డిఎల్‌కు అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు మలక్‌పేట పోలీసుల సాయంతో ఇవాళ నకిలీ సబ్బుల తయారీ కర్మాగారంపై దాడిచేశారు. అక్కడ అమ్మకానికి సిద్ధంగా ఉన్న 11వేల సబ్బులను స్వాధీనం చేసుకున్నారు. సికిందరాబాద్‌లో రాకేష్‌జైన్ ఆఫీస్ ఉంది. అక్కడకూడా సోదాలు జరిగాయి.పండగల సీజన్ కావటంతో తమకు 25 లక్షల రూపాయల సబ్బులు కావాలని కెఎస్‌డిఎల్ అధికారులు రాకేష్‌జైన్‌ను సంప్రదించారు.

ఈరోజు సబ్బులను సరఫరా చేస్తామని నకిలీ కంపెనీదార్లు చెప్పటంతో సరుకు తీసుకునేందుకు మలక్‌పేట పోలీసులతో కెఎస్‌డిఎల్ అధికారులు వెళ్లారు.నకిలీ సబ్బులకంపెనీ బండారం బయట పడటంతో పోలీసులు నిందితులను అదుపు లోనికి తీసుకున్నారు. వందకు పైగా కార్టన్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు.

# స్నేహితుడిపై నాటు తుపాకితో కాల్పులు

## వేట కోసం వెళ్లిన స్నేహితుల్లో ఒకరు మృతి

**చిత్తూరు, జనవరి 13 ప్రభాతవార్త:** అటవీ జంతువుల వేట కోసం వెళ్లిన స్నేహితులు చివరికి ఒక స్నేహితుడిని అటవీ జంతువు అని భావించి కాల్చి చంపిన వైనం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ఎగువ కణతలచెరువు అటవీ ప్రాంతంలో జరిగింది. స్నేహితుడు నాటు తుపాకీతో జరిపిన కాల్పుల్లో మరో స్నేహితుడు ఉమాపతి(22) అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాలిలా వున్నాయి. బంగారుపాళ్యం మండలం ఎగువ కణతలచెరువు గ్రామం అటవీ సరిహద్దులో వుండటంతో ఈ అడవిలోకి వేటగాళ్ళు వెళ్ళి అనునిత్యం జంతువులను వేటాడి తీసుకెళ్లడం సర్వసాధారణం. ఈ పరిస్థితుల్లో గ్రామానికి చెందిన స్నేహితులు శేఖర్, వెంకటేష్ లతో పాటు సమీపంలోని నాగిలి ఇండ్లకు చెందిన నాగరాజు, పాండ్యన్‌లు శుక్రవారం రాత్రి అడవిలో వేటకు వెళ్లారు. ఇదిలా వుండగా అదే గ్రామంకు చెందిన పి.బాబుకు శరత్, ఉమాపతులు ఇద్దరు కుమారులు. వీరు ప్రతిరోజు తమకు చెందిన ఆవులు, ఎద్దులను ఉదయం అటవీ ప్రాంతానికి తీసుకెళ్ళి వదలి వస్తే ఆవులు మేసి సాయంత్రానికి తిరిగి ఇంటికి చేరుకునేవి. ఈ క్రమంలో బాబుకు చెందిన ఆవులు మందను గురువారం కుమారులు ఉమాపతి, శరత్‌లు అడవిలోకి తీసుకెళ్ళి వదలి



మృతుడు ఉమాపతి (ఫైల్)

వచ్చారు. అయితే సాయంత్రానికి వీటిలో ఒక ఎద్దు ఇంటికి చేరుకోలేదు. ఎద్దు ఇంటికి చేరక పోవడంతో బాబు కుమారులైన శరత్, ఉమాపతిలో గురువారం రాత్రి అడవికి వెళ్ళి ఎద్దు కోసం వెతికి వచ్చినా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో శుక్రవారం అడవిలోకి నాటు తుపాకీ తీసుకొని వేటకు వెళ్ళిన శేఖర్, వెంకటేష్, నాగరాజు, పాండ్యన్‌లు కొంతసేపటికి వెంకటేష్ ఉమాపతికి ఫోన్ చేసి తప్పిపోయిన మీ ఎద్దు అడవిలో ఆడుస్తోందని, మీరు వచ్చి తీసుకెళ్ళి పోవచ్చునని చెప్పారు. ఎద్దు కన్పించిందని తెలిసిన సంతోషంతో శుక్రవారం రాత్రి ఉమాపతి తన సోదరుడు శరత్‌తో కలిసి దానిని పట్టుకొని ఇంటికి తీసుకెళ్లడానికి అడవిలోకి వెళ్ళాడు. అయితే అడవిలో ఎక్కడా ఎద్దు జాడ కన్పించకపోవడంతో ఇప్పటికే జంతువుల వేటకు వెళ్ళిన నలుగురితో పాటు తాను కలిసి కొంతసేపు వేట కొనసాగించాడు. అయితే తనకు నిద్ర వస్తుందని తన సోదరుడు శరత్ చెప్పడంతో అతనితో పాటు వేటకు వెళ్ళిన బృందంలోని శేఖర్ తాను ఇంటికి వస్తానని చెప్పడంతో ఇద్దరు వెనుతిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. ఉమాపతి మిగిలిన ముగ్గురితో కలిసి జంతువుల వేట ప్రారంభించాడు. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలోని ఒక చోట మిట్ట ప్రాంతంలో వున్న నాగరాజు పల్లం ప్రాంతంలో ఏదో జంతువు కదలాడుతుందని అనిపించడంతో దానికి గురి చూసి నాటు తుపాకీని పేల్చాడు. అయితే అక్కడ వున్న ఉమాపతి మెడలో నాటు తుపాకీ గుండు దొచ్చుకొని పోయింది. నాటు తుపాకీ పేలడంతో తీవ్రంగా గాయపడిన ఉమాపతిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లడానికి స్నేహితులు ప్రయత్నించగా కొద్ది దూరం వెళ్ళగానే ఉమాపతి మృతి చెందాడు. ఈ విషయం శనివారం తెల్లవారుజాము గ్రామస్థులకు తెలియడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావు సంఘటనా స్థలం చేరుకొని ఉమాపతి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారు పాళ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎగువ కణతలచెరువు గ్రామం అటవీ సమీపంలో వుండటంతో ఇక్కడి అనునిత్యం జంతువులను వేటాడటానికి నాటు తుపాకీలతో స్థానికులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు వస్తుంటారు. అడవిలో జంతువుల వేటను అడ్డుకోవడానికి ఇటు పోలీసు శాఖలు అటవీశాఖ ఏ మాత్రం కట్టుదిట్టంగా వ్యవహరించడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకాలనైనా విషయంలో పోలీసులు, అటవీశాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# తిరుమల సమాచారం



## రేపటి నుంచే మళ్లీ 'కౌసల్యాసుప్రజా రామ' సుప్రభాతం

### వేకువజామున శ్రీనివాసుడిని మేల్కొలపనున్న అర్చకులు

**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ తెల్లవారుజామున 2.30గంటలకు దేవదేవుడిని నిద్రనుండి మేల్కొలిపేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి సోమవారం నుండి పునఃప్రారంభం కానుంది. ధనుర్మాసం ఘడియలు నేటి అర్ధ రాత్రితో ముగియనున్నాయి. ఈ నేపధ్యంలో 15వతేదీ మకరసంక్రాంతి పర్వదినం ఆరంభాన ఏడుకొండలస్వామికి కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తితే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈసేవను గృహస్థభక్తులను అనుమతినిస్తారు. అలాగే 16వతేదీ మంగళవారం తిరుమలలోని పార్వేటమండపంలో పార్వేట ఉత్సవం జరుగుతుంది. కనుమపండుగరోజు శ్రీనివాసుడు వేటకు వెళ్ళడం పరిపాటి. ఈ సాంప్రదాయాన్ని తిరుమల ఆలయ అర్చకులు కొనసాగిస్తారు.



## తిరుపతిలో ముందే వచ్చిన సంక్రాంతిపండుగ

### వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ సంబరాలు

**తిరుపతి,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతికి తెలుగువారి సంక్రాంతి పండుగ శనివారం రోజునే కనిపించింది. తెలుగుసంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి,సంక్రాంతి, కనుమ పర్వదినాల ప్రత్యేకతను తెలియజేస్తూ తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మూడురోజుల పండుగ సంబరాలు జరుపుకున్నారు. శనివారం ఉదయం తిరుపతి లోని నెహ్రూనగరపాలక ఉన్నతపాఠశాల ప్రాంగణం మైదానంలో పార్టీల కతీతంగా, వరసిద్ధి వినాయకమహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, కమిటీ సభ్యులు గుండాల గోపీనాధరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, నవీన్‌కు మార్‌రెడ్డి, ఊకావిజయకుమార్, కరాటే శ్రీనివాస్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, భాస్కర్, బాబు, హృతిక్.రోషన్ తదితరులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు.

గాలిపటాలు ఎగు రవేత, గంగిరెడ్డుల ఆటలు, చెరకుగడలు, కోడి పందేలు, పొట్టేళ్ళ సయ్యాటలు ఇలా చిన్ననాటి వయస్సులో ఆడిన తెలుగువారి సంప్రదాయ సంబరాలు చేసుకుని ఆనందంతో పరవశించారు.

# పెరిగిన బస్సులు-చాలని బస్టాండు ప్రాంతం

## రద్దీ పెరిగితే రాంభగీచా బస్టాండు బయటే బస్సులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతిమధ్య డీజిల్‌తో నడిచే బస్సులు 400వరకు, విద్యుత్‌తో నడిచే బస్సులు 70వరకు చేరినా ప్రస్తుతం 50వరకు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుంటే ఇందులో అత్యధికశాతం 60వేలమంది వరకు యాత్రికులు,టిటిడి ఉద్యోగులు, స్థానికులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసి వర్గాల అంచనా. ప్రస్తుతం తిరుమలకు దేశం నలుమూలల నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోతుండటం, అందుకు అనుగుణంగా కీలక రవాణాసౌకర్యం కల్పిస్తున్న ఆర్టీసి బస్సుల సంఖ్య ఎక్కువవడంతో తిరుమలలో బస్సులకు బస్టాండు సమస్య ఎదురవుతోంది. ప్రతి నిమిషానికి ఓ బస్సు కొండపైకి వస్తుండటంతో భక్తులను బస్టాండుకు చేర్చడంలో కొన్ని సందర్భాల్లో వంద,రెండవందల అడుగుల దూరంలోనే బస్సులు ఆగిపోతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో తిరుమలలో యాత్రికుల సౌలభ్యంకోసం అంజనాద్రి నగర్ ప్రాంతంలో ప్రధాన బాలాజీబస్టాండు ,అదనంగా వెంకన్న ఆలయానికి సమీపంలో రాంభగీచా



బస్టాండు ఉన్నాయి. తిరుమల డిపోతోబాటు చిత్తూరు జిల్లాలోని పుత్తూరు, పుంగనూరు, చిత్తూరు,మదనపల్లి,కుప్పం,శ్రీకాళహస్తి,సత్యవేడు డిపోలకు చెందిన బస్సులు తిరుమల ప్రధాన బాలాజీబస్టాండుకు చేరుతున్నాయి. ఈ బస్టాండు కొన్ని దశాబ్దాల క్రిందట అప్పటి భక్తుల రద్దీకి తగ్గట్లు నిర్మించారు. ఇక్కడ దిగిన భక్తులు తమకు గదుల కేటాయింపుకు సిఆర్‌ఓ వద్దకు కాలినడకన వెళుతుంటారు. మరీ సిఫార్సు లేఖలతో వస్తున్నభక్తులు పద్మావతి విచారణ కార్యాలయం వద్దకు కిలోమీటరుదూరం వరకు నడిచి వెళ్ళడమో, ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. మిగిలిన తిరుపతి డిపోతోబాటు అలిపిరి, మంగళం డిపోలకు చెందిన ఆర్టీసి బస్సులు ,ఎలక్ట్రిక్ బస్సులు గోవిందుని ఆలయానికి సమీపంలోని రాంభగీచా బస్టాండు వరకు వస్తుంటాయి. దీంతో ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్, అలిపిరి వద్ద నుంచి భక్తులు ఈ బస్సు ల్లో ప్రయాణిస్తున్నారు. మొత్తంమీద రోజువారీగా 50వేలమంది వరకు భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణం చేస్తున్నారనేది సమాచారం.

**పెరిగిన బస్సులతో ఇరుకుగా రాంభగీచా బస్టాండు:** తిరుమలలో దాదాపు మూడు దశాబ్దాల క్రిందట భక్తుల సౌకర్యార్థం ఏర్పాటైన ఆలయానికి సమీపంలోని రాంభగీచా బస్టాండు నేడు పెరిగిన బస్సుల సంఖ్యతో ఇరుకుగా తయారైంది. దీనికి తగ్గట్లు ఎలక్ట్రిక్ బస్సులు 60వరకు చేరడంతో ఈ బస్సులుపదివరకు కొండపైకి బస్టాండుకు వస్తేనే సగం స్థలం ఆక్రమించేస్తున్నాయి. ఈ బస్సులకు పక్కన డీజిల్ బస్సులు కదలడం కష్టంగా మారింది. ఇక పదివరకు ఎలక్ట్రిక్ బస్సులు బస్టాండుకు చేరితే.డీజిల్‌తో నడిచే బస్సులు మరో పదిఆగితే స్థలం సరి పోక ఇరుకుగా మారుతోంది. దీంతో ఈ బస్సులు భక్తులతో నిండిన తరువాతే తిరుపతికి కదులుతాయి. లేకుంటే తిరుపతి నుంచి కొండకు చేరిన ఈ బస్సులన్నీ కౌస్తుభం దాటిన తరువాత రోడ్డుపై నిలుపుదలచేస్తున్నారు. దీంతో యాత్రికులు కష్టంతో ఆల యం వరకు ,సిఆర్‌ఓ వరకు నడచివెళ్ళక తప్పడంలేదు.

## ప్రెస్ అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ రాజీనామా

**విజయవాడ జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** సి.ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ పదవికి వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా ఇవ్వనున్నట్లు కొమ్మినేని శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ నెల 16 వరకు ప్రభుత్వ సెలవులు వున్న దృష్ట్యా 17వ తేదీనుంచి తమ రాజీనామా అమలులోకి వస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తమపై నమ్మకంతో కెబినెట్ మంత్రి హోదాతో మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమించి పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటనను శనివారం ఆయన మీడియాకు విడుదల చేశారు. 2022 నవంబర్ 10వ తేదీన తాము చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టి 13 నెలల 15 రోజులు కాలంలో పూర్తిచేయడం తమకు అత్యంత సంతృప్తినిచ్చిన విషయంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డిప్లమో కోర్సుతో పాటుగా, ప్రతి శనివారం వర్కింగ్ జర్నలిస్టులకోసం సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై ఆన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ము ఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పాలనాసంస్కరణలు,సంక్షేమకార్యక్రమాలు పత్రికాముఖంగా ప్రజలకు వివరించగలిగామని ఆయన పేర్కొన్నారు.

# బాధలు అగ్నికి ఆహుతి ఇచ్చేదే 'భోగి పండుగ'

## నేడు భోగి

**తొట్టంబేడు, జనవరి 13 ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం ఆంగ్లనెలల ప్రకారం జనవరినెలలోను, తెలుగునెలల ప్రకారం పుష్యమాసంలోను శ్రద్ధతో ఆచరించే పెద్దల పండుగగా పేరొందిన పెద్దపండగే మకరసంక్రాంతి. దక్షిణాయనానికి ఆఖరిరోజు, ధనుర్మాసానికి ఆఖరిరోజు, మకరసంక్రాంతికి ముందు రోజు భోగి పండుగ. సాధారణంగా భోగి అంటే తొలిరోజు అని అర్థం. పెద్దపండుగగా పిలువబడే మూడు రోజుల సంబరాలు సంక్రాంతికి తొలిరోజును భోగిగా పిలుస్తారు. దక్షిణాయంలో ప్రజలు తాము పడిన కష్టాలను, భాదలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తు రాబోయే ఉత్తరాయణంలో



సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలే భోగిమంటలు'. భోగి రోజు సాయంత్రం పిల్లలకు పోసే భోగి పళ్లు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు ఆశీస్సులుగా పేర్కొంటారు. ఈపండుగనాడు సంక్రాంతి సంబరమంతా పిల్లలదే. తెల్లవారుజామునే లేని భోగిమంటలు వేయడం, సాయంత్రం భోగి పండ్లు పోయించుకోవడంతో హుషారుగా ఉంటారు. 'భగ' అగ్ని పదం నుంచి 'భోగి' అన్న మాట పుట్టిందని చెబుతారు. భగ అంటే మంటలు లేదా వేడిని పుట్టించడం అని అర్థం. రేగిపండ్లను సంస్కృతంలో 'బదరీఫలం' అంటారు. తమ పిల్లలకు భోగిపళ్లలో చేమంతి, బంతి పూలరేకులు, అక్షింతలు, చిల్లరనాణేలు, పాలకాయలు కలిపి చిన్నారుల తలపై పోస్తారు. సాధారణంగా భోగి అంటే సూర్యుణ్ణి అరాధించే అతిపెద్ద ఉత్సవం. సంక్రాంతి పండుగ వచ్చిందంటే తెలుగు లోగిళ్లన్నీ కళకళ లాడుతుంటాయి. కొత్తపంటలు ఇంటికి రావడం, అల్లుళ్లు కూతుళ్లు, మనుమలు.. ఇలా ఇంటి నిండా ఆత్మీయులు ,సన్నిహితులతో ఇళ్లు ఆనందోత్సాహాలతో నిండి ఉంటుంది.



స్వామిఅమ్మవార్ల గిరిప్రదక్షిణం(ఫైల్)

## 16న శ్రీకాళహస్తీశ్వరుని గిరి ప్రదక్షిణం

**శ్రీకాళహస్తి,జనవరి 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని గిరి ప్రదక్షిణ ఉత్సవం ఈ నెల 16 మంగళవారం నిర్వహించబడుతుందని ఆలయాధికారులు ప్రకటించారు. ఇక్కడిఆలయంలో నిర్వహించే ప్రతి ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఏడాదిలో రెండు సార్లు కైలాసగిరి ప్రదక్షిణం నిర్వహించటం ఆనవాయితి. సంక్రాంతి కనుమ రోజు నిర్వహించే గిరి ప్రదక్షిణం కైలాసగిరుల్లోని ముక్కోటి దేవతలకు మహాశివరాత్రి సందర్భంగా జరిగే స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఆహ్వానంగా అభివర్ణిస్తారు. శివరాత్రి కళ్యాణోత్సవం తరువాత జరిగే గిరి ప్రదక్షిణను తన వివాహానికి వచ్చిన దేవతల్ని తిరిగి వారి స్థావరాలకు చేర్చటం అని చెబుతారు. సుమారు 21 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణలో ఎన్నో గ్రామాలున్నాయి. ప్రతి గ్రామం వద్ద స్వామి అమ్మవార్లకు ఘనస్వాగతం చెబుతారు. సుమారు 16 గ్రామాల్లో ఆ రోజు పండగ జరుపుకుంటారు. గిరిప్రదక్షిణ గ్రామాల్లో కనుమకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఏడాదిలో రెండుసార్లు నిర్వహించే గిరి ప్రదక్షిణకు ఈ ఏడాది సుమారు 3లక్షల మంది హాజరుకావాలని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ప్రకటించారు. మంగళవారం స్వామి అమ్మవార్లు తమ గ్రామాలకు వస్తారు. మామిడితోరనాలు, ముగ్గులతో ముస్తాబు చేస్తారు. ఆదివారం ప్రదోష మూర్తులు గిరిప్రదిక్షణకు వెళుతుందని వివరించారు. ఉదయం ఆలయం నుంచి బయలుదేరు స్వామి అమ్మవార్లు సాయంత్రం పట్టణానికి చేరుకొని గ్రామోత్సవం నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఆలయంలో రెండు రోజుల పాటు భక్తుల ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు ప్రకటించారు. దేవస్థానమే అభిషేకాలు నిర్వహిస్తారు.గతంలో ముళ్ళ పొదలు, రాళ్ళురప్పలు కల్గిన కొండ దిగువప కాలిపడకప వెళ్ళె వారు. కానీ మారిప కాలానుగుణంగా కొండ చుట్టూ సిమెంటు రోడ్డు ఎంఎల్ఏ పట్టుబట్టి సిమెంటు రోడ్డు వేశారు. దాంతో ఇదో వేడుకగా మారింది. స్వామి అమ్మవార్లను మోసే కూలీలకు కూడా సులభమైంది. గ్రామాల్లో సందడి చోటు చేసుకుంది. కొత్త ధర్మకర్తల మండలి, కొత్త ఇఓ సారధ్యంలో మొదటి గిరి ప్రదక్షిణ మంగళవారం నిర్వహించనున్నారు.

# రైల్వే ఇంజినీరింగ్ విభాగంలో గెజిటెడ్ హోదా పదోన్నతులు.. భారీగా బదలీలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 13 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో దక్షిణమధ్య రైల్వేజోన్ పరిధిలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అర్హులైన సిబ్బందికి భారీ స్థాయిలో గెజిటెడ్ హోదా పదోన్నతులు కల్పించడంతోపాటు, ఖాళీల ప్రాతిపదికన బదిలీలు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత తిరుపతి నిర్మాణాల విభాగంలో సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్‌గా పని చేస్తున్న ఎన్ఎస్ శ్రీనివాసరావును, సికింద్రాబాద్ డివిజన్‌లోని మధిర ఎడిఇఎన్‌గా బదిలీ చేశారు. సికింద్రాబాద్‌లోని జోనల్ ప్రధాన కేంద్రంలో అసిస్టెంట్ ఇన్స్‌పెక్టింగ్‌గా పనిచేస్తున్న రమేష్ బాబును, సికింద్రాబాద్ డివిజన్‌లోని డోర్నకల్ ఎడిఇఎన్‌గా బదిలీ చేశారు. విజయవాడ డివిజన్‌లో భవనాల విభాగపు ఎడిఇఎన్‌గా పనిచేస్తున్న టి.మహిధర్‌ను కర్నూలు నిర్మాణాల విభాగం సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా, సికింద్రాబాద్ డివిజన్ ఖాజీపేట నిర్మాణాల విభాగం సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఎం. నరసింహారావును జోనల్ నిర్మాణాల విభాగంలో సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సర్వేలు)గా, ఇక్కడ పని చేస్తున్న కెఇ.రామభద్రగౌడ్‌ను, జోనల్ నిర్మాణాల విభాగంలో స్టోర్స్‌లో సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్‌గా సర్దుబాటు చేశారు.

**పదోన్నతులు పొందిన ఎస్ఎస్ఇలకు పోస్టింగులు :** గుంతకల్లు డివిజన్ వర్క్ విభాగంలో సీనియర్ సెక్షన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న డి.ప్రభాకర్‌ను, తిరుపతి నిర్మాణాల విభాగం సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పదోన్నతి కల్పించి బదిలీచేశారు. హైదరాబాద్ డివిజన్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న పి.శ్రీనివాసరావును, జోనల్ ప్రధాన కేంద్రంలో అసిస్టెంట్ ఇన్స్‌పెక్టింగ్ ఇంజినీర్‌గా, విజయవాడ డివిజన్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న సిహెచ్ఎస్ నందగోపాల్‌ను, గుంతకల్లు డివిజన్‌లోనే ట్రాఫిక్ నిర్వహణ ఎడిఇఎన్‌గా నియమించారు. నిర్మాణాల విభాగంలో పనిచేస్తున్న వి.వెంకటేశ్వర్లును, నంద్యాల నిర్మాణాల విభాగం సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా, నియమించారు. హైదరాబాద్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న రవీంద్ర కుమార్‌ను, మేడ్చల్ ఎడిఇఎన్‌గా, సికింద్రాబాద్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న రఆంబాబును తిరుపతి నిర్మాణాల విభాగంలో సహాయ ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్‌గా, డోర్నకల్ వర్క్స్ విభా గంలో పనిచేస్తున్న ద్రోణాచారిని, కనిగిరి నిర్మా ణాల విభాగం సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా, గుంటూరు వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న కృష్ణా నాయక్‌ను, సికింద్రాబాద్ డివిజన్ ఖాజీపేట నిర్మాణాల విభాగం సహాయ ఎగ్జిక్యూటివ్ ఇం జినీర్‌గా, జోనల్ ప్రధాన కేంద్రంలో రైలు వర్గాల నిర్వహణ విభాగంలో పనిచేస్తున్న ఎన్‌బి. శ్రీనివాసరావును సికింద్రాబాద్ డివిజన్ ఖాజీపేట(దక్షిణం) ఎడిఇఎన్‌గా నియమించారు.

## ఉమ్మడి అనంత జిల్లాల్లో పలు రైళ్ల రద్దు

### మార్చి వరకు చాకర్లపల్లిలో హాల్టింగ్‌ల ఎత్తివేత

**గుంతకల్లు రైల్వే, జనవరి 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలో తిరిగే పలు పాసింజర్ రైలు సర్వీసులను ఫిబ్రవరి 8 వరకు రద్దు చేస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్, యలహంక-ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా బెంగుళూరు-ధర్మవరం-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్06595/96 మెమో ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు, గుంతకల్లు-హిందూపురం- గుంతకల్లుల మధ్య తిరిగే నెంబర్ 07693/94 డెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఫిబ్రవరి 08 వరకు రద్దుచేశారు. ఇదిలా ఉండగా, ఈ మార్గంలోని చాకర్లపల్లి రైల్వే స్టేషన్‌లో పాదచారుల వంతెన (ఎఫ్‌ఒబి) నిర్మాణపు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నందున ఈ రైలు సర్వీసులకు మార్చి 31 వరకు చాకర్లపల్లి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్/స్టాంపింగ్‌ను ఎత్తి వేశామన్నారు.

## అధునాతన సాంకేతికతను నిరంతరం అధ్యయనం చేయాలి: నాగరాణి

**విజయవాడ(గన్నవరం), జనవరి 13 ప్రభాతవార్త :** పాలిటెక్నిక్ అధ్యాపకులు కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం అధ్యయనం చేయటం ద్వారా విద్యార్థులకు ఉత్తమ బోధన అందించగలరని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. నేషనల్ ఇన్సిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్, సాంకేతిక విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అమరావతిలోని ఎస్ఆర్‌యం విశ్వవిద్యాలయం ఆవరణలో పాలిటెక్నిక్ అధ్యా పకులకు గత వారం



అధ్యాపకులనుద్దేశించి ప్రసంగిస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

రోజులుగా ఇస్తున్న సాంకే తిక రెసిడెన్సియల్ శిక్షణాత రగతులు శనివారం ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన నాగరాణి అధ్యాపకులను ద్దేశించి ప్రసంగిస్తూ ఇక్కడ శిక్షణలో నేర్చుకున్న కొత్తకొత్త అంశాలతో విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలని సూచించారు. ఈ శిక్షణా ఫలాలు విద్యార్థులకు చేరేలా ఆయా కళాశాలల్లో యాడ్‌ఆన్ కోర్సులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో ఆలోచనాశక్తిని పెం పొందించేలా అధ్యాపకులు బోధన చేయాలని, విద్యార్థుల ఆసక్తిని గమనించి వారిని ప్రోత్స హించాలని సూచించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు సంపూర్ణ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించేలా తీర్చి దిద్దవలసిన బాధ్యత అధ్యాపకులదే అన్నారు. పరిశ్రమల అవసరాలను గుర్తించి తదనుగుణంగా కొత్తకొత్త కోర్సులను నేర్చుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈశిక్షణా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నుండి సివిల్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, మెకానికల్ బ్రాంచ్‌లకు చెందిన 123 మంది అధ్యాపకులకు అవకాశం కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఆర్‌యం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, కార్యక్రమ సమన్వయ కర్తలు సుబ్బారెడ్డి, ఓఎస్డీ నాగేశ్వరావు, సాంకేతిక విద్యశిక్షణామండలి కార్యదర్శి రమణబాబు, సంయుక్త కార్యదర్శులు సత్యన్నారాయణమూర్తి, జానకిరామయ్య, ఉపసంచాలకులు డాక్టర్ యం

## హెడ్‌కానిస్టేబుల్‌తో వైఎస్సార్సీ నాయకుడు వాగ్వాదం

**నగరి, జనవరి 13 ప్రభాతవార్త :** రోడ్డు నిర్మాణ పనులకు ఇసుక తీసుకెళుతుండగా అడ్డుకున్న ఒక హెడ్‌కానిస్టేబుల్‌ను అధికార వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గదమాయించిన సంఘటన శుక్రవారం నగరిలో జరిగింది. నగరి మునిసిపాలిటీ ఏకాంబరకుప్పంలో సిమెంట్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. దీని కోసం వెళుతున్న ఇసుక ట్రాక్టర్‌ను నగరి పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాజేంద్ర అడ్డుకున్నారు. దాంతో ఈ పనులను పర్యవేక్షిస్తున్న వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీష్ అక్కడకు వచ్చి హెడ్‌కానిస్టేబుల్‌తో తీవ్ర స్వరంతో గొడవ పడ్డారు. వేరే చోటవందల సంఖ్యలో ట్రాక్టర్‌లతో ఇసుక తరలిపోతుండగా ప్రభుత్వ పనులకు తీసుకెళుతున్న ఇసుకను అడ్డుకుంటావా అని నిలదీశారు. అవసరమైతే కేసు పెట్టుకో అన్నారు. చెవిలో పూలు పెట్టుకున్నాననుకున్నావా, చిత్తూరునుంచి వచ్చి నగరిలో బిల్డప్ చూపిస్తావా...పిసి నెంబరెంత చెప్పు అని అడిగారు. హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్ర తన పిసి నెంబరు



2510 అని చెప్పగానే తెల్లారితే నీ పని చెబుతానన్నారు. ఇసుక ఎవరిదని అడిగాను, అంతే... దానికి ఏంటి మాట్లాడుతున్నావని హెడ్‌కానిస్టేబుల్ సమాధానం చెబుతూ స్టేషన్‌కు రమ్మని అన్నారు. నేను స్టేషన్‌కు రావాలా, నీవే మేడమ్ ఇంటికి రా, ఇంకొకసారి మేడమ్ ఇంటి దగ్గర కనిపిస్తే నీ బండి కూడా వుండదని వార్నింగ్ ఇచ్చారు. దాంతో హెడ కానిస్టేబుల్ తాను వచ్చిన సుమోలో వెనుదిరిగారు.

## కొనసాగిన అంగన్వాడీల నిరసనలు

**విజయవాడ,జనవరి 13,ప్రభాతవార్త ప్రతినిధి :** అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన శుక్రవారం 32వ రోజుకి చేరుకుంది. పలు జిల్లాల్లో నిరసనలు కొనసాగాయి. మా నోట్లో మట్టి కొట్టొద్దు అంటూ ప్లేట్లలో మట్టితో తిరుపతి లోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు వద్ద మున్నేరువాగులో దిగి జలదీక్ష చేశారు. సమానపనికి సమాన వేతనం అని డిమాండ్ చేస్తు న్నందుకు ఏకంగా పొట్టకొడుతున్నారని పాలకులపై మండి పడ్డారు. తాజా అంగన్‌వాడీ కార్యకర్తలతో మంత్రివర్గ ఉపసం ఘం జరిపిన చర్చలు విఫలమయ్యాయి.అంగన్‌వాడీ కార్య కర్తలు కచ్చితంగా విధులకు హాజరుకావాలని ప్రభుత్వ ఉత్త ర్వులను అతిక్రమిస్తే కొత్తవారిని నియమిస్తామని ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణుడు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

ఆదివారం, 14 జనవరి, 2024


రాష్ట్రంలోని 5రీజియన్‌లలో

## క్యాడర్ మీటింగ్ నిర్వహణ


11లో

ముత్తంశెట్టి క్యాంప్ కార్యాలయంలో సమావేశం

సచివాలయం సిబ్బందికి, ఆర్పిలకు,

## వాలంటీర్స్‌కు సంక్రాంతి బహుమతులు


11లో

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి

# విశాఖ స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్‌ఫర్నేస్-3లో అగ్నిప్రమాదం



జగదాంబ, జనవరి 13,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో శనివారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్టీల్ ప్లాంట్లోని బ్లాస్ట్‌ఫర్నేష్-3లో పేలుడు సంభవించడంతో మంటలు చెలరేగాయి. పేలుడుధాటికి అక్కడేపనిచేస్తున్న కార్మికులు భయందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ప్లాంట్‌కు చేరుకుని మంటలార్పుతు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఇది స్వల్ప ప్రమాదమని, స్లాగ్ డ్రైపిట్‌లో చిన్నభాగం తీవ్రమయినది కాదని, పక్కనే ఉన్న కొన్ని కేబుల్స్ కాలిపోయాయని, అయితే ప్రాణనష్టంఏమి జరగలేదని, స్వల్పప్రమాదమేనని ఆందోళన చెందాల్సిన అవసంర లేదని ఉక్కు యజమాన్యం ఒకప్రకటన ద్వారా తెలియచేసింది.

# నేడు భోగి పండుగ



విశాఖసిటీ, జనవరి 12 ప్రభాతవార్త

తెలుగురాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటకలో మకర సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారు. అయితే సంక్రాంతికి ముందు భోగి పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ కు విశిష్టత ఉంది. ఆంధ్రా, తెలంగాణ ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ చాలా ముఖ్యమైనవి. ఈ పండుగ సమయంలో కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో పాటు ఇతర ప్రాంతాల్లో సంక్రాంతి సంబరాలు, భోగి మంటలు, పిండి వంటలు, ఇంటింటా ముగ్గులతో తెలుగు లోగిళ్లన్ని కళకళలాడుతాయి. మన తెలుగురాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటకలోను, సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతి అంటారు. ఈ పండుగకు ఒక రోజు ముందు బోగి పండుగను జరుపుకుంటారు పురాణాల ప్రకారం శ్రీమహా విష్ణువుకి భోగి పండుగ అంటే ఎంతో ఇష్టం ధనుర్మాసంలో గోదాదేవి నెలరోజుల మిగతా 11లో

# టీడీపీ దొంగ ఓట్లుపై ఆధారాలతో ఫిర్యాదు

### క్లీన్‌సిటీల్లో విశాఖకు నాలుగో స్థానం -విశాఖ లైట్ మెట్రో కారిడార్ల నిర్మాణానికి ఉత్తర్వులు జారీ : ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ చేసిన ఓటర్ల అక్రమాలపై రుజువులతో సహా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని రాజ్యసభ సభ్యుడు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయి రెడ్డి తెలిపారు. టీడీపీ దొంగ ఓట్లును ఎలా నమోదు చేసింది, చంద్రబాబు పాలనలో ఓటర్ల జాబితాను ఏ విధంగా తారుమారు చేశారనే వాటిపై ఆధారాలతో భారత ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదుపై స్పందించిన భారత ఎన్నికల కమిషన్‌విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపిందన్నారు. ప్రపంచ శ్రేణి నగరాలతో పోటీపడుతున్న విశాఖ మిగతా 11లో

# వైసీపీ ప్రభుత్వం జీవోలను భోగి మంటల్లో వేసిన టీడీపీ నేతలు

### టీడీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా




11లో

# గ్రామాలకు ప్రభుత్వ భవనాలు అభివృద్ధి తిలకాలు : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి



విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

గ్రామాలలో నిర్మిస్తున్న అభివృద్ధి భవనాలు గ్రామాలకు అందమైన తిలకాలుగా ఉన్నాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ఆయన ముందుగా భారత రత్న బిఆర్ ఆంబేద్కర్, దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రరెడ్డి విగ్రహాలను పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. దేవరాపల్లిలో 20లక్షల రూపాయాలు ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో నిరి ్మంచిన అంతర్గత సీసీ రోడ్లును, సంతతోట రెల్లిపేట ఎస్సీ కాలనీ వరకు 13.30లక్షల రూపయాలతో నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డు నిర్మాణంనూ, మిగతా 11లో

15న విశాఖకు

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రాక

విశాఖసిటీ, జనవరి 12 ప్రభాతవార్త

పార్లమెంటరీ స్టాండింగ్‌కమిటీ ఈ నెల 15న నగరానికి రానుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్ బిధూరి చైర్మన్‌గా వ్యవహరిం చనున్న ఈ పార్లమెంటరీ స్థాండింగ్ కమిటీ తరుపున 21 మంది లోక్‌సభ నుంచి 10 మంది రాజ్యసభకు చెందిన సభ్యులు మొత్తం31 మంది హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. 16,17 వ తేదీల్లో పెట్రోలియం అండ్ నేచరల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, ఇంజనీరింగ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధుతో కమిటీ సభ్యులు సమావేశమై సంబంధిత అంశాలపై సమీక్షించనున్నట్లు వెల్లడించారు. సంబంధిత ఏర్పాట్లు చేయవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

# విశాఖ లైట్‌మెట్రోకు గ్రీన్ సిగ్నల్


11లో

## పుణ్యకోటిపై పురుషోత్తముడు


10లో

## గంజాయితో పట్టుబడ్డ నిందితులు

200 కేజీల గంజాయి స్వాధీనం


11లో

## రోడ్లపై భోగి, వద్దు....ప్లీజ్!

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

రోడ్లపై భోగి మంటలు వేయొద్దని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. రోడ్లపై మంటలు వేయడం వల్ల అవి పాడవుతాయని గుంతలు పడి వాహనదారులు ప్రమా దాలకు గురై ప్రమాదముందని హెచ్చరించారు. భోగి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొందామని అదే సమయంలో విశాఖ నగరాన్ని పర్యావరణ కాలుష్య రహితంగా ఉంచుదామన్నారు. వాడి పారేసిన పాత టైర్లతో కాలుష్యాన్ని విరజిమ్మే వస్తువులతో మంటల్ని వేయొద్దని సూచించారు. హరిత భోగిని జరుపుకొందామని మంటల కారణంగా రోడ్లపై ఉన్న తారు కరిగి రోడ్లుపాడ వుతాయని జీవీఎంసీ కి ఆర్థికంగా నష్టం వాటిల్లే ప్రమాదముందన్నారు. భోగీ మంటల్ని బహిరంగ ప్రదేశాలు మైదానాలు, ఖాళీ స్థలాల్లోనే వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ సూచనను అందరూ సహకరించాలని తెలిపారు.

# ఆధునికత కావాలి..నాగరికత మరువరాదు




సాంస్కృతిక రాజధాని విశాఖనగరం




11లో

## వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికారి ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు

కశింకోట జనవరి 13,ప్రభాతవార్త



భారతదేశంలో గర్వించే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి ఆలోచనతో 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని విజయవాడ నడివడ్డున ఈ నెల 19వ తేదీన విగ్రహావిష్కరణ వేడుకలు జరుగుతున్నాయని ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ఆయనకు కృతుతలు తెలియజేసుకుంటున్నాను.కశింకోట మళ్ళ బుల్లిబాబు నివాసంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక దళితుల నాయకుడు మాత్రమే కాదని అన్ని కులాలు వారికి అన్ని వర్గాల వారికి రాజ్యాంగ స్ఫూర్తినిచ్చిన మహా నేత అందరివాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.దేశ పరిపాలన విధానమే ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా నడుస్తుందని సర్పంచ్ నుండి రాష్ట్రపతి వరకు రాజ్యాంగాన్ని బట్టి వాళ్ళ విధులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు.ఆ మహనీయుని విగ్రహావిష్కరణకు అనకాపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో బయల్దేరి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కశింకోట గ్రామంలో 90 శాత ం పనులు 15 కోట్లతో పూర్తి చేశామని మరో కోటి రూపాయలు తో త్వరలో పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు.నెంబర్ 2 స్కూల్ వద్ద 20 లక్షలు,కనకమహాలక్ష్మి వీధిలో 10 లక్షలు,గవరపేట మధ్య వీధుల 10 లక్షలు,పూసర్ల వీధిలో ఐదు లక్షలు తో రోడ్లు కాలువలు నిర్మాణం చేశామని,రానున్న ఎండాకాలంని దృష్టిలో పెట్లుకొని బోర్లు వేసి పైపులైను ద్వార నీటిని అందించి నీటి ఎద్దడి లేకుండ చేస్తామన్నారు.గ్రామంలో ప్రముఖ్య చిత్రకారుడు వడ్డాది పాపయ్య విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరించబోతున్నామని ఆ మహోన్నత కార్యక్రమాన్ని మంత్రి అమరా ్నదిజ్ చేతుల మీదుగా జరపబోతున్నమన్నారు.కశింకోట అభివృద్ధికి ముఖ్య కారకులైన మంత్రి అమర్నాధజకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ సమావేశం ద్వారా ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నా కొడుకు మృతికి కోడలే కారణం..

**మృతుని తల్లి పోలీసులకు ఫిర్యాదు**

కశింకోట జనవరి 13,ప్రభాతవార్త



నా కొడుకు మృతికి మా కోడలే కారణమని ఒక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది పోలీసు వారి చెప్పిన వివరాల్లోకి వెళ్తే కశింకోట మండలం బయ్యారం ఎస్సీ కాలనీకి చెందిన బరుకు గోవింద (43) శుక్రవారం రాత్రి అనుమానస్పదజ స్థితిలో చనిపోయాడు.తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు డిఎస్పీ సుబ్బరాజు, కశింకోట సిఐ వినోద్ బాబు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు.క్లూస్ టీం,డాగ్స్ స్క్వాడ్ ను రప్పించి ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల నుండి వివరాలు సేకరించారు.తన కొడుకు మరణం సహజమైనది కాదని,అతని మృతికి తన కోడలు శివాలక్ష్మి కారణమని వెంకయమ్మ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.మృత దేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం వందపడకల ఆసుపత్రికి తరలించారు.సీఐ వినోద్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ మేరకు మృతుడి భార్య శివలక్ష్మిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కారు బోల్తా .. నలుగురికి తీవ్ర గాయాలు

కశింకోట జనవరి 13,ప్రభాతవార్త



మండలంలోని త్యాపాలెం జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడింది.ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇవి.రాజమండ్రి నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న కారు పరిమితికి మించి వేగంగా ప్రయాణించడంతో పరవాడ పాలెం బ్రిడ్జి సమీపంలో ఉన్న పక్కనే ఉన్న భద్రత స్తంభాన్ని ఢీకొంది.ఈ ప్రమాదంలో కారు అదుపుతప్పిన కారుపక్కకు దూసుకు వెళ్లి బోల్తా పడింది.ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను హైవే పోలీసులు సహాకారంతో 108 ద్వారా ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు.

## పుత్తడిగైరం పేటలో కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

గొలుగొండ జనవరి 13, ప్రభాతవార్త



హోమిబాబా కేన్సర్ అసుపత్రి వారి సహాయంలో పుత్తడిగరైరంపేటలో కేన్సర్ వ్యాధి నిర్ధారనకు వైద్య శిబిరం సర్పంచ్ పత్తి వెంకటరమణ అధ్వర్యంలో ఏర్పాటు చేసారు. బాబా అసుపత్రి నుండి వచ్చిన డాక్టర్ సంగీతతో పాటు చీడిగుమ్మల సభ్‌సెంటర్ డాక్టర్లు కీర్తి,ధనుజయ శిభిరంలో పాల్గొని రోగులకు వైద్య పరిక్షలు నిర్వహించారు.గామంలో అనుమానిత లక్షణాలు కల్గిన రోగులకు స్కీనింగ్ పరిక్షలు జరిపి అనతరం వారి వ్యాధి తీవ్రతను గుర్తిసామని అన్నారు. ఈశిభిరంలో 47మంది రోగులకు పరిక్షలు నిర్వహించారు. ఓరికి అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించి బాబా అసుపత్రికి తీసుకోని వెళతారన్నారు. కేన్సర్ లక్షలు పోగాకు వాడటం,దగ్గు కల్గిఉన్నా,అనుమానితగా ఉన్న ఇక్కడ ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో పరిక్షించుకోవాలని డాక్టర్లు సూచించారు. ఇక్క స్కీనింగ్‌లో లక్షణాలు బైటపడితే హోమిబాబా అనుపత్రి ద్వారా పూర్తి స్థాయి వైద్యం అందిచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిజెవి ప్రసాధ్,ఎమ్ఎల్‌హెచ్‌పి ప్రియాంక,హెల్తు అసిస్టెంట్ యం సోమేష్,ఎఎన్‌యంటి సత్యవేణి అశావర్కర్లు పాల్గోన్నారు.

## 18న ఎదురులేని మనిషి ఆడియో సీడీ విడుదల

**ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరణ -తెలుగుజాతి ఉన్నంతవరకు ఎదురులేని మనిషి ఎన్టీఆర్ : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపణ**

విశాఖసిటీ, జనవరి 12 ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఈ నెల 18న ఎదురులేని మనిషి ఆడియో సీడీ ఆవిష్కరిస్తామని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే శనివారం విశాఖ ఉత్తర నియోజకర్గం ఎమ్మెల్యే ,మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా ఎందురులేని మనిషి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సంద్భంగా రామ్ మాట్లాడూత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న ప్రజా కంటక పాలనను కళ్లకు కట్టే విధంగా ఇప్పటివరకు తాము ఏడుపాటలను విడుదల చేసామన్నారు. ఆ ఏడు పాటలు మంచి జనాదారణ పొందాయని ఇప్పుడు ఎదురులేని మనిషి టైటిల్‌తో ఎనిమిదో పాటను విడుదల చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గోంటారన్నారు. అధికార వైసీపీ నవరత్నాలు పేరుతో ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. ఇదే క్రమంలో 9 పాటలను విడుదల చేస్తానని తెలిపారు. ప్రతిపాటలో వైఎస్ జగన్ మోసాన్ని ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రజాస్వామిక విధానాలను ప్రస్తావిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా నందమూరి తారకరామారావు ఎప్పటికి తిరుగులేని శక్తి అని అభివర్ణించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నాడు అన్న నందమూరి తారకరామారావు బాటలోనే పయనిస్తున్న బి.విరామ్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అరాచకాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు ఏడుపాటలను విడుదల చేయగా ఇప్పుడు ఎనిమిదో పాట విడుదల చేయబోతున్నారని ఆపాట కూడా మంచి జనాదరణ పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ముగిసిన శ్రీస్వామి వివేకానంద జయంతోత్సవాలు

జగదాంబ, జనవరి 13, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద 161 జయంతిఉతవాల ముగింపు కార్యక్రమాలు ఘనంగా ముఇసాయి. ముందుగా ఆ్నడులచే భరతనాట్య ప్రదర్శన, అనంతరం 500 మందిపేదలకు ప్రముఖులచే దుప్పట్లు పంపిణి, ఈ కార్యక్రంలోలీడర్ దినపత్రిక అధినేత వివి.రమణమూర్తి టిడిపి నాయకులుగండిబాబ్జి, 32వ వార్డు కార్పొరేటర్ కందులనాగరాజు, స్నేహ సంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ఎస్ఎన్ రాజు, ప్రముఖ సంఘసేవకులు పేర్ల సామమూర్తి, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల ముత్యాలు, శర్మ,వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు , మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## గుర్తుకొస్తున్నాయి గోడపత్రిక ఆవిష్కరణ



జగదాంబ, జనవరి 13, ప్రభాతవార్త

గుర్తుకొస్తున్నాయి గోడపత్రక ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సెంచూరియన్ యూనివర్శిటి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు పాల్గొని కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. నగరానికి చెందిన మెలోడి క్రియేటర్స్, శృతిలయ,రసరాగమాధురి, కళాంజలి, సరిగమప సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలోఈ నెల డాబాగార్డెన్స్ అల్లూరివిజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు సంస్థల ప్రతినిధులు తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పైన పేర్కొన్న సంస్థల నిర్వాహకులు, సిహెచ్‌వి.సత్యనారాయణ, కడలి, రాజశేఖర్, వి.ప్రభాకర్, ఎంఎస్ మాధవ్, కొణతాలరాజు, ఫణిస్వామి, పివిఎస్‌వి ప్రసాద్ పాల్గొన్నారు.

## ట్రైనీ ఐఏఎస్ అధికారులు ఈఎన్‌సీ సందర్శన

విశాఖసిటీ, జనవరి 12 ప్రభాతవార్త



రెండువ బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు తూర్పు నౌకాదళ కమాండ్‌ను ముస్సోరీలోని ఎల్‌బిఎస్ఎన్ఏఏ నుండి సందర్శించింది. ట్రైనీ అధికారలు 19 మంది స్టాఫ్ ఆధికారుల తో కలిపి కూడిన బ్రీఫింగ్ ,సిఎండీ శంతను ఝా, సిఎస్ఓ (ఆపరేషన్స్) తో పరస్పర చర్య వారి భారత్ దర్శన్‌కు సముద్ర సంబంధాన్ని వివరించారు. ట్రైనీ అధికారులు ఇండియన్ నేవీ ఎయిర్ స్టేషన్ ఐఎన్ఎస్ డేగాలో నావల్ ఎయిర్ ఆర్మ్ దాని అంతర్గత కార్యకలాపాలను తెలుసుకొనేందుకు ఏర్పాటుచేసారు. అదేవిధంగా ట్రైనీ అధికారులకు సముద్ర కార్యకలాపాలు, ఇండియన్ నేవీ పాత్రలు, దిసన్‌రైజ్ ఫ్లీట్‌కు చెందిన శక్తివంతమైన డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ రన్‌విజయ్‌లో అమర్చిన ఆయుధాలు అండ్ సెన్సార్ల గురించి వివరించారు.

## కాంపాక్ట్ ఎస్‌యూవీ కియా కొత్త సోనెట్‌ను అదాస్

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

భారతదేశపు అగ్రగామి ప్రీమియం కార్‌మేకర్ కియా, దాని అత్యంత ప్రీమియం కాంపాక్ట్ ఎస్‌యూవీ న్యూ సోనెట్ ను దేశవ్యాప్తంగా రూ.799లక్షల నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక ప్రారంభ ధరతో అందుబాటులో తీసుకొచ్చింది. కియా యొర్క రెండవ అత్యధికంగా అము ్మడైన ఆవిష్కరణ ఈ తాజా పునరావృత్తం 25భద్రతా లక్షణాలను కలిగి ఉంది. ఇందులో 20 స్వయం ప్రతిపత్తి ఫీచర్లతో అత్యుత్తమ ఆదాస్ బలమైన 15హై సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. ఈ వాహనం 70కి పైగా కనెక్ట్ చేయబడిన కార్ ఫీచర్‌లను కలిగి ఉంది. ఇందులో ఎస్వి ఎంతో నా కారుని కనుగొనండి ఇది సోనెట్‌ను అత్యంత సౌకర్య వంతమైన డ్రైవ్‌గా చేయడానికి కారు సమీపంలోని ఇంగ్లీషు ఆదేశాలను సరౌండ్ వీక్షణను అందిస్తుంది. రూ. 9.79లక్షల నుంచి ప్రారంభమయ్యే 5డీజిల్ మాన్యువల్ వేరియంట్‌లతో సహా 19విభిన్న వేరియంట్‌లతో సహా 19విభిన్న వేరియంట్‌లతో డ్రైవింగ్ అనుభవాలను న్యూ సోనెట్ అందిస్తుంది. సెగ్మెంట్ బెస్ట్ ఆదాస్ లెవెల్ 1, 10 అటానమస్ ఫంక్షన్‌లను కలిగి ఉంది. ఇది టాప్ ఆఫ్‌లో అందుబాటులో ఉంది డీజిల్ పెట్రోల్ ఇంజిన్‌ల కోసం ది లైన్ వేరియంట లు ఎక్స్‌లైన్ వేరియంట్‌ల ధరలు కియా ఇండియా చీఫ్ సేల్స్ అండ్ బిజినెస్ స్ట్రాటజీ ఆఫీసర్ మ్యూంగ్ సిక్ సోహ్న్ వివరించారు.

## పండగనాడు ఉద్యోగులకు పస్తులే : టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, జనవరి 13, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి వ్యవహార శైలి, సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగుల పట్ల అహంకార పూర్వకంగా వ్యవహరిస్తూ నిర్లక్ష్య ధోరణితో మాట్లాడుతున్నారని జీతాలు కోసం ఆందోళన చేస్తున్న ఉదో ్యగుల పట్ల నీచంగా మాట్లాడడం వైసీపీ పెత్తందారి వ్యవస్థకు నిదర్శమని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ విమర్శించారు. 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకుడు హోదాలో పాదయాత్ర చేస్తూ వైసీపీ అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తామని హామీ ఇచ్చారని వెయ్యిరూపాయలు పెంచి హామీ నెవేర్చినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని టీడీపీ ప్రభుత్వం హయాంలో అంగన్వాడీలకు స్వల్పంగాఉన్న జీతాలను రెండుసార్లు జీతాలు పెంచి 10,500ఇచ్చామని, తెలంగాణలో 14,500 ఇస్తున్నారని దానికంటే మెరుగైన జీతాలు ఇస్తామని చెప్పి వాయిదాల మీద వాయిదాలు వేస్తూ విసిగి వారు ఉద్యమంలోకి నెలరోజుల అయిన్పటికి సమ్మె విరమించకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు.జీతాలు పెంచే సమస్య లేదని వారిని రెచ్చగొడుతున్నారని సమ్మెచేయడం ఉద్యోగుల హక్కుని జీతాలు బకాయిలు గురించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అంగన్వాడీలు ఆశా వర్కర్లు స్వర శిక్ష అభియాన్ ఉద్యోగుల, సమ్మెబాట పట్టారని అన్నారు. సమస్య పరిష్కారానికి ముందుకు రాకుండా మంత్రుల కమిటీలు పేరుతో కాలయాపన చేస్తూ ఈ నాలుగున్నర సంవత్సరాలు కాలం గడిపేరని ఉద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వారిపై ధమనకాండ చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో సంక్రాంతి వస్తుందంటే వారం రోజులు ముందుగా ఇంటిల్లపాది సంతోషంగా ఆనందంగా ఉండాలని ఉద్దేశంతో ఒక ఇంటికి కావలసిన నిత్యవసర వస్తువులు సంక్రాంతి కానుకగా ఐదు సంవత్సరాలు ఇచ్చామని వివరించారు. ఇటువంటి ప్రభుత్వ చర్యలను ప్రజలు ఉద్యోగులు అందరూ గమనించి వైసీపీ ని సాగనంపడానికి నిర్ణయంచుకున్నారని రాతి యుగం పోయి స్వర్ణయుగం రావాలని చంద్రబాబు మరలా ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఆశలు పడుతున్నారని అందరమూ కలిసి వైసీపీ ని భూస్థాపం చేద్దామని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 51వ వార్డు వైసిపి కార్యాలయం ప్రారంభం

జగదాంబ, జనవరి 13,ప్రభాతవార్త



స్థానిక కళింగనగరలో 51వవార్డు కార్పొరేటర్ ఆధ్వర్యంలో వార్డు వైయస్సార్సీపి కార్యాలయం ప్రారంభోత్సవ కార ్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వైసిపి విశాఖ, అనకాపల్లి విజయనగరం జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొని కార్యాలయంను ప్రారంభించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కోలాగురువులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకెరాజు, ఇకెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు, ఇతర నాయకులతో కలిసి డా.బిఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు,వైసిపి మహిళా నాయకురాలు పేడాడ రమణీకుమారి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో అలరించిన ఫ్లాష్ మబ్

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త




విశాఖ బీచ్ రోడ్‌లో యువత చిందేశారు. అదిరపోయే స్టెప్పులేస్తూ బీచ్‌కి వచ్చే పర్యటకులు సందర్శకులను ఆకట్టుకున్నారు. ఫిబ్రవరి 10వ తేదీన అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో ప్రముఖ సినీ గాయకుడు కార్తీక్ మ్యూజిక్ కాన్సర్ట్ జరగనుంది ఆ కార్యక్రమం ప్రమోషన్‌లో భాగంగా శనివారం సాయంత్రం బీచ్ రోడ్డు లోని వైఎంసీఏ వద్ద ఫోర్త్ గ్రూప్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఫ్లాష్ మాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ పాడిన పలు సినీ గీతాలకు డాన్సులు చూస్తూ యువత సందడి చేశారు. బీచ్‌కి వచ్చిన పర్యాటకులు వీరి డ్యాన్సులు చూస్తూ ఎంజాయ్ చేశారు. బీచ్‌కి వచ్చిన పర్యాటకులు వీరి డ్యాన్యులు చూస్తూ ఎంజాయ్ చేశారు.ఫిబ్రవరి 10న జరగను కార్తీక్ మ్యూజిక్ కాన్సెర్ట్ కి టికెట్లు ఆన్లైన్‌లో అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

## సంక్రాంతి సందర్భంగా ఆటలు పోటీలు : నేడు ముగ్గులు పోటీలు

రాజవొమ్మంగి, జనవరి 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెల పాలెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా పంచాయతీస్థాయి ఆటలు పోటీలను నిర్వహించడం జరిగిందని సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. ఈపోటీల్లో క్రికెట్ ఆటకు గొబ్బిలమడుగు, చీడిపాలెం, దోనెలపాలెం గ్రామాల నుండి ఒక్కో గ్రామం ద్వారా రెండు టీమ్‌లు పోటీలకు తలపడ్డాయన్నారు. దోనెలపాలెం ఏ టీమ్‌పై గొబ్బిలమడుగు టీమ్ గెలుపొందింది. వాలీబాల్ కెప్టెన్ చలుమర్తి సింహాద్రిని సర్పంచ్ అభినందించారు. దోనెలపాలెం..ఏ టీమ్ దోనెలపాలెం.బి టీమ్ మధ్య జరిగిన వాలీబాల్ పోటీల్లో దోనెలపాలెం ఏ టీమ్ గెలుపొందిందని సర్పంచ్ వెల్లడించారు. వాలీబాల్ కెప్టెన్ పడాల మంగేశ్వరరెడ్డిని ప్రజాప్రతినిధులు అభినందించారు.విజేతల బహుమతులను సంక్రాంతి ఇస్తామన్నారు. 14 తేదీ ఆదివారం దోనెలపాలెంలో ముగ్గులు పోటీలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. మారుమూల గ్రామాల్లో చాలా మంది గిరిజన యువకుల్లో క్రీడాకారులు ఉన్నారని, వారిలో ఉన్న ప్రతిభను వెలుగులోకి రావడానికి సంక్రాంతిసంబరాలు, ఆడుదాం ఆంధ్ర చాలా ఉపయోగపడ్డాయని సర్పంచ్ చంద్రుడు అన్నారు. మూడు రోజులు పాటు దోనెలపాలెంలో క్రీడాపోటీలుతోగ్రామమంతా కళకళలాడింది. ఈకార్యక్రమంలో వార్డుమెంబర్లు సుంకర రాజబాబు, మైలబోయిన విజయలక్ష్మి, కేదారి వెంకటలక్ష్మి, సచివాలయకన్వీనర్లు మైలబోయిన ప్రసాద్, చలుమర్తి రమేష్‌బాబు, ఉపాధ్యాయులు చదల మల్లేశ్వరరావు, విఓఏ పడాల ఉమామహేశ్వరరెడ్డి, క్రీడాకారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గీతం దూర విద్య డిగ్రీ, పిజి కోర్సుల అడ్మిషన్లు

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

దూర ప్రాంతాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి వివిధ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ చదవు కొనసాగించాలనుకునేవారికి నామ మాత్రపు రుసుము తో డిగ్రీ, పిజి కోర్సులు చదువుకునే అవకాశాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సెంటర ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ లెర్నింగ్ (సిడిఓఎల్) ద్వారా అందుబాటులోకి తెస్తున్నట్లు సిడిఎల్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీనివాస్ తెలిపారు. మొదటి దశలో బిఎ, బికామ్ డిగ్రీ కోర్సులతో పాటు ఎమ్ఎ ఇంగ్లీషులో పిజి కోర్సుకు ఈ ఏడాది ప్రవేశాలను కల్పిస్తున్నామని ఆయనవెల్లడించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గుర్తింపు తో నిర్వహిస్తున్న ఈకోర్సులలో ప్రవేశం పొందేవారికి ఆన్‌లైన్ ద్వారా స్టడీ మెటీరియల్ అందజేస్తామని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థులు పూర్తి వివరాలకు గీతం సిడిఎల్ వెబ్ సైట్‌ను పరిశీలించవచ్చునన్నారు. జనవరి 14నుంచి ప్రవేశ ధరఖాస్తుల ను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని పూర్తి చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి 29వ తేదీ లోగా అందజేయవలసి ఉంటుందన్నారు. విశాఖ నగరంలోని వారు మరింత సయాచారం కోసం దొండపర్తి లో గల గీతం సిడిఎల్ కేంద్రాన్ని సంప్రదించవలసిందిగా డైరెక ర్ సూచించారు.

## సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, జనవరి 13, ప్రభాతవార్త



అనకాపల్లి అందాలపల్లిగా చేస్తామని ఇచ్చిన హామీకి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వాస్తవ రూపం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక 84వ వార్డు సుకంకరమెట్ట జంక్షన్ నుంచి నేషనల్ హైవే వరకు సుమారు 85లక్షల రూపయాల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ను మంత్రి అమర్నాథ్ శనివారం ప్రారంభిం చారు. అనకాపల్లి జిల్లా కేంద్రమైన తర్వాత మంత్రి నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి జిల్లా కేంద్రమైన అనకాపల్లి ముఖద్వారాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనన సంకల్పంతో సుంకరమెట్ట రోడ్డును డబుల్ రోడ్డుగా మలచి, డివైడర్ పై అందమైన మొక్కలను అమర్చారు. దీనికి సెంట్రల్ లైటింగ్ తోడువడంతో ఈరోడ్డు మొత్తం సుందరంగా కనిపిస్తోంది ఈ రోడ్డు అభివృద్ధిపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## భోగా భాగ్యాలను ఇచ్చే భోగి పండుగ

**నేడు వాడవాడలా భోగిమంటలు -అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల హెచ్చరిక**

మాడుగుల/చోడవరం,జనవరి13,ప్రభాతవార్త




ఆంగ్ల సంవత్సరం మొదలైదంటే మన కళ్లకు కనబడేది సంక్రాంతి వేడుకలు ఆ సంక్రాంతి వేడుకలకు తొలిరోజు వచ్చేదే భోగిపండుగ. ఈ పండుగ భోగ భాగ్యాలను అందిస్తుందని అనాధిగా వస్తున్న నానుడి. సంక్రాంతికి ఇళ్ళన్ని సుభ్రపరచుకునే సందర్భంలో లభించే పాతవస్తువులు, విరిగిపోయిన వస్తువులు వంటి వాటిని పోగువేసి, మంట వేసుకోవడం ఆచారంగా వస్తుంది. దానిలోనే చిన్నపిల్లలు ఆవుపేడతో తయారు చేసిన పిడకలను దండగా కూర్చి, వాటిని భోగిమంటల్లో వేసి ఆనందంగా గడుపుతారు. అయితే ఈ భోగి పండుగలో పిడకలు వేయడం వలన వాటిరేణువులు గాలిలో ప్రవేశించి కీటకాలను నాశనం చేయడంతోపాటు ప్రజలకు స్వచ్ఛమైన ఆరోగ్యాన్ని అందించడంలో దోహదపడుతుంటాయని చెబుతుంటారు. అయితే నేడు ఆ విధానం పక్కకు జరుగుతుంది. మంటలు ఒక్కసారిగా ప్రేరేపించేందుకు టైర్లుతో పాటు, ప్లాస్టిక్ వస్తువులు వంటివి మంటల్లో వేయడం వలన వాయుకాలుష్యానికి గురై మంచి కన్నా చెడే ఎక్కువగా జరుగుతుంది. ఈ సంప్రదాయ భోగి పండుగకు కూడా ఒక శాస్త్రీయమైన సంబంధం ఉందంటూ చెబుతున్నారు. హిందూమతంలో నిర్వహించే ప్రతీ పండుగ ఏదోఒక శాస్త్రీయ దృక్పదంతో ఏర్పాటుచేసిందే. ప్రజల ఆరోగ్యం, క్షేమం, గ్రామాల అభివృద్ధిని కాంక్షించి ప్రజలకు తెలియకుండానే ఈవిధనాలు అమలుచేయడం, నేడు ఆవి ఒక ఆచారంలా, ఒక పండుగలా మారిపోయాయి. దీంతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు భోగిపండ్లు వేయడం ద్వారా ఆ పిల్లలకు ఆయురారోగ్యాలు, సుఖ: సంతోషాలతో గడుపుతారని చెబుతుంటారు. నేటికీ ఈ ఆనవాయితీ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా భోగిపండుగ 15రోజుల ముందు నుంచేగ్రామాల్లో యువకులు సుదూర ప్రాంతాల నుంచి కలపను తీసుకువచ్చి, భోగిమంటలను వేస్తూ ఆనందంగా గడుపుతుంటారు. అయితే నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగానేటి యువత వీటిపై ప్రత్యేక దృష్టి సారించలేకపోతున్నారు. ఫలితంగా భోగింమంటలుకూడా నామమాత్రంగా వేస్తున్నారు. అయితే అనేక చోట్ల దొంగతనాలు చేసి, ఆరుబయట ఉన్న సామాన్లను తెచ్చి మంటల్లో వేయడం దురాచారంగా మారింది. అటువంటి వాటికి చెల్లుచీటి చెప్పాలి ్సన అవసరం ఎంతైనా ఉంది. మరొక పక్క భోగిమంటలు వేసినపుడు జాగ్రత్తలుపాటించాలని, మితిమీరిన ఉత్సాహంతో మోతాదుకు మించి పెట్రోలు,కిరోసిన్ వంటి వేయడం వలన మంటలు చుట్టూ వ్యాపి ంచి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కాబట్టి నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక సిబ్బంది సూచిస్తున్నారు.

## వాడవాడలా సంక్రాంతి శోభ : నేడు భోగిమంటలు

రాజవొమ్మంగి, జనవరి 13, ప్రభాతవార్త



వాడవాడలా సంక్రాంతి శోభలో కళకళలాడు తున్నాయి. ఆదివారం బోగి మంటలుతో సందడి జరుగనుంది. సంక్రాంతి విశిష్టతలో భాగంగా నెలకొకసారి సూర్యభగవానుడు ఒక్కో రాశి వంతున 12 రాశుల్లో సంచరిస్తాడు, కాని దనస్సురాశి నుండి మకరరాశిలోకి సంచరించేటప్పుడు సంక్రాంతి పండుగను జరుపుకుంటాము. దక్షిణ దిశగా ప్రయాణించే సూర్యభగవానుడు తన దిశను మార్చుకుని పుష్యమాసంలో ఉత్తరదిశగా సంచరిస్తాడు. అందుకనే దీనిని ఉత్తరాయణ పుష్యకాలం అంటారు. దాన్యం పండి ఇంటికి ఈనెలలో చేరుకొంటాయి. హరిదాసులు, బుడబుక్కలు, జంగాలు, గంగిరెడ్లవారు ఇంటింటా వచ్చి వారి ఆశ్వీర్వచనాలతో ఇచ్చే దానాలను స్వీకరిస్తారు. ప్రతీ ఇంటా బందువులుతో రకరకాలు పిండివంటలుతో సందడిగా ఉంటుంది. గ్రామాల్లో ముగ్గులు పోటీలు జరుపుకొంటారు. వీదులన్నీ రకరకాల ముగ్గులుతో సందడిగా పోటీపడతారు. పండుగ లేని ఇల్లు ఉండకూడదని, పండుగ పూట అందరూ పండుగను జరుపుకోవాలని దానాలను చేస్తారు.

## అంగన్వాడీ దీక్షలు వద్దే సంక్రాంతి

**ఎర్రటి వస్త్రాలతో నృత్యాలు : భిక్షాటన ..కోటి సంతకాల సేకరణ**

రాజవొమ్మంగి, జనవరి 13, ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకూ సంక్రాంతి పండుగను కూడా దీక్షాశిబిరం వద్దే జరుపుకొంటామని క్రిస్టమస్, జనవరి ఒకటో తేదీమూడో పండుగ సంక్రాంతి అని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ అద్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి అన్నారు. శనివారంతో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 33 రోజుకు చేరింది. ఎర్రటి వస్త్రాలను ధరించి దీక్ష శిబిరం వద్ధ నృత్యాలను చేసారు. కోటి సంతకాలు సేకరణ, బిక్షాటన కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు పుట్టా రామరాజు మాట్లాడుతూఅంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా ఎన్ని చట్టాలను తీసుకుని వచ్చి వారిని భయభ్రాంతులకు గురిచేసినా అంగన్వాడీ కేంద్రాలను తెరిచే ప్రశక్తే లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచి జీవోను విడుదల చేయాలని రామరాజు డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో పుట్టా రామరాజు, డివైఎఫ్ఐ నాయకులు తాటితూరి శ్రీనివాస్, అంగన్వాడీల నాయకులు ఎల్. సత్యవతి, నూకరత్నం, రమణి, రమణ, మంగ, సుందరమ్మ, చిన్నమ్ములు, రత్నం, మేరీ రాధ, భవాని, రాజేశ్వరి, లక్ష్మి, ఎర్రయ్యమ్మ, వీరలక్ష్మి, చిన్నమ్ములు పాల్గొన్నారు.

## 10 లీటర్లు సారాతో పట్టుబడ్డ వ్యక్తికి రిమాండ్

రాజవొమ్మంగి, జనవరి 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి పంచాయతీ శ్రీరామ్‌నగర్ శివారున రిజర్వు అటవీప్రాంతంలో సారా అమ్ముతున్నట్లు సమాచారం మేరకు రాజవొమ్మంగిఎస్ఐ యం.వెంకయ్య ఆద్వర్యంలో పోలీసులు సోదాలు చేసారు. శ్రీరామ్‌నగర్ వాసి అయిన జి.లోవరాజు అనే వ్యక్తి 10 లీటర్లు సారా విక్రయిస్తుండగా 12 తేదీ సాయంత్రం పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేసి 13 తేదీన అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విదించారని ఎస్ఐ తెలిపారు.

# ఆరిలోవలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వంశీకృష్ణ



ఆరిలోవ, జనవరి 13, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో శనివారం జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీ కృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, కార్యాలయం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సేవలు అందించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆ నేతల మధ్య' సఖ్యత'..క్యాడర్‌లో ఉంటుందా 'ఐక్యత?

### ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, విశ్వేశ్వరరాజుల ఫాలోవర్స్ 'రూట్' ఒకటేనా?

కొయ్యూరు, జనవరి13, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలనేపధ్యంలో పాడేరువైసిపిలో వింతపోకడలు కనిపిస్తున్నాయి. సిట్టింగ్‌ఎమ్మెల్యేగా ఉన్న ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మిని అరకుపార్లమెంటు సమన్వయకర్తగా నియమించిన పార్టీఅధిష్టానం, పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా మత్యరాస విశ్వేశ్వరరాజును తెరపైకి తెచ్చింది. దీనితో ఇంతవరకు పాడేరు వైసిపిటికెట్ తమకే అని భావించిన సిట్టింగ్‌ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి క్యాడర్‌లో కొంత అసంతృప్తి నెలకొన్నట్టు కనబడుతోంది. తమ అభిమాననేత భాగ్యలక్ష్మిని భవిష్యత్‌లో మంత్రిగా చూడాలనుకున్నామని, అయితే అరకు ఎంపిగా చూడబోతున్నామంటూ ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఫాలోవర్స్ కొందరు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తూనే, ఇదే సమయంలో అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని ప్రకటించారు. కాగా ఇంతవరకు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మితోగాని, ఆమె వర్గీయులుగా ముద్రపడిన నేతలతోగాని అంటీఅంటనట్టు వ్యవహరించిన కొంతమంది మండల,గ్రామస్థాయి క్యాడర్, విశ్వేశ్వరాజును పాడేరు ఇన్‌ఛార్జిగా ప్రకటించడంతో కొంత యాక్టివ్ అయ్యారు. విశ్వేశ్వరరాజును అభినందిస్తూ, ఆయన ఎక్కడికి వెళ్తే అక్కడకు 'ఫాలో'అవుతూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. అయితే విశ్వేశ్వరరాజును అనుసరించేవారిలో ఇంతవరకు అరకుఎంపి మాధవిని అభిమానించినవారే ఎక్కువగా ఉంటున్నారు. తప్పా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఫాలోవర్స్ మాత్రం పెద్దగా కనబడటంలేదు. ఈ పరిణామాలను బట్టి ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, ఇన్‌ఛార్జి విశ్వేశ్వరరాజు క్యాడర్‌ల మధ్య పొసగటంలేదని రాజకీయ గుసగుసలు వినబడుతున్నాయి. శనివారం ఓ అశుభకార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలోని మంప విచ్చేసిన పాడేరు ఇన్‌ఛార్జి విశ్వేశ్వరరాజు, అప్పటికే అక్కడే ఉన్న ఎంపిపి బడుగురమేష్‌తో అంటీఅంటనట్టు వ్యవహరించినట్టు కనిపించింది. ఎంపిపి రమేష్ అక్కడే ఉండగానే, విశ్వేశ్వరాజు మాత్రం తమ అనునాయులతో కలిసి ఆతిథ్యుల ఇంట్లోనికి వెళ్లి కూర్చోవడం జరిగింది. అయితే కొంతసేపటికి ఎంపిపి రమేష్ కూడా అక్కడకు వెళ్లినప్పటికీ ఈ దృశ్యం మాత్రం ఇరువర్గాల మధ్యగల గ్యాప్‌ను గుర్తుచేసినట్టయిందని అక్కడే ఉన్నవారు కొందరు గుసగుసలాడుకున్నారు. ఇటువంటి క్రమంలో రానున్న ఎన్నికల్లో పాడేరులో విశ్వేశ్వరరాజు గెలుపుకు భాగ్యలక్ష్మి వర్గీయులు ఏమేరకు కృషి చేస్తారన్నది? ప్రశ్నార్ధకంగా మారింది. అయితే ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, ఇన్‌ఛార్జి విశ్వేశ్వరరాజులు మాత్రం పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఒకరి గెలుపుకు ఒకరు కృషిచేస్తామన్నట్టు సంకేతాలిచ్చినట్టుగా ఇటీవల సిఎంజగన్ బర్త్‌డే వేడుకల వేదిక సాక్షిగా కనిపించారు. కాని ఈ ఇరువురి నేతల మధ్య కనిపించినంత సఖ్యత, ఈ ఇరువురి ఫాలోవర్స్‌లో మాత్రం ఐక్యత కనబడలేదనే ప్రచారం సాగుతోంది. మరి ముమ్ముందు ఎన్నికలు దగ్గరపడుతున్నవేళ పార్టీ గెలుపు దృష్ట్యా ఈ పరిస్తితులు సర్దుకుంటాయేమో? వేచిచూడాల్సిందేనని' పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# భోగిమంటలు..అంగన్వాడి 'నిరసనమంటలు'

కొయ్యూరు, జనవరి13, ప్రభాతవార్త



గత32రోజులుగా వివిధ రూపాల లో వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు 33వరోజైన శనివారం నిరసనశిబిరం వద్ద భోగిమంటలు వేసి, ప్రభుత్వం పై తమకున్న నిరసనను మంటలు రూపంలో తెలిపారు. తమకు ఉద్యోగభద్రత కల్పించాలని, నెలవారీవేతనం రూ.26వేల వరకు పెంచాలని గతకొన్నిరోజులుగా సిఐటియు నేతృత్వంలో అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు నిరసనలు తెలియజేస్తున్న విషయం తెలిసిందే. ఇందులోభాగంగా శనివారం భోగిమంటలు వేసి, సాంప్రదాయ స్ఫూర్తితోనే నిరసన చేపట్టారు. సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు నేతృత్వంలో అంగనవాడివర్కర్ల,హెల్పర్ల యూనియన్‌నేతలు జి.అప్పియమ్మ, ముత్యాలమ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

# అందరికీ ఆమోదయోగ్యుడు 'హరిమూర్తి పడాల్'

### వైసిపి పాడేరు ఇన్‌ఛార్జి విశ్వేశ్వరరాజు, ఎంపిపి బడుగు రమేష్

కొయ్యూరు, జనవరి13, ప్రభాతవార్త



అందరికీ ఆమోదయోగ్యుడు దివంగత మాజీసర్పంచ్ జంగసవహరిమూర్తి పడాల్ అంటూ పాడేరు వైసిపిఇన్‌ఛార్జి విశ్వేశ్వరరాజు. కొయ్యూరు ఎంపిపి బడుగురమేష్, చింతపల్లి జెడ్పీటిసీ పోతురాజుబాలయ్య తదితరులు కొనియాడారు. శనివారం ఆ మండ లంలోని మంప పంచాయితీ, తుమ్మల బంద లో దివంగత హరిమూర్తిపడాల్ పెద్దకర్మ ను ఆయన కుటుంబీకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురునేతలు, ఉద్యోగులు,అభిమానులు మాట్లాడుతూ-సుదీర్ఘకాలం మంప పంచాయితీ సర్పంచ్ హరిమూర్తిపడాల్ ఎనలేని సేవలందించారన్నారు. అటువంటి నేత మృతిచెందడం మంప పంచాయితీ తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగంశ్రీను త్రినాధ్‌పడాల్, అరకుపార్లమెంటు జిల్లా ప్రధానకార్యదర్శి జల్లిసుధాకర్, పిఏసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, మాజీఎంపిపి వంతలబాబూరావు, జిల్లాకార్యదర్శి కంకిపాటిగిరిప్రసాద్, డౌనూరు ఎంపిటిసి బిడిజాలపెన్నారావు, కొయ్యూరు ఎంపిటిసి కూనిశెట్టి మల్లిఖార్జున, వైసిపినేత పోట్లికపోతురాజు, మాజీవైసిపిఎంపి బూసరికృష్ణారావు, సర్పంచులు సుర్లచంద్రరావు, నత్తూరుసోమసుందర్, మాదలచిన్నారావు, కొర్రాతిరుపతి, సాగిన గంగన్నపడాల్, నర్సికృష్ణ, సిరిమా పండన్న, సింగం నూకరాజు అలాగే తదితర టిడిపి,కాంగ్రెస్,తదితరపార్టీలనేతలు, శ్రీ.శే.హరిమూర్తిపడాల్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో బాలరాముని పవిత్ర అక్షింతల పంపిణీ

కొయ్యూరు, జనవరి13, ప్రభాతవార్త



శనివారం మండలంలోని కొయ్యూరులో అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టు ద్వారా బాలరాముడ్ని పూజించిన పవిత్ర అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ మండలప్రతినిధులు మల్లిబాబు, వెంకటేశ్వర్లు, వీర్రాజు, సత్తిబాబు, అలాగే టిటిడిధర్మప్రచారకర్త డి.పద్మరాజు నేతృత్వంలో స్థానికపెద్దలు, భక్తులు మేడివీయున చక్రరావు, పలువురుమహిళాభక్తులు, చిన్నారులు ఈ పవిత్రఅక్షింతలను గ్రామంలో పలువురికి పంపిణీచేశారు.

# కడుపునొప్పి యువతికి ఎండోస్కోపిక్ ప్రక్రియతో వ్యాధి నయం చేసిన వైద్యులు

జగదాంబ, జనవరి 13, ప్రభాతవార్త



ఒడిస్సాకు చెందిన 15ఏళ్ళయువతి గత 3 నెలలుగా కడుపునొప్పితో బాధపడుతు స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా ఉపశమనం లేకపోవడంతో రోగికి రెండు నెలల్లో కడుపు వాపు వచ్చిందని,దాదాపు ఒకనెలపాటు యాంటీ ట్యూబెర్క్యులర్ థెరపీతో చికిత్స అందించారు. అయినా రోగికి ఉపశమనం లేకపోవడంతో ఆకలి తగ్గి చాలాబలహీనంగా ఉండి, 15కిలోల కంటే తక్కువ బరువు కలిగి ఉంది. ఈ సమస్యతో ఆమె వైజాగ్‌లోని మెడికవర్ హాస్పిటల్స్‌కు మెరుగైన చికిత్సకోసం రావడం, గాస్ట్రో ఎంటరాలజీ డాక్టర్ నిష్టల శ్రీనివాస్‌ను కలవడంతో యువతీచాలా బలహీనంగా ఉందని గుర్తించారు. రెండు చెంచాల ఆహారం కూడా తీసుకోలేక మంచానికే పరిమితమయ్యింది. వెంటనే డాక్టర్ ఆమెకు సిటి స్కాన్, మాగ్నెటిక్ రెసొనెన్స్ కోలాంజియోపాంక్రియాటోగ్రఫీ (ఎంఆర్‌సిపి) ఇతర పరీక్షలు చేయించి రోగికి ప్యాంక్రియాటిక్ ఫిస్టులా ఉందని గుర్తించారు.రోగిని వెంటనే ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ (ఇయుఎస్) ఉపయోగించి సిస్టోగ్యాస్ట్రోనమీ,ఇఆర్‌సిపి ద్వారా ప్యాంక్రియాటిక్ డక్ట్ స్టెంటింగ్ నిర్వహించారు.యుసిజి చేయడంతో కడపులోని సూడోసిస్ట్ పూర్తిగా నయం అవడం గుర్తించారు. అఉభవజుఓహలైన డాక్టర్స్ కలిగిన హాస్పిటల్స్‌కి తీసుకురావడం వల్ల సరైన రోగనిర్ధారణ,సకాలంలో ఎండోస్కోపిక్ ప్రక్రియలు చేయడం ద్వారా పూర్తిగా కోలుకుంటారు. యువతి కృంగిపోకుండావ్యాధి నయం చేసి కొత్త ఉత్తేజాన్ని నింపారు.

# అరకు వైసిపి అసమ్మతిపై సిఎం ప్రత్యేక దృష్టి

### నియోజకవర్గం నాయకుల అభిప్రాయాలు సేకరించిన వైవి సుబ్బారెడ్డి



అరకులోయ, జనవరి 13, ప్రభాతవార్త

అరకులోయ వైసిపి లో నెలకొన్న అసమ్మతి పై ఆ పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. వైసిపి అరకులోయ నియోజకవర్గం సమన్వయకర్తగా ప్రస్తుత అరకు ఎంపి గొడ్డేటి మాధవి ని నియమించడంతో, ఆ పార్టీలోని ఆశావాహులు, అసమ్మతి శ్రేణులు వరుసగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన సంగతి విదితమే. ఈ నేపధ్యంలో వైసిపి అధిష్టానం అరకు పై ప్రత్యేక దృష్టి పెట్టింది. అరకు వైసిపి లో నెలకొన్న అసమ్మతి సెగలను చల్లార్చే దిశగా చర్యలు చేపట్టింది. దీనిలో బాగంగా అరకు పై ప్రత్యేక ఫోకస్‌ను పెట్టింది. దీనిలో బాగంగా ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి శనివారం అరకులోయకు చేరుకుని నియోజకవర్గంకు చెందిన ఆశావాహులు, ముఖ్య నాయకులు తదితరులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. సుమారు మూడు గంటలకు పైగా నాయకులు, కార్యకర్తలతో వైవి సుబ్బారెడ్డి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ అరకులోయ నియోజకవర్గంలో తమ పార్టీ తరుపున అరకు అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల పరిశీలకై, అలాగే ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు దృష్ట్యా సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి విన్నపం మేరకు అరకులోయ రావడం జరిగిందని, ఈ మేరకు వైసిపి పార్టీకి చెందిన నాయకుల అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. అసెంబ్లీ అభ్యర్థిగా ఏ సామాజిక వర్గానికి ఇవ్వాలి, ఎవరికి ఇస్తే బాగుంటుందన్న దానిపై అభిప్రాయాలు సేకరించినట్లు ఆయన తెలియజేసారు. అరకులోయలో నాయకుల నుండి సేకరించిన అభిప్రాయాలను సిఎం దృష్టిలో పెట్టడడం జరుగుతుందని, తదుపరి ముఖ్యమంత్రి సముచిత నిర్ణయాన్ని తెలియజేస్తారన్నారు. కాగా అరకులోయలో వైవి సుబ్బారెడ్డి అభిప్రాయాలు సేకరించడంతో సర్వత్రా చర్చానీయాంశమయ్యింది. ప్రస్తుత సమన్వయ కర్తను మార్చుతారా ? లేదా ? కొత్తవారిని ఎవరిని నియమిస్తారు ? స్థానికుల్లో ఏ సామాజికి వర్గానికి టిక్కెట్లు ఇస్తారు తదితర వాటిపై టిక్కెట్టు ఆశిస్తున్న ఆశావాహులు, నాయకులు మాట్లాడుకోవడం కనిపించింది. ఇదిలా ఉండగా అరకులోయకు విచ్చేసిన ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని అరకు వైసిపి టిక్కెట్టు ఆశిస్తున్న సమర్థి రఘునాథ్, పాంగి చిన్నారావు, వంతల రామన్న, నైని సత్తిబాబు, కోడా సింహాద్రి, రేగం మత్స్యలింగం, సమర్థి బాస్కరావు, శెట్టి గంగాధర స్వామి, బత్తిరి రవి ప్రసాద్, శెట్టి నీలవేణి, వంతల త్రినాధరావు, కమిడి నిర్మల, కిరసాని రాందాస్, సమర్థి భవాని తదితరులు కలుసుకుని స్థానికులకు ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా కలిసి పనిచేస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో పాడేరు శాశన సభ్యురాలు, అరకు పార్లమెంట్ సమన్వయకర్త కె.భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, డాక్టర్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# పిఎం ముఖాముఖికి చురుగ్గా ఏర్పాట్లు పరిశీలించిన పిఓ అభిషేక్

అరకులోయ, జనవరి 13, ప్రభాతవార్త



మండలంలోని కొత్తభల్లుగుడ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఈనెల 15 వ తేదీ న పివిటిజి గిరిజనులతో భారత ప్రధాని వర్చువల్ విధానంలో ముఖా ముఖి సంభాషించడానికి అవసర మైన ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పిఎం జన్ మన్) పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించ నున్నారు. ఈ నేపధ్యంలో ప్రధాన మంత్రి దేశంలో ఆరు జిల్లాలో పివిటిజిలతో మాట్లాడుతారు. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లా అరకువేలి మండలం కొత్త భల్లుగుడ గ్రామం ఆదివాసీ గిరిజనులతో ప్రధానమంత్రి ముచ్చటిస్తారు. ఈ కార్యక్రమంలో 96 జిల్లాలు పాల్గొననున్నాయి. భారత ప్రధాని ఆరు జిల్లాల ఆదివాసీలతో మాత్రమే సంభాషిస్తారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆదివాసి గిరిజనుతో మాట్లాడి ప్రధాన మంత్రి తెలుసుకుంటారు. సభా ప్రాంగణంలో పిఎం ఆవాస్‌యోజన, ఆయుష్మాన్ భారత్ కార్డులు నమోదు, పిఎం ఉజ్వల్ ఉచిత గ్యాస్, ఆధార్ కార్డుల నమోదు, జల్ జీవన్ మిషన్‌లో ఇంటింటికి కుళాయిలు, పివిటిజి గ్రామాల్లో రహదారులు నిర్మాణం తదితర అంశాలపై ప్రధాన మంత్రి పివిటిజి గిరిజనులతో మాట్లాడి తెలుసుకుంటారు. ఈ మేరకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారివి అభిషేక్ ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించి, అధికారులుకు పలు సూచనలు చేసారు.

# మహిళా కార్యకర్తలకు చీరలు పంపిణీ



జగదాంబ, జనవరి 13, ప్రభాతవార్త

కులమతాలకు అతీతంగా సామరస్యంతో పండుగలను నిర్వహిస్తున్న విల్లూరు చిన్నల్లి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు, టిడిపి విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33వ వార్డుక్లస్టర్ ఇన్‌చార్జి టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు విల్లూరి తిరుమలదేవి దంపతుల ఆధ్వర్యంలో సాయిబాబా వీధిలో ఉన్న33వ వార్డు తెలుగు దేశంపార్టీ కార్యాలయం బయట సంక్రాంతి వేడుక ఘనంగా జరిగాయి. విల్లూరి దంపతులు మహిళల కోసం ఏర్పాటు చేసిన చీరలను, స్వీట్‌బాక్సులు, పసుపు,కుంకమ, గాజులు, సంక్రాంతి కానుకగా అందచేసారు. అనంతరం స్థానిక ప్రజలకు చక్రవర్తి దంపతుల అందిస్తున్న సేవలను కొనియాడారు. అనేక సంవత్సరాలుగా తన ట్రస్టుద్వారాప్రజలకు రంతర సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెల్లడించారు. సింగంపల్లి మాధవి, పొట్నూరు, గందాసత్య, లంకా కనకదుర్గ నిడదవోలు నాగమణి, హెచ్ వెన్నెల, జి.రాణి, నిర్మల, పెంటకోట పరమేశ్వరి, ఎండ సత్య, కోరుబిల్లి పద్మ, అరుణా పాల్గొన్నారు.

# అప్పన్న ఆలయంలో ఉత్సవాలు నిర్వహణ ప్రశంసనీయం



### స్వామి, అమ్మవార్ల అలంకరణలు అపురూపం క్యాలెండర్ ఆవిష్కరణలో విశాఖ శారదా పీఠాధిపతులు

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నృసింహా స్వామి ఆల యంలో పలు ఉత్సవాలు నిర్వహణ అత్యంత అపు రూపమని విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర, స్వాత్మా నందేంద్ర సరస్వతి స్వాములు కొనియాడరు. అందుకు ఇటీవల జరిగిన ముక్కోటి ఏకాదశి ప్రగల్ పత్, రాపత్ ఉత్స వాలు విజయవంతం కావడం ప్రధాన కారణం అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు సింహాద్రి నాధుడు అలంకరణలతో ప్రత్యేకంగా రూపొందించిన 2024క్యాలెండర్‌ను శనివారం శారదాపీఠాధిపతులు ఆవిష్కరించారు. స్వరూపానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ సింహాద్రినాధుడు అలంకరణలు క్యాలెండర్ రూపంలో ప్రచురించి వాటిని భక్తులకు అధ్యాత్మికభక్తి భావం పెరుగుతుందని సింహగిరిపై జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలు తెలుసు కోవడముతో పాటు భక్తులకు మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేయాలని గంట్ల శ్రీనుబాబు స్వామీజీలు సూచించారు. స్వామి అమ్మవార్లకు ధనుర్మాసంలో నిర్వహిస్తున్న అలంకరణలు అపురూపంగా ఉన్నాయని కోనియాడారు.

# ఎఎల్‌పురం 12వార్డులో చేతిబోరు మరమత్తు

గొలుగొండ జనవరి 13, ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ ఎఎల్ పురం 12వార్డులో తాగునీరు సమస్యకు మందుస్తుగా మంచినీటి బోరు మరామత్తు పనులను సర్పంచ్ లోచుల సుజాత పరిశీలించారు. బోరు మరామత్తు స్వీయ పర్యవేక్షణలో పూర్తి చేయించి తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు. అలాగే ప్రాధనంగా పంచాయితీకి మంచినీరు అందించే లింగంపేట మంచినీటి పధకం నుండి నీటి సరఫరాలో తలెత్తుతున్న సమస్యలనుండి గ్రామంలో ఏటువంటి ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకుంటున్నామని మేజర్ పంచాయితీ కావడంలో నీటి సమస్యవల్ల ప్రజలు ఇబ్బంది పడకుంగా బోర్లు ఏప్పటికప్పుడు పరిశీలించి మరాత్తులు పూర్తి చేసి వినియెగంతోకి తీసుకోస్తున్నామని తెలిపారు.పంచాయితీలో ఏటువంటి ఇబ్బందులు కల్గకుం డా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరామత్తు పనులు సచివాలయం సిబ్బందితో పాటు మండల పరిషత్ నుండి వచ్చిన సిబ్బందిలో బోర్లు రిపేరు జరుగుతున్నాయన్నారు. ఎంపిటీసి బుల్లిప్రసాధ్,వార్డుమెంబర్లు వరలక్ష్మీ, రామతల్లి,వార్డు వాలంటీర్లు పాల్గోన్నారు.

# గూగుల్ సపోర్ట్‌తో టాలెంట్‌స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రామ్

### విద్యార్థులకు పూర్తి స్కాలర్‌షిప్, రివార్డింగ్ క్యాష్ స్కాలర్‌షిప్ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ ట్రాన్స్‌ఫర్యేషనల్ డీప్‌టెక్ ప్రోగ్రామ్‌లను అందించడంలో మార్కెట్ లీడర టాలెంట్‌స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రామ్‌లోని ఆరో ఎడిషన్‌ను ప్రారంభించింది.దేశవ్యాప్తంగా వివిధ సామాజిక ఆర్థిక నేపధ్యాలుగల మొదటి సంవత్సరం చదువు తున్న మహిళా ఇంజనీ రింగ్ విద్యార్థులకు 200సీట్లను అందిస్తోంది. ఈ ప్రోగ్రామ్ లో చేరే వంద శాతం స్కాలర్‌షిప్ సదుపాయం కూడా ఉంది ఈ ప్రోగ్రామ్ కింద ఇంజనీరింగ్ చేస్తు_న్న వారికి లింగ బేధం లేకుండా ప్రోత్సహిస్తోంది. ఈ ఆర్థిక సహాయం ఔత్సహిక అర్హులైన మహిళా ఇంజనీర్లకు ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్‌కి ఎంపికైన విద్యార్థులు గూగుల్ ఇంజనీర్‌లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ లు నెట్ వర్కింగ్ ఈవెంట్‌లకు యాక్సెస్ పొందుతారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కోణాలలో మహిళలను శక్తివంత చేయబడింది. గూగుల్ వీపీ, జీఎం శివవెంకటరామన్ మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు ప్రాతినిధ్య సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ముఖ్యమైనదన్నారు. ఎందుకంటే ప్రజలు తమ అనుభవాలు ఆవిష్కర ణలు పురోగతి ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతున్నారని తెలిపారు. ఈ ప్రోగ్రామ్ గురించి మరింత సమాచారంవుయ్.టాలెంట్‌స్ప్రింట్.కమ్ కంపెనీ లెర్నర్ ఎంగేజ్‌మెంట్ రేట్లు అధిక కస్టమర్ డిలైట్ స్కోర్‌లు దీనిని పరిశ్రమలో ప్రముఖంగా నిలిపాయి మరింత సమాచారం కోసం టాలెంట్‌స్ప్రింట్.కమ్ సందర్శించాలని కోరారు.

# శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ ఈవో శిరీషకు సన్మానం

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త



బురుజుపేట లోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె శిరిషను స్థానిక శ్రీకనకమహాలక్ష్మి చిల్లర వర్తకుల సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించారు. డిసెంబర్ 13నుంచి జనవరి 11వరకు జరిగిన శ్రీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు విజయ వంతం కావడం వెనుక శిరీష ఎంతగానో శ్రమించారని సంఘం అధ్యక్షులు ఎస్ కస్తూరి అన్నారు. భక్తులకు మెరుగైన సదుపాయాలతో పాటు తగు సమయంలో అమ్మవారి దర్శనం అయ్యేలా చక్కగా ఏర్పాటు చేశారని తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం తాము ప్రత్యక్షంగా గమనించామని ఈనేపధ్యంలోనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శిరీషను సన్మానించినట్లు తెలిపారు. అందరి సహకారంతోనే ఉత్సవాలను విజయవంతం చేయగలిగామని ఈవో కె శిరీష అన్నారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి ఇ లక్ష్మి ఇతర సభ్యులు కనకమహాలక్ష్మి మాత, వెంకటరత్నం, తులసీరత్నం, శ్రీను, గోవిందు సంజీవి ఆలయ ఏఈఓ కె తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

# 18వరకు అమెజాన్ డాట్ ఇన్‌లో గ్రేట్ రిపబ్లిక్ డే సేల్

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

ఆమెజాన్ డాట్ ఇన్‌లో ప్రారంభమైన రిపబ్లిక్ డే సేల్ జనవరి 18వరకు అమేజాన్ ఇండియా ప్రకటించింది. ప్రైమ్ మెంబర్‌లకు జనవరి 13వ తేదీ ఉదయం నుంచి ముందుగా యాక్సెస్ లభిస్తుంది.స్మార్ట్ ఫోన్‌లు వినియోగదారు ఎలక్ట్రానిక్స్ , కిరాణా ఫ్యాషన్ బ్యూటీ అవసరాలు హోమ్ కిచెన్ పెద్ద ఉపకరణాలు వంటి శ్రేణుల్లో కళాకారులు నేత కార్మికులు మహిళా వ్యాపారవేత్తలు స్టార్టప్‌లు, బ్రాండ్ లు మరియు టీవీలు, మరిన్నింటిని స్థానిక పొరుగు దుకాణాలతో సహా విక్రేతలు అందించే మిలియన్ల కొద్దీ ఉత్పత్తుల నుంచి కస్టమర్‌లు షాపింగ్ చేయవచ్చు పండుగ వేడుకల్లో భాగంగా ఆమెజాన్ డాట్ ఇన్‌లో రెడ్మీ నోట్ 13 5జి సహా మద్దతుతో గ్రేట్ రిపబ్లిక్ సేల్ ప్రకటించింది. ఇంటెల్ ల్యాప్‌టాప్‌లు, క్యాడ్‌బరీస్, లాక్మే, లోరియల్, ప్యాంపర్స్‌డోవ్ వాసెలిన్ గార్నియర్ మేబిలైన్, సంగ్సుండి టెలివిజన్‌లు పెద్ద ఉపకరణాలు వంటిబ్రాండ్‌ల నుంచి ఎల్టీ నుంచి పెద్ద ఉపకరణాలు నుంచి గొప్ప విలువైన ఆఫర్‌ల కోసం ఎదురుచూడవచ్చు.



# గీతం ప్రొఫెసర్‌కు ఐయుసిఇఇ అవార్డు

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి వి ఆర్ శర్మ ప్రతిష్టాత్మక ఇండో యూనివర్సల్ కొలాబరేషన ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ సంస్థ అవార్డును అందుకున్నారు. భోదన బోధనేతర సిబ్బందిలో నైపుణ్యాలను పెంచడానికి నిరంతరం శిక్షనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు గాను లీడర్షిప్ ఆఫ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ అవార్డును ఇటీవల కర్ణటకలోని హుబ్లీ లో జరిగిన ఐయుసిఇఇ అంతర్జాతీయసమావేశాలలో ప్రొఫెసర్ శర్మకు అందజేశారు. ఈ అవార్డు తనపై మరింత భాధ్యతలను పెంచిందని సరికొత్త కార్యక్రమాల ద్వారా అధ్యాపకులలో నైపుణ్యాలను పెంచడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్.రమణ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.99086 11188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీత(లు):** మెస్సర్స్ అస్త్ర ఇంట్రాక్టివ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, **రిజిస్టర్డ్ చిరునామా:** ఫ్లాట్ నెం.201, శ్రీనివాస టవర్స్, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003, **కమ్యూనికేషన్ చిరునామా:** మూడవ అంతస్థు, 16-11/20/7/హెచ్/2ఎ, వైష్ణవి కాంప్లెక్స్, డామినోస్ పిజ్జా పైన, మూసరమ్‌బాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, సలీం నగర్, మలక్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500036. **హామీదారులు: 1) శ్రీ అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: రామదాసు (మేనేజింగ్ డైరెక్టర్ మరియు పర్సనల్ హామీదారు/తనఖాదారు)**, ఫ్లాట్ నెం.201, శ్రీనివాస టవర్స్, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003. **2) శ్రీ లగుడు శ్రీను (డైరెక్టర్ మరియు పర్సనల్ హామీదారు)**, ఫిజిక్స్ టీచర్, కేరాఫ్: సెంట్ జోసఫ్ హైస్కూల్, అరకు ఆర్‌యస్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531151. **3) శ్రీ అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున స్వామి,** తండ్రి: రామదాసు **(పర్సనల్ హామీదారు / తనఖాదారు)**, డి.నెం.9-2-12/2, వెస్త వారి అగ్రహారం, వెంకటేశ్వర గుడి దగ్గర, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533201. **4) శ్రీ కిస్టపతి విక్రమ్ రెడ్డి (పర్సనల్ హామీదారు),** డి.నెం.2-41/ఎ, రెడ్డి కాలనీ, అప్పిరెడ్డిపల్లి, దేవరుప్పల మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ-506303. **డిమాండ్ నోటీసు తేది: 18-04-2022**

**బకాయి మొత్తం: తేది.28-02-2022** నాటికి **రూ.2,05,71,753.36 పై. + తేది.01-03-2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో మినహాయించబడును).

**షెడ్యూల్ ఆస్తుల వివరములు :**

**1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2061/2009, తేది.13.05.2009 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్), 2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2062/2009, తేది.13.05.2009 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్), 3) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6233/2012, తేది.16.10.2012 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్). 4) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.8066/2019, తేది.21.12.2019 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్), 5) రిజిస్టర్డ్ మెమరాండమ్ ఆఫ్ డిపాజిట్ టైటిల్ డీడ్స్ నెం.3600/2020, తేది:27-07-2020 అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్), 6) రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం.3300/2007 (తేది:23-07-2007) యస్ఆర్ఓ అమలాపురం ప్రకారం (ఒరిజినల్).**

**ఐటమ్ నెం-ఎ:** తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని పడమరవైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున వెంకట స్వామి, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** చప్పిడి సత్యనారాయణ మూర్తి గారి భూమి-72', **దక్షిణం:** 20 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-19'6", **పడమర:** అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం పైన తెలిపిన సేల్ డీడ్ నెం.8066/2019 లోనిది-77', **ఉత్తరం:** శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి-21'.6".

**ఐటమ్ నెం-బి:** తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని తూర్పు వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున వెంకట స్వామి, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం పైన తెలిపినది-77', **దక్షిణం:** 20 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-19', **పడమర:** అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు గారి స్థలం-83', **ఉత్తరం:** శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి-19'.6".

**రిజర్వు ధర : రూ.34,50,000/- ధరావత్తు : రూ.3,45,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-**

**ఆస్తి నెం-2: 1) రిజిస్టర్డ్ పార్టీషియన్ డీడ్ నెం.3300/2007, తేది.23.07.2007 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్):**

**ఐటమ్ నెం-ఎ:** తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని తూర్పు వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** అబ్బిరెడ్డి రవి గారి స్థలం, **దక్షిణం:** పితాని అప్పన్న గారి స్థలం, **పడమర:** అబ్బిరెడ్డి రామదాసు గారి స్థలం, **ఉత్తరం:** 20 అ॥ల వెడల్పు ఉమ్మడిదారి.

**ఐటమ్ నెం-బి:** తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని పడమర వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం, **దక్షిణం:** 20 అ॥ల వెడల్పు ఉమ్మడిదారి, **పడమర:** అబ్బిరెడ్డి యేసుబాబు గారి స్థలం, **ఉత్తరం:** శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి.

**రిజర్వు ధర : రూ.34,50,000/- ధరావత్తు : రూ.3,45,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-**

**ఇ-వేలం తేదీ : 20-02-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:16-01-2024 నుండి 19-02-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.

**2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**

*గమనిక :* ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

**తేది: 12-01-2024, ప్రదేశం: విశాఖపట్నం** సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మెగా రక్తదాన శిబిరం గోడపత్రిక ఆవిష్కరణ



గాజువాక, జనవరి 13,ప్రభాతవార్త

గాజువాక పాతకర్ణవానిపాలెం బీజేపి కార్యాలయంలో రాఘవరెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం గోడపత్రికను శనివారం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ జనవరి ఇరవై ఎనిమిదిన వుడా కోలనీ డబుల్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా రాఘవ రెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తధాన శిబిరంలో ఐదు వందల మంది యువకులు పాల్గొంటారని అన్నారు. రక్తదానం చేసి మరొకరికి ప్రాణ దానం చేయండని పిలుపు నిచ్చారు. రాఘవరెడ్డి హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ ద్వారంపూడి సూర్యనారా యణ రెడ్డి, కర్రీ నారాయణరెడ్డి, తమలంపూడి వీర రాఘవరెడ్డి, తమలంపూడి సత్యనారాయణ, వి.విజయ్ కుమార్, ఎస్ కే నాగూర్, శరత్, రమేష్, మధు, సంతోష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరని కలిసిన
## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దంపతులు



పాడేరు,జనవరి13,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖ పీడిక రాజన్న దొరని సాలూరులోని ఆయన స్వగృహం వద్ద పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నర్సింగరావు దంపతులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. ముఖ్యంగా అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి చొరవచూపాలని ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి కోరారు.

## గంజాయితో పట్టుబడ్డ నిందితులు



పాడేరు,జనవరి13,ప్రభాతవార్త

శుక్రవారం రాత్రి పెదబయలు పోలీస్ స్టేషన్ సిబ్బంది చేసిన తనిఖీల్లో పాత రూడకోట జంక్షన్ వద్ద ఒక బొలెరోలో ఆరు లక్షలు విలువచేసే 200 కేజీల గంజాయితో పాటు ఇద్దరు బీహార్ వ్యక్తులను ఒక మల్కానిగిరి ఒరిస్సా వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా వేరొక గంజాయి ముఠా అయినా ఒరిస్సా రాష్ట్రం జైపూర్కు చెందిన ముగ్గురు వ్యక్తులు మరియు ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయతీ కాంద్రంగివలస గ్రామానికి చెందిన మఠం రాజేంద్రప్రసాద్, ప్రసాద్ అను నలుగురు వ్యక్తులను రెండు బైకులతో పాటుగా ఒక కారులో మొత్తం రూ.18లక్షల 90 వేలు విలువ గల 630 కేజీల గంజాయితో నిందితులను పట్టుకున్నారు. ఈ దినం వారిని రిమాండ్ నిమిత్తం పోలీస్ స్టేషన్ నుంచి కోర్టుకు తరలించారు. ఈ దాడిలో జి.మాడుగుల సి.ఐ.రమేష్, పెదబయలు ఎస్ఐ మనోజ్కుమార్, పెదబయలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి అరకు పార్లమెంట్ సమన్వయకర్త భాగ్యలక్ష్మికి శుభాభినందనలు



పాడేరు,జనవరి13,ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ సమన్వయకర్తగా నూతనంగా నియమితులైన పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి ఆ పార్టీ అరకు మండల నాయకుల బృందం శుభాభినందనలు తెలిపింది. అరకు గెస్ట్ హౌస్లో భాగ్యలక్ష్మినీ మర్యాదపూర్వకంగా కలిసి పసుపుగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భాగ్యలక్ష్మికి శుభాభినందనలు తెలియజేసిన వారిలో వంతల రమణమ్మ మాట్లాడుతూ అరకు నియోజకవర్గం నుంచి మీకు అత్యధిక మెజారిటితో గెలిపించు కుంటామంటూ కార్యకర్తలు నినాదాలు చేస్తూ భాగ్యలక్ష్మికి అరకు నియోజకవర్గ నాయకులు జై జగన్ అన్న జై భాగ్యలక్ష్మి అన్న నినాదాలతో హెూరెత్తించారు. ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్బ నరసింగరావు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎంపీపీలు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలు సాధించాలంటే పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదవాలి



పాడేరు,జనవరి13,ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత గ్రూప్2 స్టడీ మెటీరియల్ పంపిణీలో చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడి కొండలరావు మాట్లాడుతూ గ్రూప్–2 అభ్యర్థులు ప్రణాళిక బద్ధంగా పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు అన్నారు. ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రూపు 2 ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు గిరిజన సంక్షేమ స్కూల్ (జెనరల్ వన్) పాఠశాలలో నిర్వహించారు. ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ అధ్యక్షత గ్రూప్ 2 పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ డి.డి ఐ.కొండల రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రూప్–2 అభ్యర్థులను ఉద్దేశించి ఐ.కొండలరావు మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతం నుండి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ ఉద్యోగులుగా మీ సేవ ఆదివాసీ ప్రాంతంకు చాలా అవసరం అని అన్నారు. గిరిజన సంఘం నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమానికి అభినందనలు తెలిపారు. సామాజిక సేవ కార్యక్రమానికి సంఘాలు, సంస్థలు ఆదివాసీ మేధావులు ముందుకి రావాలని, పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ఉద్యోగం, ఉపాధి చాలా కీలకం కానుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ గ్రూప్ 2 ఉద్యోగానికి వందలాది మంది ఆదివాసీ యువత దరఖాస్తు చేసుకున్నారని ఏజెన్సీ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి,ఉద్యోగం లేక అసాంఘిక కార్యకలాపాలకు బానిసత్వమవ్వ కావడం తో జీవితాలు నాశనం కానుందని అన్నారు. గ్రూప్ 2 పరిక్ష మెటీరియల్ ను పోటీ పరీక్ష నిపుణులు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ రావు రూపొందించారని తెలిపారు. ఆదివాసీ యువత ఉద్యోగ ఉపాధి కోసం ప్రభుత్వాన్ని కోరాలని, గిరిజన ప్రాంతాల్లో చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, యుటిఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు చీకటి నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కంబిడి నీలకంఠం, సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి శెట్టి నాగరాజు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో గ్రూపు 2 అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమం చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆదివాసి హక్కుల చట్టాలు ఆదివాసి జీవన విధానం సంస్కృతి కాపాడడం కోసం పనిచేస్తుందని పాడేరు ఐటిడిఎ పరిధిలో ఆర్థికపరంగా ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పాడేరు ఐటిడిఎ పరిధిలో ఖాళీగా ఉన్న ఆదివాసి స్పెషల్ డీఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులు తక్షణమే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల, పాడేరు, హుకుంపేట మండలం ఆదివాసీ గ్రూప్ 2 అభ్యర్థులు సుమారు 300 వందల మంది పాల్గొన్నారు. ఎస్.ఎఫ్.ఐ నాయకులు సింహాద్రి చిన్నయ్య, నరేష్, ముత్యాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## డి.టి.ఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేయండి



పాడేరు, జనవరి13, ప్రభాతవార్త

ఫిబ్రవరి 10,11వ తేదీలలో విశాఖ వేదికగా డీటీఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేయాలని ఎ.ఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.రామకృష్ణ పిలుపు ఇచ్చారు. డిటిఎఫ్ ఏర్పడి 25సం.లు పూర్తి అయిన సందర్భంగా ఉపాధ్యాయులకు సమాజంలో మెరుగైన గుర్తింపు కొరకు, కామన్ స్కూల్ బోధనలో మాతృభాషా మాధ్యమం కొరకు శాస్త్రీయ, విద్యా విధానం కోసం కృషి చేస్తుందన్నారు. డిటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమంలో విద్యారంగంలో వివిధ విధాన పరమైన ఉపాధ్యాయుల సర్వీసు సమస్యలపై కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఆర్. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రామకృష్ణ, విశాఖ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శి ఎం.దేవుడు, బి.మునిస్వామి, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, డిటి.ఎఫ్. విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ధర్మేంద్ర, జిల్లా నాయకులు ప్రసాదరావు, జోనల్ కన్వీనర్ జె.సింహాచలం, రాష్ట్ర కౌన్సిలర్ పి.తిరుపతిరావు, రమణ పాల్గొన్నారు.

## ఆ చెట్టుకు 14 గులాబీలు



నక్కపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

పిట్ట కొంచెం... కూత ఘనం అన్న చందంగా ఈ గులాబీ చెట్టు భూమిలోకి కాకుండా ఉన్న చెట్టు చూస్తే 14 గులాబీలతో చూడడానికి ఎంతగా కనిపిస్తుంది. ఈ గులాబీ చెట్టు ప్రభాతవార్త కంట పడింది. మండలంలోని వేంపాడు కు చెందిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి భాస్కర రాజు ఇంటి పెరట్లో దర్శనమిచ్చింది. ఈ గులాబీ చెట్టుని చూసి అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## మేము అనకొండలాంటి వాళ్ళం : జగన్ ప్రభుత్వాన్ని మింగేస్తాం



వి.ఆర్.పురం,జనవరి13, ప్రభాతవార్త

మేము అనకొండలాంటివాళ్ళం జగన్ని, జగన్ ప్రభుత్వాన్ని మింగేస్తామంటు అంగన్వాడీలు వినూత్నరీతిలో హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గత 33.రోజులుగా సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన సమ్మె చేస్తున్న అంగన్వాడీలు శనివారం అనకొండ రూపంలో వినూత్నంగా నిరసన తెలిపారు. అనకొండ వేషధారణ చేసి, జగన్ చిత్రపటాన్ని మింగేసే విధంగా నిరసన ప్రదర్శన చేశారు. అంగన్వాడీల నిరసన ప్రదర్శన చూపరులను ఇట్టే ఆకట్టుకుంది. అనంతరం అంగన్వాడీలు తమ దీక్షకు మద్దతుగా సంతకాల సేకరణ చేశారు. వారు నిర్వహించిన సంతకాల సేకరణకు సైతం ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికైనా పునారాలోచించి, ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేని పక్షంలో అంగన్వాడీల ఆగ్రహాన్ని చవి చూడక తప్పదన్నారు. కార్యక్రమంలో అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు సున్నం రంగమ్మ, మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరి, సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్ సుబ్బారావు, సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, ఆ పార్టీ మండల నాయకులు పంకు సత్తిబాబు, కమ్మచిచ్చు సత్యనారాయణ, నాల్లారపు ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సత్య కళాశాల విద్యార్థి పల్లవికి వెయిట్ లిఫ్టింగ్‌లో రజిత, కాంస్య పతకాలు



మాధవధార, జనవరి 13, ప్రభాతవార్త

స్థానిక తోట పాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎస్.పల్లవి ఐడబ్ల్యుఎల్ఎఫ్ జాతీయ సీనియర్, జూనియర్ విభాగాలలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని 64కేజీల విభాగంలో ఒక రజిత పతకం, ఒక కాంస్య పతకం సాధించింది. ఈ పోటీలు డిసెంబర్ 28వ తారీఖు 2023 నుంచి జనవరి 7వ తారీఖు 2024 వరకు రాజీవ్ గాంధీ యూనివర్శిటీ, రోనో హిల్స్, దాయ్ముఖ్, అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్య వేణి వెయిట్ లిఫ్టింగ్ కోచ్ చల్లా రాము, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు. విజేతలకు నగదు బహుమతిని కూడా అందజేశారు.

## ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు



మాధవధార, జనవరి 13, ప్రభాతవార్త

విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ ఏ.రవిశంకర్, ట్రాఫిక్ ఏడీసీపీ జి.శ్రీనివాసరావు ఆదేశాల ప్రకారం బిఆర్టీఎస్ రోడ్డులో ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి బిఆర్టిఎస్ రోడ్డు జ్ఞానాపురం నుంచి ఎన్ఏడి బ్రిడ్జి వరకు బస్సులను, ఎమర్జెన్సీ సర్వీస్లైన అంబులెన్స్ లాంటి సర్వీసులు మాత్రమే మధ్య రోడ్డులో ప్రయాణించాలని మిగిలిన 2 వీలర్స్, ఆటోలు, కార్లు అన్ని వాహనాలు కూడా బీఆర్టీఎస్ రోడ్డుకి ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్ల ద్వారా మాత్రమే ప్రయాణం చేయాలని దానికి సంబంధించిన నిబంధనలను తెలియజేస్తూ నో ఎంట్రీ బోర్డులను బిఆర్టీఎస్ రోడ్డు అన్ని జంక్షన్లలో ఏర్పాటు చేయడం జరిగింది. దీని ప్రకారం బీఆర్టీఎస్ మధ్య రోడ్డులో టూ వీలర్స్, ఆటోలు, కార్లు లాంటి వాహనాలు ప్రయాణించకూడదు. ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డులలో మాత్రమే సదరు వాహనాలు ప్రయాణం చేయాలి. బస్సులు, అంబులెన్స్ లాంటి ఎమర్జెన్సీ సర్వీసెస్ మాత్రమే బిఆర్టిస్ మధ్య రోడ్డు ద్వారా అనుమతించబడు తుందని, రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా ఈ చర్యలు చేపట్టడం జరిగిందని దీనిని ప్రజలందరూ తప్పకుండా పాటించి ప్రమాదాల గురికాకుండా ఉండాలని విశాఖపట్నం జోన్–2 ట్రాఫిక్ ఏసీపీ జి.రాజీవ్ కుమార్ తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన సదరు బోర్డులను సిఐ మళ్ల అప్పారావు, జోన్ టు ట్రాఫిక్ ఏసిపి రాజీవ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దీనికి సంబంధించిన కేసులు నమోదు చేయడం ప్రారంభించామని తెలిపారు.

### పుణ్యకోటిపై పురుషోత్తముడు
## ఉపమాకలో నేత్ర పర్వంగా శ్రీవారి తిరువీధి సేవ



నక్కపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో శనివారం శ్రీవారి తిరువీధి సేవ కన్నుల పండువగా జరిగింది. పుణ్య కోటి వాహనంపై ఉభయదేవేర్లతో కూడిన స్వామి వారిని, రాజాధిరాజ వాహనంపై గోదాదేవి అమ్మ వారిని పుష్పమాలలు, పట్టుపీతాంబరాలతో అలంకరించి మాఢవీధుల్లో ఊరేగించారు. అంతకుముందు ఆల యానికి అనుకొని ఉన్న స్వామివారి పుష్ప తోటలో గోదాదేవి అమ్మవారిని తీసుకువెళ్లి నీరాటోత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు నందూరి రాజ గోపాలాచార్యులు, ప్రత్యేక పూజలు చేసే ధూప, దీప, నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. తిరుప్పావై పాశుర విన్నపం చేసి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, మహేష్, గురుకులం రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎంవి రామకృష్ణ, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, సుంకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య రాముల పూజా కార్యక్రమం...



నక్కపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో శనివారం మధ్యాహ్నం అయోధ్య రాముల వారి అక్షతలు ఊరేగింపు కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగింది. ముందుగా ఉపమాక వెంకన్న ఆలయంలో అక్షతలతో ఉన్న కలశాలకు అర్చకులు ప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యులు పూజలు చేసి హారతులిచ్చారు. అనంతరం గురు భవానీ దవరసింగి రాంబాబు నేతృత్వంలో మంగళ వాయిద్యాలు, భక్తుల రామనామ స్మరణతో మాడవీధులలో అక్షతల ఊరేగింపు ఘనంగా జరిగింది. అనంతరం పలువురు భక్తులకు గురుభవానీ రాంబాబు అయోధ్య నుంచి వచ్చిన అక్షితులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జనవరి 22న అయోధ్య రామ మందిరం ప్రారంభం సందర్భంగా ఆరోజు రాత్రి ప్రతి ఇంటా దీపాలను వెలిగించాలన్నారు. కార్యక్రమంలో శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, డాక్టర్ మాధవి, మహేష్, గురుకులం రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎంవీ.రామకృష్ణ, శరత్, సుంకర శ్రీను, తాతాజీ, భరద్వాజ్, శ్రీవత్స, అనంత తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న దర్శించుకున్న రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారామారావు....





నక్కపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామిని రీజినల్ డైరెక్టర్ రాష్ట్ర గణాంక శాఖ పరిశీలనాధికారి సీతారామారావు కుటుంబ సమేతంగా ఉప్మాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చి ఆయనకు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు అనంతరం గోత్రనామాలతో పూజ కార్యక్రమం నిర్వహించి వెంకటేశ్వర స్వామి విశిష్టతను జరిగే సేవలు స్వామివారి వెలసిన ఘట్టాలు వివరించారు. సీతారామారావు దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో మండల పరిషత్ దెందుకూరి సీతారామరాజులతో పాటు ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆచార్యులు వారికి అందజేసి ఆశీర్వచనం అనంతరం ప్రసాదం అందజేశారు. వారితో పాటు దర్శించుకున్న వారిలో వైకాపా జిల్లా విద్యార్థి విభాగపు కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ సభ్యులు కోల్నాటి బుజ్జి, అల్లాడ కొండబాబు తదితరులు ఉన్నారు.

## నాతవరంలో మన ఊరు.. మన ఆట కార్యక్రమం
### మహిళలకు, యువతులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు



నర్సీపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాతవరంలో శనివారం మన ఊరు.. మన ఆట కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మహిళలు, యువతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం గెలుపొందిన వారికి జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన వీర మహిళల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా రంగ వల్లులు, పిండి వంటల పోటీలు నిర్వహిస్తుందన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల నాయకులు బద్రి, చినరాజు, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, ఠాగూర్, వాసం వెంకటేష్, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ పాల్గొన్నారు.

## ఆ.. రహదారిలో వెళ్లాలంటే నరకమే... గగ్గోలు పెడుతున్న జగనన్న కాలనీవాసులు...



నక్కపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

పేరు గొప్ప ...ఊరు దిబ్బ... అన్న చందంగా మండలంలోని నక్కపల్లి జగనన్న కాలనీ రెండోది పరిస్థితి ఇలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచనతో జగనన్న కాలనీ పేరు మీద ఇళ్ల స్థలాలు లేని చోట స్థలం విక్రయించి ఇండ్ల కాలనీ మంజూరు చేశారు. ఊరికి శివారు ప్రాంతాల్లో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించారు. అయితే స్థలం వచ్చిందని ఆశతో ఇల్లు కట్టుకోవాలని తపనతో రహదారులు ఉన్నాయా.. కాలువలు ఉన్నాయా... అనేది చూడకుండా ముందుగా ఎక్కడ ఇల్లు కట్టుకోకపోతే స్థలం పోతుందనే భయంతో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన సొమ్ముతోపాటు మరికొంత సొమ్ము వేసుకొని ఇల్లు కట్టుకున్నారు. ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం త్రాగునీటి అవకాశాలు కల్పించినప్పటికీ ఆ కాలనీలకు వెళ్లేందుకు మాత్రం సక్రమమైన రోడ్డు మార్గాలు మాత్రం లేవు ఇది ఒక భాగం అయితే కూలి నాలి చేసుకుని బ్రతికే వాళ్ళు రాత్రి సమయాల్లో ఊరు శివారులో ఉన్న కాలనీలకు వెళ్లేందుకు సక్రమమైన రహదారి మార్గాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. నక్కపల్లి స్మశానం రహదారిలో నిర్మించిన కాలనీకి సరైన రహదారి లేక రాళ్ల పేరుకుపోయిన రహదారిలో ప్రయాణం చేసేందుకు ఆ కాలనీవాసులు నరకం చూస్తున్నారు. వాహనాల మీద వెళ్లాలంటే ఎక్కడ బండి పక్కకు జారి ఎటువంటి ప్రమాదం వస్తాదనే భయంతో ఆందోళన చెందుతున్నారు ఇక గర్భిణులు అంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారు సక్రమంగా లేకపోయినా విషయమై మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ పలుమార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి స్పందన ద్వారా విన్నవించుకున్న పరిస్థితులు ఉన్నాయి. ఒకానొక పరిస్థితిలో కాలనీవాసులు కూడా స్పందనలో రహదారి మార్గం బాగోలేక ఇబ్బందులు పడుతున్నామంటూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటువంటి పరిస్థితుల మధ్య ఈ కాలనీవాసులు ఆందోళన చెందుతున్న పరిస్థితి ఒక నక్కపల్లి కాలనీ పరిస్థితి కాదు..! మండలంలోని న్యాయంపూడి చిన్నదొడ్డి గళ్ళు తో పాటు పలు గ్రామాల్లో రహదారి సక్రమంగా లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇదే కాకుండా ఆ రాళ్లతో పేరుకుపోయిన రహదారిలో మార్గంలో వెళ్లేందుకు వీధి దీపాలు లేక చీకట్లో సర్పాల బారిన పడి ఏ ప్రమాదం సంభవిస్తాదనే భయాందోళన గురవుతున్నారు. జిల్లా అధికారులు స్పందిస్తారో లేక వదిలేస్తారు వేచి చూడాల్సిందే.!

## శంకర్ ఫౌండేషన్‌లో సంక్రాంతి సంబరాలు



పీఎం పాలెం, జనవరి 13, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని నాయుడుతోటలో ప్రముఖ కమ్యూనిటీ ఐ కేర్ సర్వీస్ హాస్పిటల్ అయిన శంకర్ ఫౌండేషన్ ఈ రోజు సంక్రాంతి సంబరాలను ఎంతో ఉత్సాహంతో విశాలమైన పచ్చటి క్యాంపస్‌లో జరుపుకుంది. ఈసందర్భంగా గత వారం రోజులుగా శంకర్ ఫౌండేషన్ ఉద్యోగులకు క్రికెట్, బాడ్మింటన్, కబాడీ, తగ్గఫ్ వార్, మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, కే రాధాకృష్ణన్ జనరల్ మేనేజర్, డాక్టర్ టి రవీంద్ర, డాక్టర్ నాశ్రీన్, డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణ, డాక్టర్ చల్ల, కే బంగారాజు, డిజిఎం (పీఆర్), కే.వేణుగోపాల్, కనకరాజు, డాక్టర్లు, అధిక సంఖ్యలో సిబ్బంది, విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఈ సంక్రాంతి వేడుకలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆత్మకూరి కృష్ణకుమార్, కే.రాధాకృష్ణన్, సీనియర్ డాక్టర్లు బహుమతులు అందచేశారు. ఆత్మకూరి కృష్ణకుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి పురోభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న డాక్టర్లకు, ఉద్యోగులకు, విద్యార్థులకు అభినందనలు తెలియచేసారు. కే.రాధాకృష్ణన్ మాట్లాడుతూ అంధత్వ నివారణలో సమాజానికి శంకర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను వివరించారు. ఆసుపత్రి విస్తరణలో భాగంగా సంక్రాంతి తరువాత పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, రెండు అత్యాధునిక అల్ట్రా మోడరన్ ఆపరేషన్ థియేటర్స్‌ను, ఇతర కంటి వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు.

## అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు : సిఐ గఫూర్



యలమంచిలి, జనవరి 13, ప్రభాతవార్త

సంక్రాంతి సంబరాలు సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో పేకాటలు కోడిపందాలు గొర్రె పందాలు వంటివి నేర సంబంధిత ఆటలు ఆడే వారిపై కఠిన చర్యలు తప్పవని యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ హెచ్చరించారు. పండుగల పేరుతో ఇటువంటి సాంఘిక కార్యక్రమాలు చేపట్టిన చర్యలు తప్పవు అన్నారు. పండుగ సందర్భంగా సాంస్కృత సాంప్రదాయాలు ప్రతినిధించే ఆటలను ఆడుకుని సాంప్రదాయ బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఎలమంచిలి సర్కిల్ పరిధిలో గల ప్రజలందరికీ సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి కోడిపందాలు బల్లాటలు, జూదం వంటి నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఎవరైనా నిబంధనలు అక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా సొంత ఇంటికి వెళ్లే వారందరూ వారి విలువైన వస్తువులు బంగారు వస్తువులను వెండి వస్తువులను నగదును వారి వెంట తీసుకున్న ఇంటికి తాళం వేసి సందర్భాల్లో దగ్గర్లో గల పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి అశ్లీలత నృత్యాలు గానీ అసాంఘిక కార్యక్రమాలు గాని చేసినచో వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.

## అసాంఘిక జూద క్రీడల జోలికెళ్లొద్దు...
### సంక్రాంతి పండుగను కుటుంబాలతో జరుపుకోండి : ఎస్సై విభూషణరావు



నక్కపల్లి, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో కోడిపందాలు, పేకాట, బల్లాటలు ఇతర గాంబ్లింగ్‌లను ఎవరైనా నిర్వహించినా, పాల్గొన్నా సదరు నిర్వాహకులపై పాల్గొనే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై ఏ.విభూషణరావు స్థానిక తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పండుగను సాంప్రదాయాల మేళవింపు, పిండివంటలు కమ్మని రుచులతో కుటుంబ సమేతంగా జరుపుకోవాలనీ పేర్కొన్నారు. అసాంఘిక జూదక్రీడల జోలికి పోరాదన్నారు. అటువంటి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొని కేసులలో చిక్కుకోవద్దని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనీ, సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించమనీ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందనీ, సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందాలు, జూదం, బల్లాటలు డబ్బు పణంగా పెట్టి జూదం ఆడే వాళ్ళు సులభంగా డబ్బు సంపాదించవచ్చనే దురాశతో పందాలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. దీనివలన శాంతి భద్రత సమస్యలుతో పాటు వారి కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యే అవకాశం ఉందన్నారు. కావునా నగరంలో ఎక్కడ కోడిపందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు గ్రామాల పరిధిలో గతంలో వీటిని నిర్వహిస్తూ, ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండోవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, బల్లాటలు నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా మండలంలోని గ్రామాల్లో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా,అశ్లీల నృత్యాలు ప్రదర్శించిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి నేరాలకు పాల్పడటానికి వెనుకాడట్లేదన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచుట కొరకు అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులందరితో కలిసి సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూన్నాం. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు స్టేషను కు9440796105, నెంబర్కు తెలియజేయవలసినదిగా ఎస్సై విభూషణరావు పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించ గలుగుతామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిరో ప్రాక్టిక్ థెరపీ ద్వారా ఆరోగ్య పరిరక్షణ



గాజువాక, జనవరి 13,ప్రభాతవార్త

ఎటువంటి మందులను వాడకుండా చిరో ప్రాక్టిక్ థెరపీ ద్వారా నరాలను బలోపేతం చేయడమే ఆధునిక పద్ధతి అని ప్రముఖ బెల్జియం డాక్టర్ టామ్ అన్నారు. మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న ఆరోగ్యంలో వస్తున్న మార్పులు–చిరో ప్రాక్టిక్ థెరపీ ద్వారా ఆరోగ్య పరిరక్షణ థెరఫి అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శనివారంముగిసింది. ఈ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ చేతిని ఉపయోగిస్తూ వెన్నుముకకు చికిత్స చేయడమే చిరొ ప్రాక్టిక్ థెరపీ అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ థెరపీకి మంచి ఆదరణ లభిస్తోందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోను ఎక్కువగా ఉపయోగించడం వల్ల, వాహనాన్ని నడుపుతూ సెల్‌ఫోనులో మాట్లాడుతూ ఉండడం వల్ల, నిటారుగా కూర్చోకపోవడం వల్ల, విపరీతమైన పని ఒత్తిడి వల్ల నరాలు, కండరాల సమస్యలు వస్తున్నాయని, వీటివల్ల ఎంతో నొప్పిని, బాధను ప్రజలు అనుభవిస్తున్నారని, వీటిని పారద్రోలడానికి చిరో ప్రాక్టిక్ థెరపీని అమలు చేయాలని అన్నారు. సమావేశంలో చిరో ప్రాక్టిక్ థెరపీ గురించి జర్మనీకి చెందిన కైసర్, పారిస్ ఆస్ట్రియా కు చెందిన సఫీరా, స్పెయిన్‌కి చెందిన డాక్టర్ సారా ప్రసంగించారు. సమావేశంలో ఫాదర్ శరత్, ఫాదర్ కళ్యాణ్, సెయింట్ ఆన్స్ నార్తరన్ ప్రొవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ శాంద్రిన, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని 5రీజియన్‌లలో ...

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 5రీజియన్ లలో క్యాడర్ మీటింగ్‌లను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేయబోతున్నారు అని ఈనేపథ్యంలో శనివారం భీమిలి నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ సభ్యులందరినీ ఏకంచేసి వారిలో చైతన్యం నింపుతూ రాబోయే ఎన్నికల్లో 175/175సీట్లలో గెలిచేలా వారిని సంసిద్ధం చేయడమే ఈ సమావేశాల యొక్క ముఖ్యమైన లక్ష్యం అని అన్నారు. మొదటి సమావేశం జనవరి 25వ తేదీన విశాఖపట్నం, భీమిలిలో జరగనుంది ఈసమావేశంలో పెద్దఎత్తున పార్టీ క్యాడర్ హాజరయ్యేలా చూసుకొని మన పార్టీ బలాన్ని ప్రదర్శిస్తూ ఎన్నికల సీజన్ ను ప్రారంభించాలి అని పిలుపునిచ్చారు.

## సచివాలయం సిబ్బందికి, ఆర్పిలకు...

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

సింహాచలం ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం 89వ వార్డు 98వ వార్డు సింహాచలంలో సంక్రాంతి బహుమతిగా సచివాలయం సిబ్బందికి ఆర్పిలకు వాలంటీర్స్‌కు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు, వైఎస్ఆర్‌సీపీ నాయకులకు, పార్టీ కార్యకర్తలకు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంక్రాంతి పండుగ సందర్భంగా అందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని ముత్తంశెట్టి శ్రీనివాసరావు బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ యువజన విభాగం అధ్యక్షులు శివనందీష్‌బాబు, భీమిలి నియోజకవర్గం వైసీపీ నాయకులు శ్రావణ్‌కుమార్ పట్టు వస్త్రాలు అందజేశారు.

## నేడు భోగి పండుగ

మిగతా 11లో

పాటు చేసిన వ్రతానికి మెచ్చి శ్రీ విష్ణుమూర్తి స్వయంగా రంగనాధుడై భూలోకానికి వచ్చాడు. అందుకే భోగి రోజు తెల్లవారుజామునే నిద్ర లేచి ఇంటి ముందు ముత్యాల ముగ్గులు వేసి వాటి మధ్యలో గొబ్బెమ్మలు పెడతారు. శాస్త్రీయ కారణాల ప్రకారం సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రలు తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది. గజగజ వణికించే ఈ వాతావరణాన్ని తట్టుకునేందుకు చలి బాధలను తప్పించుకునేందుకు ,దక్షిణయానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు ,ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను ఆశిస్తూ భోగి మంటలను వేసస్తారు. ఈ మంటల్లో ఆవు పిడకలు, పాత చెక్క, పాత వస్తువులను వేస్తారు. మనలోని చెడును తగులబెట్టి మంచి పెంచుకోవడమే ఈ భోగి మంటల అంతరార్ధం.

## వైసీపీ ప్రభుత్వం జీవోలను భోగి మంటల్లో వేసిన టీడీపీ నేతలు

విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవోలను భోగి మంటల్లో వేసారు. ఈసందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈసందర్భంగా ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ భోగిమంటల్లో పనికిరాని వస్తువులను వేస్తారు 4ఏళ్ల 9నెలలుగా పనికిమాలిన ప్రభుత్వం వుంది. ఎందుకూ ఉపయోగంలేని వైసీపీ పాలనను ఆరిచ్చిన జీవోలను కాల్చి దగ్ధం చేశాము. మునిగిపోతున్న నావలాంటి పార్టీ వైసీపీ సురక్షితంగా బయటపడటానికి అనేక మంది వీడిపోతున్నారు. స్వపక్షంలో వున్న వారూ వైసీపీలో ఉక్కపోతకు గురవుతున్నారు. ఎమ్పీలకు కూడా జగన్ ను కలిసే అవకాశం ఇవ్వడంలేదు కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ జగన్ ను రెండు సార్లే కలిశామని స్వయంగా చెప్పారు అని అన్నారు.నా ఎసీ ్స నా బీసీలు అని దగ్గరయ్యే ప్రయత్నం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే అనంతపూర్, ఎమ్మెల్యేలో అసంతృప్తి మాట్లాడినవి చూశాము పెనమలూరు సీనియర్ ఎమ్మెల్యే కూడా ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారు. అంబటి రాముడు ఏదేదో ఊహించుకుని వైసీపీకి వెళ్లి ఏ స్కోరూ చేయకుండానే వచ్చేశారు. జనసేన వైపు వెళుతున్నారు. శాసన సభ్యుల ఫఫ్లింగ్ ఇంత పెద్ద ఎత్తున చూడలేదు అని అన్నారు. 50శాతం ఎమ్మెలేయలు వీసీపి ని వదిలేసే పరిస్థితి వస్తోంది. ఈనెల 20నుంచి జగన్ ప్రజాయాత్రలు చేయబోతున్నారు. భీమిలి నుంచి ప్రారంభిస్తారట ప్రజల నుంచి చీత్కారాలు తప్పవు రండి జగన్ తన అంతరాత్మను పరిశీలించుకోవాలి జగన్‌ను ఇంటికి పంపడానికి ఒక చారిత్రాత్మక అవసరం కోసం టీడీపీ జనసేనలు కలిశాయి. వంశీ కూడా రాజీనామా చేసి రాసిన లేఖ చూశాము. అందరూ ఎదుర్కొంటున్న సమస్యలు ఆలేఖలో వున్నాయని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఏ ఒక్కస్థానం కూడా వైసీపీ గెలిచే అవకాశం లేదని సర్వేలు వస్తున్నాయని అన్నారు. తెలుగుదేశం పలార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి రావాలని జగన్ చూస్తున్నారు. ఉపాధ్యయులు ఎన్నికల విధుల్లోకి రాబోతున్నారు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరుగుతాయని ప్రజల్లో విశ్వాసం నెలకొంటోంది. ప్రజాదరణ వున్నప్పుడు పరదాల అవసరం జగన్‌కు ఏమి వచ్చింది అని ఎద్దేవా చేశారు శాషన సభ సభ్యుల స్థానాలను మారుస్తూన్నారు. మార్యాల్సిన ఎమె మ్మెల్యేలను కాదు జగన్ నేమార్చాలి అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వాన్ని చూస్తామని అనా న్నరు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత ఈ రాష్ట్ర ప్రజలు ఆనందంగా పండుగ చేసుకుంటున్నారని అన్నారు.జిల్లా అధికార ప్రతినిధి ఎర్రగుల జగదీష్ జిల్లా ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సతివాడ శంకరరావు పాల్గొన్నారు.

## టీడీపీ దొంగ ఓట్లుపై ఆధారాలతో ఫిర్యాదు

మిగతా 11లో

అభివృద్ధిలో మరో మైలురాయి చేరుకోనున్నది, విశాఖ లైట్ మెట్రో కారిడార్ నిర్మాణానికి రా ష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. పీపీపీ పద్ధతిలో నాలుగు కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ మేరకు 54 స్టేషన్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 14వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర నిర్మించనున్నట్లు చెప్పారు. కేంద్రం ప్రకటించిన , అలాగే విజయవాడకు ఆరు, తిరుపతికి ఎనిమిదో స్థానం దక్కడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఫాస్ట్ మూవింగ్ సిటీ విభాగంలో గుంటూరు రెండో ర్యాంకు దక్కించుకుందని చెప్పారు. క్లీన్ సిటీ ఇన్ ది ఏపీ కేటగిరిలో పులివెందుల మున్సిపాల్టీ కి అవార్డు లభించిందన్నారు. ఐయిదు స్టార్ రేటింగ్స్ లో ఏపీ దక్షిణాదిలో నెంబర్‌వన్‌గా నిలిచిందని ఆయన తెలిపారు.

## గ్రామాలకు ప్రభుత్వ భవనాలు అభివృద్ధి తిలకాలు : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి

మిగతా 11లో

దేవరాపల్లి వినమండిపల్లి తారు రోడ్డు నుంచి చేనుల పాలెంగ్రామం వరకు 1.21కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన రోడ్డు నూ, తెనుగుపూడి ఆర్అండ్ బి రోడ్డు నుంచి కొల్లవానిపాలెం వరకు 14.00లక్షల రూపాయలు నిధులతో సీసీ రోడ్డును వేచలం గ్రామంలో 43.60లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని 23.94లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల గ్రామ స్థాయి అధికారులు నాయకులు, ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునికత కావాలి..నాగరికత మరువరాదు

జగదాంబ, జనవరి 13, ప్రభాతవార్త

ఆధునికత కావాలి..ఆద నయంలో మననాగరికతను మరువరాదని సినీ నటుడు పూడిపెద్ది సాయికుమార్ అన్నారు. రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో టీం4 జీవిఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా సంక్రాంతి సంబరాలు–2024 లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక రాజధానిగావిశాఖ నగరం నిలుస్తుందన్నారు. నేడే విశాఖలో చేస్తున్న సంక్రాంతి ఉత్సవాలు భవిష్యత్ తరానికిఅందించే సాంస్కృతిక సంపదగా పండుగలు నిలుస్తాయన్నారు. తన తండ్రి విజయనగరం జిల్లాకృష్ణపల్లి అన్నారు, తాను శ్రీకాకుళంజిల్లా అల్లుడినేనని చెబుతూ తనకుఉత్తరాంధ్రతో ఎంతో అనుబంధం ఉందన్నారు.ఉత్తరాంధ్ర సంప్రదాయాలు, కలనునేత తరానిక పరిచయం చేస్తు, విశాఖలో పండగ వాతావరణాన్నిఏర్పాటు చేసిన విధానం అభినందించారు.మన సంస్కృతి సంప్రదాయాలను, కళలనుభవిష్యత్ తరానికి అందించే బాధ్యతను టీ4 జీవిఎల్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. విశాఖ ప్రజలుతమ కుటుంబంలో కలిసి జరుపుకునే కార్యక్రమంగా దీన్నినిర్వహిస్తున్నామన్నారు. సినీ నటుడు సాయికుమార్ డైలాగులు తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోతున్నాయన్నారు. ఆదివారం ఉదయం 4 గంటల నుండి ఏడేషాంగాలో భోగి మంటలు, మధ్యాహ్నం 3 గంటల నుండి చిన్నారులకు భోగిపండ్లు,పోసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీం చేసిన స్కిట్ కడుపుబ్బ నవ్వించింది.

## విశాఖ లైట్‌మెట్రోకు గ్రీన్ సిగ్నల్

విశాఖసిటీ, జనవరి 12 ప్రభాతవార్త

విశాఖలో లైట్‌మెట్రో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. 76 కిలోమీటర్ల మేర 4 కారిడార్లను పీపీపీ విధానంలో నిర్మించనుంది. తొలి విడత ప్రాజెక్టు రూ.14.309 కోట్లు ఖర్చవు తుందని అంచనా వేసింది. ఈ నెల 17న కేంద్రానికి డీపీఆర్ సమర్పించనుంది అధికారులు సిద్ధమౌతున్నారు. స్టీల్ ప్లాంట్ గేట్, కొమ్మాది, గురుద్వారా, పాతపోస్టాఫీస్, తాటిచెట్లపాలెం, చినవాల్తేరు, కొమ్మాది, భోగాపురం ఎయిర్‌పోర్టు కారిడార్లుగా నామోదు చేసారు. మాస్ రాపిడ్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ మాస్టర్ ప్లాన్ ప్రకారం లైట్‌మెట్రో కారిడార్, ఆధునిక ట్రామ్‌కారిడార్లు నిర్మిస్తున్నారు. రెండు కారిడార్ల మొత్తం పొడవు 136.9 కిలోమీటర్లు, మెట్రో ప్రాజెక్టు వ్యయం రూ. 14.309 కోట్లు గా ,ట్రామ్ కారిడార్ ప్రాజెక్టు వ్యయం రూ.5,323 కోట్లుగా అంచనావేసారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో 42 మెట్రో స్టేషన్లు ఉండే విధంగా డివిఆర్ రూపొందించారు. కారిడార్ -1, స్టీల్ ప్లాంట్‌గేట్ నుంచి కొమ్మది కూడలి వరకు మొత్తం 34.40 కిలోమీటర్లు ఉండగా, కారిడార్ -2 గురుద్వారా నుంచి పాత పోస్టఫీసు వరకు 5.07 కిలోమీటర్లు, కారిడార్ -3లో తాటిచెట్ల పాలెం నుంచి చిన్నవాల్తేరు వరకు 6.75 కిలోమీటర్లు, కారిడార్ -4 కొమ్మాది నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 30.67 కిలోమీటర్లుగా నామోదు చేసారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



నర్సీపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం క్యాంపు కార్యాలయంలో పలువురి బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పెదబొడ్డేపల్లికి చెందిన పెదిరెడ్ల వెంకట నర్సింగరావు (మెకానిక్ శ్రీను) కరోనాతో చనిపోయారు. వారి కుటుంబానికి రూ.3లక్షల చెక్కును అందించారు. అలాగే నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామానికి చెందిన పక్కుర్తి బెన్నిబాబు బ్రెయిన్ ఆపరేషన్కి గానను రూ.1.20లక్షలు చొప్పున మొత్తం రూ.4.20లక్షల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించకుండా రాజకీయాలు అంటగట్టడం సరికాదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం



నర్సీపట్నం, జనవరి 13,ప్రభాతవార్త

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా రాజకీయాలు అంటగట్టడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో 33వ రోజు సమ్మెలో భాగంగా భోగి మంటలు ఏర్పాటు చేసి అందులో షోకాజ్ నోటీసులను తగులబెట్టారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ నిన్న జరిగిన ఐదో దఫా చర్చల్లో కూడా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందన్నారు. పండుగ సమయాల్లో అంగన్వాడీలు రోడ్డుపై పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. సమ్మె నోటీసు ఇచ్చి 48 రోజులు కావస్తున్నా ఎందుకు స్పందించలేదని, మహిళల పట్ల సీఎం జగన్‌కు ఉన్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అంగన్వాడీలను ప్రతిపక్షాలు ప్రోత్సహిస్తున్నాయని అనడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చించి సమస్యను పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేసారు. లేకుంటే అంగన్వాడీల ఉద్యమానికి సిపిఎం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.గోవిందరావు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి, సిఐటియు కన్వీనర్ టి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



నర్సీపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

నర్సీపట్నంకు చెంది వినాయక రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ 8వ వార్డు రామా రావుపేటలోని శ్రీసంపత్ వినాయక ఆలయం వద్ద దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం ఆర్డీవో జయరాం, తహశీల్దార్ అన్నాజీరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ హాజరై వారి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. నాయకులు యాదగిరి శేషు, ప్రముఖ వ్యాపారవేత్తలు వెలగా నారాయణరావు, జాలుమూరి బంగారాజు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో





పాడేరు, జనవరి13,ప్రభాతవార్త

ప్రజలకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు: పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు,జనవరి13,ప్రభాతవార్త

భోగీ, సంక్రాంతి, కనుము పండుగలను కుటుంబసభ్యులతో సరదాగా సంతోషంగా ప్రజలందరూ జరుపుకోవాలని కోరుతూ సంక్రాంతి శుభాకాంక్షలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో, భోగభాగ్యాలతో తులతుగాలని గిరిజన ప్రజల ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్బ నరసింగరావు తెలిపారు.

## సాంప్రదాయాలకు నిలయం మునగపాక

### యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మునగపాక



మునగపాక జనవరి 13 ప్రభాతవార్త

నేటి ఆధునిక యుగంలో సంస్కృతిక, సాంప్రదాయ కార్యక్రమాలు మరిచి టీవీ, సినిమా రంగాలకే ప్రాధాన్యతనిస్తున్న నేటి యువతరంలో అలనాటి సాంప్రదాయ కార్యక్రమాలకు జీవం పోస్తున్న నేటి మునగపాక యువతరం ఆంధ్ర రాష్ట్ర యువతకు సాంస్కృతిక కార్యక్రమాల్లో గాని, నాటిక కళాపోషన్లో గాని, ఎడ్లు, గుర్రపు పందాలు, గాలిపటాల పండగలో గాని రాష్ట్ర యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయి కృష్ణ అన్నారు. తెలుగుదేశం శనివారం ఏర్పాటు చేసిన సంక్రాంతి పండుగ సందర్భంగా యువత ప్రతి ఏటా నిర్వహించే ఎడ్ల పందాల పోటీల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు, కళాపోషణ వంటి ప్రోత్సహిస్తూ వచ్చిందని అన్నారు. నేటి వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర సంస్కృతిని తుంగలోకి తొక్కుతున్నారని అన్నారు. నేటి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో యువత గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసై తల్లిదండ్రులకు నరకం చూపించే సంస్కృతిని అలవర్చుకున్నారన్నారు. అటువంటి ప్రస్తుత తరుణంలో ఆంధ్రప్రదేశ్ పచ్చగా ఉండాలంటే, యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండాలంటే తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థులు విజయకేతనం ఎగరవేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినాడే సాధ్యమవుతుందనిఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, టిడిపి నాయకులు దాడ్ అప్పలనాయుడు, పెంటకోట శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ



చోడవరం, జనవరి 13, ప్రభాతవార్త

ప్రేమ సమాజం పిల్లలకు చోడవరం జవహర్ క్లబ్ వాళ్లు ఒక్కొక్క బాలుడుకు దుప్పటి, తువ్వాలు అందించారు. 70 మంది పిల్లలు ఉన్నారు. క్లబ్ అధ్యక్షుడు మంథా గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి పసుమర్తి హరిబాబు, ఉపాధ్యక్షుడు పోతల ప్రకాష్, ప్రేమ సమాజం అధ్యక్షులు పూసర్ల రామారావు, మేనేజర్ సిహెచ్.ప్రసాదురాజు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమ సారధి.. సీఎం జగన్ లక్ష్యాలు చెరవేత

### డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



చోడవరం, జనవరి13,ప్రభాతవార్త

నాలుగవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రూ.6.30 కోట్ల నిధులతో నిర్మించిన రోడ్లు ప్రారంభించిన డిప్యూటీ సిఎం

మాడుగుల, జనవరి13, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో రూ.6.30 కోట్ల ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకార నిధులతో నిర్మించిన రోడ్డులను పంచాయతీరాజ్ మంత్రి ప్రారంభించారు. శంకరం రోడ్డు నుండి లక్ష్మీపురం వరకు రూ.80 లక్షల నిధులతో నిర్మించిన తారురోడ్డును, పాడేరు రోడ్డు నుండి బిల్లలపాలెం వరకు రూ.1.20 కోట్ల నిధులతో నిర్మించిన తారురోడ్డును, కూర్మనాథపురం నుండి ద్వారకా నగర్ వరకు రూ.3.40 కోట్ల నిధులతో నిర్మించిన తారురోడ్డును, రామచంద్రపురం నుండి బొడ్డరేవు వరకు 1.10 కోట్ల నిధులతో నిర్మించిన రహదారి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీపీ రమధర్మజ, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు రాజారాం సంబంధిత అధికారులు నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిఆర్‌డిఏలో 8కోట్ల అక్రమాలపై ఏపిఎం ముగ్గురు సీసీలు సస్పెండ్ చేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్

గొలుగొండ, జనవరి 13, ప్రభాతవార్త

అనకాపల్లి డిఆర్‌డిఏలో 8 కోట్ల ఎస్ హెచ్ జీ రుణాల్లో అక్రమాలకు బాధ్యులను చేస్తూ ఏపిఎంతో సహా ముగ్గురు సీసీలను సస్పెండ్ చేస్తూ ప్రాజెక్టు డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ అసలైన ఇంటి దొంగలపై కూడా చర్యలు చేపట్టాలని ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ) రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. అనకాపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామం గుండాల వీధి మరికొన్నిచోట్ల నకిలీ గ్రూపులు ఏర్పాటు చేసి సుమారు రూ.8 కోట్లు అక్రమాలు జరిగాయని వెలుగు సిబ్బంది బ్యాంకు అధికారులతో చేతులు కలిపి స్వాహా చేశారని విచారణలో నిర్ధారించి గతంలో సత్యనారాయణపురంలో భాగ్యులను చేస్తూ సీసీని సస్పెండ్ చేశారని ఇప్పుడు గుండాల వీధిలో అక్రమాలకు బాధ్యులను చేస్తూ అనకాపల్లి ఏపీఎం నీలాచలం, ఎంయుజిఆర్ నాయుడు సిసి (అనకాపల్లి) కొండబాబు సిసి (అనకాపల్లి) లక్ష్మి సిసి (అనకాపల్లి)లను సస్పెండ్ చేశారు కానీ అసలైన ఉద్యోగులును తప్పించి కింది స్థాయి వారిని సస్పెండ్ చేయడం సరి కాదని ఆయన అన్నారు.

## బాధిత గిరి కుటుంబాలను రూ.15 లక్షల పరిహారం అందజేత



మాడుగుల, జనవరి13, ప్రభాతవార్త

నవంబర్ రెండో తారీఖున మండలంలోని ఘాట్ రోడ్ జంక్షన్‌లో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర సభకు వచ్చి తిరుగు ప్రయాణంలో జరిగిన వాహన ప్రమాదంలో అవురువాడ పంచాయతీ పెద్ద గొరిగడ్డ గ్రామానికి చెందిన గిరి మహిళలు కొప్పల దేవుడమ్మ, కిల్లా కిలబోయిన రాజులమ్మ, బీడీ జానలక్ష్మిలకు స్వల్ప గాయాలు కాగా విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. దీంతో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు చొరవ తీసుకొని సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ఈ విషయాన్ని వివరించగా ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున ముగ్గురికి రూ.15 లక్షల ప్రమాద పరిహారం మంజూరు అయ్యాయి. ఈ నగదును డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు బాధితులకు అందజేశారు. గతంలో వీరికి వైసిపి పార్టీ తరపున ఈ ముగ్గురికి ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## కార్మిక సంఘాల ప్రధాన ఎజెండా కార్మిక సంక్షేమమే

### ఇంటక్ జిల్లా అధ్యక్షుడు మంత్రి రాజశేఖర్



గాజువాక, జనవరి 13,ప్రభాతవార్త

కార్మిక సంఘాలు ఎన్ని ఉన్న వీటి అంతిమ లక్ష్యం కార్మిక సంక్షేమమేనని ఇంటక్ జిల్లా అధ్యక్షుడు మంత్రి రాజశేఖర్ అన్నారు. పంతులుగారి మేడ వద్ద జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వలన ఒక్క స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు, కార్మికులకు నష్టం కాదని, ఇది విశాఖ భవిష్యత్కు ప్రమాదమన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలను విరమించుకోవాలని, ప్లాంట్కు సొంత గనులు కేటాయించాలని, జిందాల్తో ఎంవోయూ రద్దు చేసుకోవాలని, నూతన వేతనాలు అమలు చేయాలని, విశాఖలో ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించాలన్నారు. నూతన పెన్షన్ను రద్దు చేసి పాత ఫెన్షన్ స్కీమ్ కొనసాగించాలన్నారు. కార్మిక సంక్షేమ విషయంలో రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం, నాయకులు ఉరుకూటి బాబురావు (బెల్), బి.చిన్నారావు రెడ్డి (డాక్యార్డ్), ఎంకె. కొండబాబు (డాక్యార్డ్), నర్సింగరావు (హెచ్పీసీఎల్), శ్రీరామ్మూర్తి (షిప్యార్డ్), షేక్ బాజ్జీ (ఎంఈఎస్), స్టీల్‌ప్లాంట్ నుంచి నీరుకొండ రామచంద్రరావు బీఎన్.రాజు, పీవీ. నగేష్, పీవ.రమణమూర్తి, గంగవరం గోపి, ఎన్టీపీసీ నుంచి భీమారావు, లెనిన్ పాల్గొన్నారు.

## భోగి మంటల్లో రాష్ట్ర ప్రభుత్వ వివాదాస్పద జీవోల పత్రాలు



గాజువాక జనవరి 13,ప్రభాతవార్త

గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భోగి, సంక్రాంతి సంబరాలు విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు సారధ్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన వివాదస్పద జీవోలను భోగిమంటల్లో వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తెలుగువారు ప్రతిష్టాత్మకంగా జరుపుకున్న పండగ సంక్రాంతి అని, భగవంతుడు తెలుగు ప్రజలకే కాకుండా దేశ ప్రజలందరూ కూడా సుఖశాంతులతో వర్ధిల్లాలని కాంక్షించారు. వచ్చే సంక్రాంతి నాటికి నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా రంజకమైన ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు గంగిరెడ్ల ప్రదర్శనలు నిర్వహించారు. నియోజవర్గ సమయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, మొల్లి ముత్యాలునాయుడు, నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్, నాయకులు నమ్మి అప్పారావు, మొలకపల్లి పెంటయ్య, మహిళా నాయకులు, స్వర్ణపుడి రాంబాయి, కి.జయలత, పి జ్యోతికి స్వరూపరాణి, జిల్లా పార్టీ నాయకులు పరిటాల శ్రీనివాస్ గోమాడ వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షిప్యాడ్ యాదవ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



గాజువాక, జనవరి 13,ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినం సందర్భంగా హిందుస్థాన్ షిప్ యార్డ్ యాదవ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు శనివారం గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే షిప్యాడ్ యాదవ ఉద్యోగుల సంక్షేమ సంఘం ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జోగరాజు, వి సింహాచలం, నరసింగరావు, అప్పలరాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆకాంక్షను దెబ్బతీయడమే కేంద్ర బిజెపి ధ్యేయం



గాజువాక, జనవరి 13,ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో ప్రజలంతా సంక్రాంతి సంబరాలు చేసుకుంటుంటే ఉక్కు కార్మికులు గత 1066 రోజులుగా నిద్రలేని రాత్రులు గడుపుతూ ఆందోళనలో ఉన్నారని, దీనికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనే అన్నారు. శనివారంతో 1066వ రోజుకు చేరిన ఉక్కు రిలే నిరాహారదీక్షలులో పాల్గొన్న ఎస్ఎంఎస్ -2, కార్మికులను ఉద్దేశించి పోరాట కమిటీ సభ్యులు ఉక్కు గుర్తింపు యూనియన్ నాయకులు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ లాభాల్లో నడుస్తున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను నష్టాల వైపుకు నెట్టి మూసివేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం చర్యలను తెలుగు ప్రజలు బిజెపి పాలకుల వివక్షతను ఖండించాలి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి అంధకారంగా మారింది. ప్రత్యేక హోదా, ప్రత్యేక రైల్వే జోన్, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, నిలుపుదల, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం, వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక నిధులు సాధనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని రాష్ట్రంలోని అన్నిరాజకీయ పార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయి అన్నారు. విశాఖ ఉక్కుకు గనులుకేటాయించాలని, 100%నూరు శాతం స్ట్రాటజిక్ సేల్ అమ్మకాలు ఆపాలని, సెయిల్‌లో విలీనం చేయాలని, నష్టదాయకమైన జిందాల్ ఎంఓయును రద్దు చేయాలని, విభాగల వారిగా ప్రైవేటీకరణ చేసే ప్రక్రియను తక్షణం ఆపాలని, రిటైర్ అయిన చనిపోయిన 5000 మంది కార్మికుల స్థానంలో నిరుద్యోగులకు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, ఉద్యోగులకు పెరిగిన నూతన వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని. కాంట్రాక్ట్, కార్మికుల వేతనాలు పెంచాలని, భద్రతా ప్రమాణాలు మెరుగు పరచాలని పై అంశాలపై కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఉక్కు యాజమాన్యం త్వరితగతిన స్పందించాలని కోరారు. పాలకులు ఇప్పటికైనాత్వరితగతిన స్పందించకపోతే వచ్చే ఎన్నికల్లో తెలుగు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో విభాగం కార్మికులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు చారిటీబాక్స్ సహాయం

జగదాంబ, జనవరి 13, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 'చారిటి బాక్స్' సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలుజిల్లాల్లోని నిరుపేదలకు నిత్యావసరాలు అందచేసారు. విశాఖపట్నం, తుని, శ్రీకాకుళం జిల్లాల్లోని నరసన్నపేట, బాపట్ల జిల్లాల్లోని మార్టూరులో ఈ వితరణ చేపట్టారు. విశాఖ సిటీలో పాతపోస్టఫీసు దగ్గర నివాసం ఉంటున్న పేదలకు,ఎంవిపి కాలనీ, పెదవాల్తేరు, తాటిచెట్ల పాలెం, శివాజీపాలెం తదితర ప్రాంతాల్లో ఎంపిక చేసిన నిరాశ్రయులకు నిత్యావసరాలు అందచేసారు. ఒక్కో కిట్లో 15 రకాల వస్తువులు, నిరాశ్రయులకు 15 కేజిల బరువు గల సామగ్రి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చారిటీ బాక్స్ ప్రతినిధులు చెక్కారమాదేవి, దౌలూరు శంకరరావు, మాట్లాడుతూ తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎంతో ఉత్సాహంగా పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా పండుగ మూడురోజులు ఈ సందర్భంగా చారిటీ బాక్స్ ప్రతనిధి తాడికొండ కరుణాకర్ మాట్లాడుతూ చారిటీ బాక్స్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు నిరుపేదల పక్షానే నిలిచిందన్నారు. నెలలోరాష్ట్ర వ్యాప్తంగాఅనేక సేవా కార్యక్రమాలు చారిటీబాక్స్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. విశాఖలో నిరుపేదవిద్యార్థికి 36వేలు ఫీజు చెల్లించడం జరిగిందన్నారు. ఓ దివ్యాంగుడికి 30 వేల విలచేసేఎయిఫిల్లింగ్ మిషన్ అందచేసామన్నారు. ఇటీవల రెండు కుటుంబాలకు కుట్టు మిషన్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కోజు నూకరాజు, కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

14-1Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:52 AM Page 1



# సంక్రాంతి పండుగే సిఎం జగన్‌కు డెడ్ లైన్

## అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలపై జిల్లాలో బంద్ చేపడతాం: సిపిఐ రాష్ట్ర నేత రామకృష్ణ



శనివారం మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నేత రామకృష్ణ

**అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో 460 మండలాలు కరువుతో అల్లాడిపోతుంటే కేవలం 110 మండలాల్లో మాత్రమే కరువు ఉందని సిఎం జగన్ వెల్లడించడం ప్రజలను మోసం చేయడమేనని సిపిఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను సంక్రాంతిలోగా పరిష్కరించకపోతే కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, ఇందుకు సంక్రాంతి పండుగే డెడ్‌లైన్ అని ఆయన అల్టీమేట్ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని లలిత కళాపరిషత్‌లో శనివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం జగన్ లక్షల కోట్లు ఖర్చు చేసి ప్రకటనలు వేయిస్తున్నాడే కానీ ప్రజల సంక్షేమం దృష్టి సారించడం లేదని దుయ్యబట్టారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలో కరువు తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో ఆయా జిల్లాల్లో ప్రజలు గ్రామాలకు గ్రామాలు కర్ణాటక, తెలంగాణ మహారాష్ట్ర, చెన్నై, కేరళ రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ ముగిసేలోపు అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ముందుండి పోరాడుతామని స్పష్టం చేశారు. వామపక్ష పార్టీలతోపాటు టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీలు, ఇతర ప్రజా సంఘాలతో కలిసి వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీసి నిగ్గదీస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా అధికారులను బదిలీ చేసిన దాఖలాలు చూశామని అయితే సిఎం జగన్ ఎమ్మెల్యేలు, ఎంపిలను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్‌ను కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి పెనుకొండకు బదిలీ చేయడమే ఇందుకు నిదర్శనమని విరుచుకుపడ్డారు. అంగన్వాడీల పట్ల సీఎం జగన్ దిగిరాకపోతే రాష్ట్రాన్ని స్తంభింపచేయడమే కాకుండా 26 జిల్లాల్లో బంద్ ప్రకటిస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, నారాయణస్వామి,రమణ,నాగరాజు తదితర పాల్గొన్నారు.

# వత్సవాయి తహాసీల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

## పట్టుబడిన గ్రామ సర్పంచ్, తహాసీల్దార్



వత్సవాయి తహాసీల్దార్ వైకుంఠరావు

**జగ్గయ్యపేట, జనవరి 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి తహాసీల్ధార్ కార్యాలయంపై ఏసిబి అధికారులు చాకచక్యంగా దాడిచేసి అవినీతి తిమింగళాలను అదుపులోకి తీసుకున్నారు. స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదుతో శుక్రవారం రాత్రి ఏసిబి అడిషనల్ ఎస్‌పి స్నేహిత ఆధ్వర్యంలో జరిగిన దాడిలో రూ.50,400ల నగదుతో నిందితులు చిక్కారు. అడిషనల్ ఎస్‌పి స్నేహిత వివరణ ప్రకారం పనితి గోపాలకృష్ణ అనే వ్యక్తి తన బాబాయ్ కొం దలరావు భూమికి సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం కోరారు. వీరికి గవర్నమెంట్ ఇచ్చిన జిఓ ప్రకారం ఇనామ్ భూమి నుండి రైతు వారి పట్టాల పాసుపుస్తకాలు ఇచ్చేందుకు ఎకరానికి రూ.60వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే 84 సెంట్ల భూమికి రూ.50,400లు చెల్లించాలని తహాసీల్దార్ వైకుంఠరావు కోరగా ఆళ్ళూరుపాడు గ్రామ సర్పంచ్ వై. నరేంద్ర తహాసీల్ధార్ వద్ద పని జరిగేట్లు మధ్యవర్తిత్వం జరిపారు. శుక్రవారం రాత్రి సర్పంచ్ నరేంద్ర రూ.50,400లు తీసుకున్న సమయంలో ఏసిబి అధికారులు మెరుపు దాడి చేశారు. ఏసిబి అడిషనల్ ఎస్‌పి స్నేహిత మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి, ఏసిబి డైరెక్టర్ నాగిరెడ్డి, ఏడి ఆదేశాలతో తహాసీల్ధార్ వైకుంఠరావు, సర్పంచ్ నరేంద్రలను ట్రాప్‌చేసి పట్టుకోవటం జరిగింది. ఈకేసులో విఆర్‌ఓ పాత్ర ఏమీ లేదని సర్పంచ్ తహాసీల్ధార్ సూచనలతో నగదు తీసుకుని రెండ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారని తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

# తిరుపతి నుండి చిరంజీవి పోటీచేస్తే 50వేల మెజార్టీతో గెలుపు

## కాపులకు ఇదే మంచి అవకాశమన్న మాజీ ఎంపి డాక్టర్ చింతామోహాన్

**తిరుపతి,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాబోతుందని, తిరుపతి నుండి సినీనటుడు చిరంజీవి పోటీచేస్తే 50వేల మెజార్టీతో గెలిపిస్తామని తిరుపతి మాజీ ఎంపి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ చింతామోహాన్ తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్న కాపులకు ఇదే మంచి అవకాశమని అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని,130 అసెంబ్లీ స్థానాలు, 20 లోక్‌సభ స్థానాల్లో గెలవబోతున్నామని జోస్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీల మధ్య పొత్తుఉండదన్నారు.

గత పదేళ్ళలో రాష్ట్ర ప్రజలు ఆదరణకు, అభివృద్ధికి నోచుకోలే దన్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధిచెప్పబోతున్నారన్నారు. తిరుపతి నుండి చిరంజీవి పోటీ చేస్తే సిఎం కావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇండియా కూటమిలో ఉన్న పార్టీలతో కలసి పోటీచేస్తామని, పనిచేస్తామని, కాకినాడ లోక్‌సభ నుండి సిపిఎం జాతీయ నాయకుడు సీతారం ఏచూరా పోటీచేయాలని కోరుతున్నానని, నగరి అసెంబ్లీ నుండి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ పోటీచేయమని కోరుతున్నామని చింతా మోహాన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి స్పందన లభిస్తోందని, కాంగ్రెస్ రావాలని, కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుం టున్నారని ఆయన పేర్కొన్నారు.





# కోలాట నృత్యగానాలతో అంగన్‌వాడీల నిరసన

**జగ్గయ్యపేట, జనవరి 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట తహాసీల్ధార్ కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో 33 రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు శనివారం రంగవల్లులు తీర్చి దిద్ది కోలాటనృత్యగానాలతో జగనన్న మేలుకోవాలని, తమ డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. వత్సవాయి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, దివంగత కామ్రేడ్ గంటా నాంచారయ్య మూడవ వర్ధంతి సందర్భంగ ఆయన కుమార్తె, కోడలు జి మని, జి నీలారాణి రూ.5 వేలు, సిఐటియు నాయకులు వివి రాంప్రసాద్ రూ.2 వేలు వంతున సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ చేతుల మీదుగా చిల్లకల్లు సెక్టార్ అంగన్‌వాడీ నాయకులకు వితరణగా అందజేశారు. న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఉద్యమిస్తుంటే చర్చలకు పిలిచి వారి కోర్కెలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై ఎస్మా ప్రయోగించటం అత్యంత దుర్మార్గపు చర్య అని నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బి రాము, ప్రజాసంఘాల నాయకులు కోట కృష్ణ, రావెళ్ళ శ్రీను, దంతాల వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్న కుమారి, లక్ష్మీ, మేరి, లీల, జానమ్మ, ఉమారాణి, ఖాజాబీ, హాసీనా తదితరులు పాల్గొన్నారు.



మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తదితరులు

# మర్రి చెన్నారెడ్డి సేవలు చిరస్మరణీయం

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
## మర్రి చెన్నారెడ్డి జయంతి సందర్భంగా
## నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 13, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళ నాడు గవర్నర్‌గా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కొనియాడారు. శనివారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 105వ జయంతి వేడుకలు మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని మర్రి చెన్నారెడ్డి రాక్‌గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తమిళిసై సౌందరరాజన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, మాజీ గవర్నర్ రామ్మోహన్‌రావు, మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీమంత్రి ఎంవి మైసూరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ తెలంగాణ అడ్వకేట్ జెఏసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి హాజరై మర్రి చెన్నారెడ్డి ఘాట్‌వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమిళిసై మాట్లాడుతూ రాజకీయ నాయకులకు, యువతకు మర్రి చెన్నారెడ్డి ఆశయాలు, ఆలోచ నలు మార్గదర్శకం కావాలన్నారు. ఆయన తమిళనాడు గవర్నర్‌గా ఉన్నప్పుడు తాను పీజీ విద్యార్థినిగా ఉన్నానని గుర్తు చేసుకున్నారు. డాక్టర్‌గా రాణించిన చెన్నారెడ్డి తరువాత రాజకీయశక్తిగా ఎదిగారని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి నాదెండ్ల భాస్కర రావు మాట్లాడుతూ చెన్నారెడ్డి లలితకళలను ఎంతో ఇష్టపడేవారని, ఈ రాక్‌గార్డెన్‌ను ఒక కళా క్షేత్రంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో చెన్నారెడ్డి మనవలు ఆదిత్యారెడ్డి, పురోవర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్, బిజెపి ముషీరాబాద్ నాయకులు రమేష్‌రాం, కవాడిగూడ అధ్యక్షుడు మహేందర్‌బాబు, వెంకటేష్, గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపి రఘు రామకృష్ణ రాజుకి ఘనస్వాగతం పలికిన సత్యానందరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 13, ప్రభాతవార్త:** నరసాపురం ఎంపి రఘు రామకృష్ణంరాజుకి రావులపాలెం సెంటర్లో కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి బండారు సత్యానందరావు పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. నాలుగేళ్ల తర్వాత రామకృష్ణంరాజు తమ సొంత ఊరు నరసాపురం వెళ్లేందుకు రాజమండ్రి విమానాశ్రయం చేరుకుని రావులపాలెం మీదుగా వెళ్లడంతో పార్టీ శ్రేణులతో కలిసి సత్యానందరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్ర మంలో తాడేపల్లిగూడెం ఇంచార్జి వలవల బాబ్జి, జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, రాష్ట్ర తెలు గురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, తెలుగుదేశం జనసేన నాలుగు మండల పార్టీ అధ్య క్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సిఎం క్యాంపు కార్యాలయంగా పైగాప్యాలెస్?

## రేవంత్‌రెడ్డి విదేశ పర్యటన తర్వాత నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** నగరంలోని అద్భుత కట్టడాల్లో ఒకటైన బేగం పేటలోని పైగాప్యాలెస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారిక క్యాంప్ కార్యాలయంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసిహెచ్‌ఆర్‌డి) లోనైతే బాగుంటుందని అనుకున్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉన్న మరో భవనం కోసం వెదకాలని సిఎం ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు కొత్తభవనాల వేటలో పడ్డారు. నగరంలోని పలు భవనాలను సందర్శించి చివరకు పైగాప్యాలెస్‌ను ఖరారు చేశారు. సిఎంను కలిసేందుకు అందరికీ అందుబాటులో ఉండడమే గాక ప్రజావాణి తదితర కార్యక్రమాల నిర్వహణతోబాటు సచివాలయానికి సమీపంలో ఉన్నందున పైగాప్యాలెస్‌ను ఖరారు చేశారు. సిఎం రేవంత్ విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నాక క్యాంపు కార్యాలయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. సిఎం అధికారిక కార్యాలయంగా ఈ భవనానికి ఉన్న అనుకూలత, ప్రతికూలతలను తెలుసుకునేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం దానకిశోర్‌తోపాటు సీనియర్ పోలీస్ అధికారులు ఇటీవల సందర్శించి అన్ని అంశాలను పరిశీలించి సిఎంకు నివేదిక సమర్పించారు. సిఎం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ భవనానికి చారిత్రక నేపథ్యం ఉంది. హైదరాబాద్ ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ వద్ద ప్రధానిగా పనిచేసిన నవాబ్ వికారుల్ ఉమ్రా 1900లో దీనిని నిర్మించారు. ఉమ్రాది పైగా వంశం కావడంతో పైగా ప్యాలెస్‌గా నామకరణం చేశారు. నిజాం కోసం ఈ భవనాన్ని నిర్మించినప్పటికీ ఉమ్రాకే ఈ భవనాన్ని అప్పగించడం విశేషం. రెండున్నర ఎకరాలలో రెండున్నర అంతస్తుల్లో సువిశాలంగా ఈ భవనాన్ని నిర్మించారు. అత్యాధునిక హంగులతో యూరోపియన్ శైలిలో ప్యాలెస్‌ను తీర్చిదిద్దారు. 22 అడుగుల ఎత్తైన పైకప్పు ఉంది. మొదటి అంతస్తులో 20 గదులు ఉన్నాయి. విశాలమైన గదులు ఉండడం ఈ ప్యాలెస్ ప్రత్యేకత.

# 108,104 వాహనాల్లో వెంటిలేటర్లు

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యావసర వైద్యసేవలను మరింత ఆధునీకరించనున్నది.అత్యవసర సమయాల్లో రోగులను,క్షతగాత్రులను తరలించే 108,104 వాహానాలను వెంటిలేటర్లను ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వం ఇప్పటికే 400లకు పైగా 108 అంబులెన్స్‌లో ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుంది,దీని వలన ప్రాణాపాయ స్దితిలో వున్న వ్యక్తికి ఆస్పత్రికి తరలించే సందర్భంలో కృతిమంగా శ్వాసతో పాటుగా ఇతరంశాల్లో ప్రయోజనం లభిస్తుంది.ప్రభుత్వం 108 అంబులెన్స్‌లతో పాటుగా నూతనంగా కొనుగోలు చేసిన 104 వాహనాలను అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు వాహానాలుగా మారుస్తుంది,వీటిలో అంతర్జాతీయ వైద్య ఉపకరణాల తయారీ సంస్ద రెస్‌మెడ్ నుంచి కొనుగోలు చేసన మొబైల్ వెంటిలేటర్లను అమర్చుతున్నారు.104వాహనాల్లోను వెంటిలెటరుతో పాటు గుండె సంబంధమైన ఇబ్బందులు వచ్చినప్పుడు కాపాడే యంత్రయిడిస్ట్రిబ్యూటర్" రక్తంలో ఆక్సిజన్ శాత నియంత్రణకు వినియోగించే పల్సాక్సీ మీటరు వంటి వైద్య పరికరాలు ఉంటాయి.ఇవన్నీ అమర్చిన అనంతరంయ ఈ వాహానాలను ఈ మాసాంతం లోపు గానే పూర్తి వినియోగంలోకి తీసుకుని రానున్నారు.వెంటిలేటర్లుతో కూడిన అత్యవసరసేవల వాహానాలను ఇప్పటికే కార్పోరేట్ రంగంలో అందుబాటులోకి వచ్చాయి,అయితే వీటిని వినియోగం సామాన్య,మధ్యతరగతి వర్గాలకు చెందిన రోగులకు,క్షతగాత్రులకు వ్యయప్రయాసలతో కూడిన పనిగా మారింది.ఈ దశలో ప్రభుత్వం వెంటిలేటరు సదుపాయాలతో అత్యవసరసేవల వాహానాలను తీసుకుని వస్తుంది.

ఈ వాహానాలను అన్ని సామాజిక, ప్రాంతీయ జిల్లా ఆస్పత్రుల పరిధిలోను, జీజీహెచ్‌లోను అందుబాటులో ఉంచనున్నారు.

# రామప్ప దేవాలయం అద్భుత కట్టడం

## పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు
## పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బి.కమలాకర్‌రావు
## మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



రామప్పను సందర్శించిన ఎమ్మెల్సీ, పిఆర్టీయు రాష్ట్ర నాయకులు

**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** రామప్ప దేవాలయం ఒక అద్భుత కట్టడమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 33 జిల్లాల తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌లు శనివారం రామప్ప దేవాలయానికి వచ్చి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ తో పాటు పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిని, వివిధ జిల్లాల సంఘ బాధ్యులను పీఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పెండ్యాల సత్యేంద్రం, వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోకిల శ్రీరంగం, అడిచర్ల రాజయ్యలు వారిని సాదరంగా ఆహ్వానించి దేవాలయంలో పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి దేవాలయం గురించి, శిల్ప కళా సంపదను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన రామప్ప దేవాలయంలో అద్భుత పరిచే శిల్ప కళా సంపద ఉందని, ఇది ఒక అద్భుత కట్టడమని వారు తెలిపారు. రామప్పకు యునెస్కో గుర్తింపు రావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దేవాలయం సందర్శన నిమిత్తం నిత్యం వేలాది మంది విద్యార్థులు వస్తున్నారని, ఈ ప్రాంతం ఒక హిస్టారికల్ ఎన్‌సైక్లోపీడియా అని వారు తెలిపారు.

## తెలంగాణలో నిజమైన సంక్రాంతి సంతోషాలు
### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జనవరి 13,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు కావడంతో సంక్రాంతి సంతోషాలు ప్రజల్లో వెల్లివిరుస్తున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కొమిటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పండుగ సందర్భంగా తీపివంటలు పిల్లలకు బోగిపళ్ల పోయడం వంటి సాంప్రదాయలతో ఇండ్లన్ని కళకళలాడుతాయని ఇలాగే ప్రతి రోజు వుండాలని ఆయన ఆకాంక్షను తెలిపారు. పిల్లలు గాలిపటం ఎగురవేసేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా రహదారుల్లో సురక్షితంగా ప్రజలు ప్రయాణించాలని మితిమీరిన వేగంతో ప్రయాణించవద్దని ఆయన తెలిపారు.

# విద్యావ్యవస్థలో పలు మార్పులు: సిఎం జగన్

**విజయవాడ, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** విద్యావ్యవస్దలో పలు సంస్కరణలను తీసుకుని రావడం ద్వారా జాతీయ స్దాయిలో గుర్తింపు లభించిందని ఎపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. విద్యాశాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్ జగన్ సమీక్షించారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాల ప్రగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఐబీ విద్యాబోధనపై సీఎం సమీక్షించారు. జనవరి 31న రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్న ఐబీ ప్రతినిధులు వచ్చే విద్యా సంవత్సరంలో ఐబీ బోధనపై శిక్షణ కార్యక్రమాలు విద్యాశాఖలో టీచర్ల సహా సిబ్బంది, అధికారులకు శిక్షణ ఇవ్వనున్న ఐబీ ప్రతినిధులు. టీచర్లు, ఎంఈఓలు, డీఈఓలు సహా సిబ్బంది అందరికీ శిక్షణ 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఐబీ విద్యాబోధన ఒకటో తరగతితో ప్రారంభం. జాయిట్ సర్టిఫికేషన్ ఇవ్వనున్న ఐబీ. ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్యూచర్ స్కిల్స్‌లో ముందడగుపై సీఎం సమీక్ష. ప్రతి మూడు పాఠశాలలకు ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్‌లను వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో గుర్తిం చామని వెల్లడి. వారికి గౌరవవేతనం చెల్లిస్తున్నామని తెలిపిని అధికారులు. ఫ్యూచర్ స్కిల్స్ అంశాన్ని పాఠ్యప్రణాళికలో పొందుపరిచే కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలన్న సీఎం దీనలో భాగంగా ఫైనాన్షియల్ లిటరసీలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలనన సీఎం. దీనివల్ల ఆర్థిక వ్యవహారాలపై అవగాహన ఏర్పడుతుందన్న సీఎం 8వ తరగతి నుంచి ఒక సబ్జెక్టుగా ఫ్యూచర్ స్కిల్స్ బోధించేందుకు చర్యల తీసుకున్నామని, ఇప్పటికే ఒక సెమిస్టర్‌కు సంబంధించి సిలబస్ రూపొం దించామన్న అధికారులు తెలిపారు.

# ఆరు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ కపట నాటకాలు

## ఇప్పటికే ఆరుసార్లు ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్
## బిజెపి సీనియర్ నేత ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని పాలించమని ప్రజలు అధికారం అప్పగిస్తే, సిఎం రేవంత్‌రెడ్డి నెలరోజుల్లోనే ఆరుసార్లు ఢిల్లీకి వెళ్లారని బిజెపి సీనియర్ నేత ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శాసన సభలో స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్, అంతకుముందు కాంగ్రెస్ పాలనలో జరిగిన అక్రమాలు, అవినీతి, అరాచకాలపై మాట్లాడారని, జలయజ్ఞం, ధనయజ్ఞంగా మారిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగాయని మాట్లాడారు. కానీ బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ దోషిని పట్టుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన కుంభకోణాలు విషయంలో డబ్బులు రికవరీ చేయలేదన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కనబడుతున్న పరిస్థితి కూడా కెసిఆర్ ప్రభుత్వ తరహాలోనే కనబడుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం కూడా ప్రకటనలు మాత్రమే పరిమితం అయిందన్నారు. కాళేశ్వరం రీ డిజైన్ పేరుతో ప్రజా ధనాన్ని దోచుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు సైతం కొత్త డిజైన్ గురించి ఆలోచన చేస్తున్నట్లుగా వారి ఆలోచన కనపడుతుందన్నారు. నెలరోజుల్లోనే ముఖ్యమంత్రి ఆరు సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. రాష్ట్రాన్ని పాలించమంటే ఢిల్లీకి వెళ్తున్నారన్నారు. పాలన ఢిల్లీ నుంచి కొనసాగిస్తున్నట్లా? లేదంటే అధిష్టానానికి కప్పం కట్టేందుకు పర్యటనలు కొనసాగిస్తున్నట్లా? అంటూ ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ ఫాంహౌజ్ నుంచి పాలన సాగించారని, రేవంత్ ఢిల్లీకి వెళ్తూ వారి డైరక్షన్‌లో పాలన సాగిస్తున్నాడన్నారు. బిఆర్‌ఎస్ తరహాలోనే పాలన కొనసాగిస్తున్నాడన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రజలను లైన్లలో రోజుల తరబడి నిలెబెట్టారన్నారు. కాంట్రాక్టర్లను, ఏజెంట్లను, సప్లైయర్లను లైన్‌లోకి తెచ్చుకున్న మంత్రులు మరోవైపు కనిపిస్తున్నారన్నారు. కొత్తగా రేషన్ కార్డులను ప్రజలు కోరుకుంటుంటే ఉన్న రేషన్ కార్డులను ఎలా తీసివేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. అర్హులైన వారి రేషన్‌కార్డు ఒక్కటి తీసివేసినా బిజెపి వారి తరుపున ఉద్యమిస్తుందన్నారు. నెలరోజులుగా ఉచిత బస్సు ప్రయాణం గురించి వివరాలు సేకరించామన్నారు. సరిపడా బస్సులు లేక, బస్సులు రాక ఉచితంగా ప్రయాణించే మహిళల పాట్లు దారుణంగా ఉన్నాయన్నారు.

## ఎల్.కోట ఎస్.ఐగా గోపాలరావు

లక్కవరపుకోట, జనవరి 13 ప్రభాతవార్త



లక్కవరపుకోట మండల సబ్ఇన్స్పెక్టర్గా గోపాలరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస .ఐగా పని చేసిన ముకుందరావు అనకాపల్లికి బదిలీ కావడంతో విజయనగరం వన్టౌన్ ఎస్.ఐగా పని చేసిన ఆర్.గోపాలరావు ఎల్.కోట బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడం కోసం సిబ్బంది సహకారంతో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం ముందు వెళతానన్నారు. సంక్రాంతి, ఇతర పండుగల నెపంతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి విజేత పురిటిపెంట-2

గజపతినగరం, జనవరి 13 ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రికెట్ పోటీల్లో పురిటిపెంటలో 2 జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఫైనల్ పోరులో గంగచోళ్ళపెంట జట్టుకు చిత్తుగా ఓడించిన పురిటిపెంట2 జట్టు మండల స్థాయి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్ పోరులో 28 పరుగులు అదిత్యతతో గెలుపొందింది. ఉదయం గంగచోళ్ళపెంట, పాతబగ్గాం క్రికెట్ జరిగిన సమీఫైనల్లో మ్యాచ్లో గంగచోళ్లపెంట విజయం సాధించగా రెండో సమీఫైనల్లో మ్యాచ్లో పురిటిపెంట, లోగిశ జట్టు మధ్య జరుగుగా పురిటిపెంట గెలుపొందింది. దీంతో ఫైనల్ పోరులలో పురిటిపెంట, గంగచోళ్ల పెంట తలబడ్డాయి.

## గ్రామాల్లో తాగునీరు కష్టాలు లేకుండా చర్యలకు శ్రీకారం

### జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



గుర్ల, జనవరి 13 ప్రభాతవార్త

గ్రామాల్లో తాగునీరు కష్టాలు లేకుండా జలజీవన్ మిషన్ ద్వాఆర చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్మన్ చిన్నశ్రీను తెలిపారు. శుక్రవారం పాలవలస గ్రామంలో ఇంటింటికి కొళాయలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ ముందుగా బోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో అక్కచెల్లమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం నేడు గ్రామంలో జలజీవన్ మిషన్ కార్యక్రమం సుమారు 80 లక్షల వ్యయంతో ఇంటింటికి కొళాయిలు అందించామని తెలిపారు. అదేవిధంగా గ్రామాల రూపురేఖలు మార్చి గ్రామంలోనే ప్రభుత్వ సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని మీరందరూ ఎప్పుడు అండగా నిలవాలని కోరారు. మౌళిక సదుపాయాలు కల్పనకు అన్ని విధాల అభివృద్ధి చేయడానికి లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, సన్యాసినాయుడు, పలాన నియోకజవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశ్రలకులు పులిరాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా పశుసంవర్ధకశాఖ ఛైర్మన్ బెల్లాన బంగారునాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్ముస్వామినాయుడు, స్థానిక సర్పంచ్ కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడుబండి మాకొద్దు ఆయనకు టిక్కెట్ ఇస్తే రాజీనామాలు చేస్తాం

శృంగవరపుకోట, జనవరి 13 ప్రభాతవార్త



ఎమ్మెల్యే కడుబడి మాకొద్దు ఆయనకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తే సహకరించేది లేదని అవసరమైతే రాజీనామాలు చేస్తామని నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం మరోకసారి స్పష్టం చేసింది. శనివారం ఎస్.కోటలోని సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో ఎమ్మెల్యే కడుబండి వ్యతిరేక వర్గం సమావేశం నిర్వహించారు. ఎస్.కోట ఎంపిపి సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలలో కడుబండి స్థానికేతరుడైనా పార్టీ విజయం కోసం అధినేత జగన్ ఆదేశాలు మేరకు కష్టపడి పని చేసి ఎమ్మెల్యే టిక్కెట్ను సాధించామని అయితే గెలిచిన తరువాత ఎమ్మెల్యే కడుబండి నాయకులు, కార్యకర్తలను పట్టించుకోలేదని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు కనీసం సమాచారం అందించడం లేదని ప్రోటకాల్ పాటించలేదన్నారు. ఎమ్మెల్సీ రఘురాజు వ్యక్తుల మంటూ ఎమ్మెల్యే కడుబండి పార్టీలలో వర్గ విబేదాలు సృష్టిస్తున్నారని అంతేకాకుండా ఏ పని కోసమైనా ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళితే ఎమ్మెల్సీ వ్యక్తులు వస్తే ఏ పని చేయవద్దని సంబందిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అదేవిధంగా గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వద్దకు వెళితే వర్గం పేరిట మమ్మల్ని కించపరిచే విధంగా అహంకార దోరణితో కటుబండి మాట్లాడుతున్నారని దేవన వ్యక్తం చేశారు. అదిష్టానం మరోసారి ఆలోచించాలని మా అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని నియోజకవర్గంలో పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద ఎమ్మెల్యే కడుబండిపై వ్యతిరేకవర్గం మరోసారి అసమ్మతి వాణి వినిపించింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివధ హోదాల్లో ఉన్న పలువురు డైరెక్టర్లు, ఎంపిపి, జడ్పీటీసీలు, మాజీ ఎంపిపి, సర్పంచ్, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్, ఎంపిటిసి నాయకులు, కార్యకర్తలు, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## 33వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె



బలిజిపేట, జనవరి 13 ప్రభాతవార్త

అంగన్వాడీల సమ్మె 33వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో శనివారం బలిజిపేట మండల కేంద్రంలోని సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీలు చీరలతో ఉరి వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు కె.బాలమ్మ, సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యదోరణితో కక్ష సాధింపు విధానాలు అవలంబిస్తున్నదని చర్చిలకు పిలిచి అంగన్వాడీలను అవమానపరిచి బెదిరింపులకు దిగింది. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి విధానాలు మంచివి కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని లేనిచో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. అంగన్వాడీలు ఇదే పట్టుదలతో భవష్యత్ ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు యూనియన్ నాయకులు ఇందిర, స్వర్ణ గౌరమ్మ, శారద, సావిత్రి, కృష్ణవేణి, పద్మావతి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## 290 మందికి కళ్లద్దాలు పంపిణీ

కొత్తవలస, జనవరి 13 ప్రభాతవార్త



వియ్యంపేట పిహెచ్సి పరిధిలో 8 సచివాయాలలో 290 మందికి జగనన్న ఆరోగ్యసురక్ష హెల్త్క్యాంపులో 335 మందికి గాను 290 మందికి కళ్లద్దాలు వచ్చినట్లు, మిగతవారికి వస్తాయని అప్తాలమిక్ అధికారి సి.హెచ్. ఈశ్వరరావు తెలిపారు. 35 మంఇకి కేటారాక్ట్ కేసెస్ సర్జరీకి స్క్రీనింగ్కి ఎంపిక కాగా 28 మందికి శంకర్ పౌండేషన్ ఆసుపత్రిలో సర్జరీలు జరిగినట్లు తెలిపారు. తుమ్మికాపల్లిలో సర్పంచ్ విరోతి కొండలరావు 39 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారావు, హెచ్.ఎస్.ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఈశ్వరరావు, ఎ.ఎన్ఎం, ఆశవర్కర్స్ వెంకటలక్ష్మి, దత్తి లోఇమ్మలు పాల్గొన్నారు.

## బోగి మంటల్లో ఏమి వేయకూడదు



గరుగుబిల్లి, జనవరి 13 ప్రభాతవార్త

సూర్యడు దక్షిణాయనంలో ఉండే చివరి రోజు బోగి. ఈ రోజు చలి తరాస్థాయిలో ఉంటుంది. కాబట్టి బోగిమంటలు వేసుకోమని సూచిస్తుంటారు. బోగినాటికి ఉదృతంగా ఉండే చలి వల్ల క్రిమికీటకాలు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి బోగిమంటలు వాతావరణంలోకి కాస్త పచ్చదనాన్ని నింపుతాయి. పైగా సంక్రాంతి నాటికి పంట కోతలు పూర్తవడంతో పొలాల నుంచి పురుగు, పుట్రా కూడా ఇల్ల వైపుగా వస్తాయి. వీటిని తిప్పి కొట్టేందుకూడా బోగి మంటలు ఉపయోగపడతాయి. బోగిమంటలు అంటే కేవలం చలిమంటలు కాచే అగ్నిని ఆగ్నిని ఆరాదించుకునే ఒక సందర్భం. కాబట్టి బోగిమంటలు వేసుకునేందుకు పెద్దలు కొన్ని సూచనలు అందిస్తుంటారు. హోమాన్ని ఎంత పవిత్రంగా రాజేస్తామో బోగిమంటలు అంతే పవిత్రంగా రగిలించాలి. బోగి మంటల్లో రబ్బర్, ప్లాస్టిక్, పెట్రోల్, కిరసనాయిల వటి పదార్ధాల నుంచి వెలువడే పొగతో ఉపిరితిత్తులు పాడవ్వడమే కాకుండా పర్యావరణం కలుషితం కావడం ఖాయం. పాత కలప, ఎండి కొమ్మలు వంటి సహజమైన పదార్ధాలతో బోగిమంటలు వేసుకోవాలి.

## నవజీవన్లో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

విజయనగరం అర్బన్/సాలూరు, జనవరి 13 ప్రభాతవార్త



సాలూరు పట్టణ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్నఫ నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా అమ్మసేవా సొసైటీ వారి ఆర్థిక సహాయంతో హాస్టల్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) ఐఆర్అండ్డిఎస్ అధ్యక్షురాలు చిక్కాల స్వాతి, ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. శనివారం ఉదయం నిరన్వహించిన ఈ కార్యక్రమంలో వృద్దులకు, విభిన్న ప్రతిభవంతులకు అసరాలేని కుటుంబాలకు రోగులకు అలాగే దివ్యాంగులకు సుమారు 50 కుటుంబాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎన్సిసి కల్యాణ్రామ్, అమ్మసేవా సొసైటీ ట్రెజరర్ పురుషోత్తం చేతుల మీదుగా నిత్యావసర సరుకులు అందించారు. అంతరం కల్యాన్ మాట్లాడుతూ అమ్మ సేవ సమితి ఎందరో పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు అలాగే పేద కుటుంబాలను ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేస్తుంటారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హ్యూమన్ రైట్స్ ప్రదాన కార్యదర్శి పాండ్రంకి సంతోష్కుమార, కృష్ణారావు, స్పందన, దివ్యాంగుల అద్యక్షుడు సురేష్, యూత్ క్లబ్ పౌండర్ అశ్విని, డి.సురేంద్ర, సత్యనారాయణ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన కోళ్ల

శృంగవరపుకోట, జనవరి 13 ప్రభాతవార్త



మండలంలోని సీతంపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శనివారం ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రారంభించారు. ఈ మేరకు క్రీడాకారులకు కోళ్ళ 50 టీ షర్టులను పంపిణీ చేశారు. క్రీడల్లో మంచి ప్రతిభను చాటాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రమణాజీ, ఐటిడిపి రాష్ట్ర కార్యదరి్శ సి.హెచ్ కిరణ్, పట్టణ టీడీపీ అద్యక్షుడు కె.మల్లేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రోహన్కుమార్, కాళిదాసు, వాసు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## సుఖసంతోషాలు వెల్లి విరియాలి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి



సంక్రాంతి పండుగ శుభవేళ రాష్ట్రంలో సుఖసంతోషాలు వెల్లివెరియాలని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి లోగిళ్లు, బోగబాగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో నిండి ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు సమర్థవంతమైన పరిపాలన వలన ప్రజలంతా ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. సంక్రాంతి రైతు పండుగ అని పంటలు బాగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉందని రైతాంగం కూడా ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

## ప్రతీ ఇంటా సంక్రాంతి వెల్లివిరియాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త



సంక్రాంతి పుణ్యకాలం ప్రతి ఇంట సంతోషాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆకాంక్షించారు. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడాన్ని మరక సంక్రాంతి అంటారని ఈ పుణ్యదినాన్నే సంక్రాంతిగా తెలుగువారు జరుపుకుంటారని ఆమె తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో ఆనందోత్సవాల నడుమ మూడు రోజుల ఘనంగా జరుపుకునే ఈ పండుగ మధు స్మృతులను మిగల్చాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు బోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ సక్రమంతా అందుతున్నాయని రైతులకు వెంటవెంటనే దాన్యం డబ్బులు జమ అవుతున్నాయని, జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

## పిఎం జన్మాన్లో పివిటిజిల శతశాతం నమోదు

పాచిపెంట, జనవరి 13 ప్రభాతవార్త



పిఎం జన్మాస్లో పివిటిజిల శతశాతం నమోదు లక్ష్యంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ నిశాంత్కుమార్ అన్నారు. సీఎం జన్మాస్ ప్రదానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ కార్యక్రమం మండలంలో పనుకువలస గ్రామంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పివిటిజిలు అభివృద్ధికి దూరంగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం సీఎం జగన్ మాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. మిషన్మోడ్లో మహా అభియాన్ కార్యక్రమం చేపడుతూ ప్రతి పివిటిజికి త్రిపి పథకం అందాలని నిర్ణయించిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉజ్వల యోజన పథకం కింద నమోదు కావాలని తద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్ లబిస్తుందన్నారు. ఏడాదికి 12 సిలిండర్లు 30 శాతం రాయితీ మీద లబిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి మిషన్ ప్రధాన మంత్రి అవాస్యోజన పిఎం ఉజ్వల యోజన, పీఎం విశ్వకరమ్మ, పిఎం కిసాన్సమాన్, కిసాన్ క్రెడిట్ కార్డు పిఎం పోషన్ అభియాన్, హర్ఘర్జల్ జీవన్మిషన్, జన్ధన్ యోజన, అటల్ పెన్షన్యోజన తదితర పథకాలు అవగాహన సదస్సులు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన అన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మాజీ జడ్పీటీసీ మంచాల పారమ్మ మాట్లాడుతూ గిరిజనులకు ఐటిడిఏ ద్వారా గతంలోలాగే రాయితీలు అందించాలని, గిరిజన సాంప్రదాయం కనుమరుగుకాకుండా కొనసాగించాలన్నారు. సర్పంచ్ సి.హెచ్ సీతారాం కృష్ణ మాట్లాడుతూ 160 పోడు పట్టాలు అందించడం పట్ల అభినందించారు. స్మశాన వాటికలకు రహదారులు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారికి అనుసందాన రహదారులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వైద్య ఆరోగ్యశాఖ, పౌర సరఫరాల శాఖ, వ్యవసాయశాఖ తదితర శాఖలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, ఎంపిపి బడ్నాన ప్రమీసల, వైస్ ఎంపిపి ఎం.నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి జగన్నాథరావు, జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర రామచంద్రరావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజీ, జిల్లా వ్యవసాయ అధకిఆరి కె.రాబర్ట్పాల్, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

వేపాడ, జనవరి 13 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ సహకారంతో ప్రత్యేకంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు మహిళలను బాగా ఆకట్టుకున్నాయి. వేపాడ మండలం వల్లంపూడి గ్రామ సచివాలయం వద్ద టీడీపీ మండల అధ్యఓఉడు గొంప వెంకటరా3వు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో మండలంలోని 29 గ్రామ పంచాయతీల నుంచి 84 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొంప కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదు మండలాల్లో కన్నా అధిక సంఖ్యలో మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నందుకు హృదయపూర్వక అభినందలు తెలిపారు. హిందూ సంప్రదాయ బద్దంగా సంక్రాంతి పండుగు మూడు రోజులు కార్యక్రమాలు చేసుకోవడం చాలా ఆనందదాయకమన్నారు. మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా చలుమూరి చిట్లితల్లికి ఎనిమిది వేల రూపాయలు నగదు, రెండో బహుమతిగా వేపాడ గ్రామానికి చెందిన కొట్యాడ గోవర్ణికి ఐదు వేల రూపాయలు, మూడవ బహుమతిగా వల్లంపూడి గ్రామానికి చెందిన జనపరెడ్డి భవనాకి మూడు వేల రూపాయలు, నాలుగు బహుమతి తాడి రూపకి రెండు వేలరూపాయు ఐదు బహుమతికి ఏడువాక దనలక్ష్మి రెండు వేల రూపాయలు నగదును ఆయన చేతుల మీదుగా అందజేశారు. మండలస్థాయి పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

మెంటాడ, జనవరి 13 ప్రభాతవార్త



మండలంలో బిరాసాడ వలస గ్రామంలో అక్రమంగా మద్యం సీసాలు 18 తరలిస్తున్న వ్యక్తిని ముందుస్తు సమాచారం మేరకు సిబ్బందితో అదుపులోకి తీసకున్నామన్నారు. అతని వద్ద నుంచి 18 మద్యం సీసాలు స్వాదీనం చేసుకుని కేసు నమోదు ఏశామని ఎస్.ఐ తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## ప్రతీ ఒక్కరికి సొంతంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

రామభద్రపురం, జనవరి 13 ప్రభాతవార్త



అర్హులైన ప్రతీ ఒక్కరికీ సొంతంటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన కొనసాగుతుందని స్థానిక ఎమ్మెల్యే శంబగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శనివారం ఉదయం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావుతో కలిసి ఇంటి స్థలాల పట్టాలను డిపట్టాభూములను క్రమబద్ధీకరణ చేస్తూ భూ హక్కు పట్టాలను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఎన్నికల ముందు హామీలచిఇ్చ వాటిని మరచిపోకుండా నూటికి నూరు శాతం అమలు చేశారనా్రు. నవరత్నాలు సంక్షేమ పథకాలతో పాటు గతంలో ఎటువంటి పథకం మంజూరు కాని సొంత స్థలంలేని అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. హెచ్డిటి సుబ్బారావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ రాయు, జెసిఎస్ కన్వీనర్ చింతల సింహచలంనాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బెల్లాన ప్రసాద్, మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు పత్తిగుళ్ళ ఏకనాద్, పాల్గొన్నారు.

## నిరుపేదలకు రాఘవ మాస్టారు వితరణ

పార్వతీపురం, జనవరి 13 ప్రభాతవార్త



ప్రతి యేడాది మాదిరి ఏడాది కూడా పార్వతీపురం పట్టణ 20 వారు క్రాలేటి వారి వీధికి చెందిన వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు, విద్యా సామాజికవేత్త అయిన కేతిరెడ్డి రాఘవ మాస్టార్ తన సమీప ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు చీరలను పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శనివారం తన నివాసం వద్ద అత్యంత నిరుపేదలకు దాదాపు వంద మందికి చీరలను పంపిణీ చేసి వారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిరుద్యోగిని అయినప్పటికీ సమాజ సేవా దృక్పథం ఏడాది పాటు తాను కష్టపడ్డ సంపాదనలో ఎంతో కొంత పేదలకు చేయూతనివ్వడం ద్వారా తన తల్లిదండ్రుల ఆత్మ సంతృప్తి చెందుతున్న విశ్వాసంతో వారి జ్ఞాపకార్థం పండుగ పూట ఈ కార్యక్రమాన్ని గత 15 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు ప్రైవేటులో తన వద్ద చదువుతున్న మరో 15 మంది పేద విద్యార్థులకు దుస్తులు కూడా సమకూర్చినట్లు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తన ఆత్మకు శాంతి భగవంతుని ఆశీస్సులు తన కుంటుంపై పెరుగుతాయన్న నమ్మకంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జగనన్న బి.సీ కాలనీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

బాడంగి, జనవరి 13 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శనివారం సాయంత్రం రావివలస గ్రామంలో జగనన్న బి సి కాలనీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రావివలస గ్రామ ప్రజల కోరిక మేరకు కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే శంబగి సోదరులకు స్థానిక సర్పంచ్ వైసిపి నాయకులుల దుశ్శాలువతో ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, వైస్ ఎంపిపి బొమ్మినాయని రమేష, సర ంచ్ గణేష్రాజు, ఎంపిటిసి సింహచలం, మండల పార్టీ అధ్యఓఉడు బొమ్మినాయని వెంకటరనాయుడు, కన్వీనర్ శంకరరావు మాజీ సర్పంచ్ ఆనందరావు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతిబింబాలు రంగోళి పోటీలు

విజయనగరం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి



సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు ఇలపై రంగుల హరివిల్లులు రంగోళీ పోటీలు శనివారం ఉదయం ఆనందగజపతి ఆడిటోరియంలో వాజీ చానల్ నిర్వహించిన రంగోళి పోటీలు మంత్రముగ్దులను చేశాయి. రమణల మునివేలి ఒకనలు తలిగిన ముగ్గు పొడులు మట్టిపై పడి మనోహర చిత్రాలుగా రూపుదిద్దుకున్నాయి. సీజనాత్మకతకు అద్దం పట్టాయి. పల్లె అందాలు, సంక్రాంతి సొగసులు ప్రస్ఫుటమయ్యాయి. శనివారం ఆనందగజపతి ఆడిటోరియంలో వాజీ చానల్ నిర్వహించిన రంగోలి పోటీలకు అతిదిగా విచ్చేసిన ప్రముఖ టీవీ సినీ నటి పూజామూర్తి (గుండమ్మ కథఫేమ్) సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముగ్గు వేయడం మన సంప్రదాయంలో ఒక భాగమని, మగువల చేతుల్లోంచి అలవోకగా నేలపైకి జాలువారి, చూపరులను కట్టిపడేసిన ఆద్భుతమైన అందమైన ఒక నైపుణ్య ముగు ంగ అని అన్నారు. ముగ్గులు మగువల ప్రతిభకు తార్కాణాలని, ముగ్గులు మన సంస్కృతిలో పెనవేసుకోయాయయన్నారు. వాజీ రంగోలీ పోటీల వద్ద ఇక్కడ వాతావరణం చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చేసిందని పేర్కొన్నారు. ఒక్కో ముగ్గు ముగ్ధమనోహారంగా రూపుదిద్దుకుందని రంగు రంగులను రంగరించకుని సరికొత్త కళను ఆవిష్కరించాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వాలజీ చానల్ మేనేజింగ్ డైరెక్టర గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 28 ఏళ్ళుగా భారతీయ సనాతన సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో భాగంగా మహిళలను ప్రోత్సహించేందుకు రంగోలి పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలి



విజయనగరం, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజలంతా సిరి సంపదలతో సుభిక్షంగా ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా ఈ సంక్రాంతి శుభవేళ సుఖసంతోషాలతో వర్థిల్లాలని కోరుకుంటూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలు కలకాలం నిలుపుకోవాలని కోరారు. రైతుల వద్ద ఉన్న దాన్యాన్నంతటినీ ప్రభుత్వం కొనుగోలు చేస్తూ, వెంటవెంటనే వారికి డబ్బులు చెల్లిస్తోందని, దీనివల్ల రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఉద్యోగుల దీవెనలు, ప్రజలందరి అండదండలు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి ఎల్లప్పుడూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా పరిషత్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రాంగణాన్ని అందమైన రంగవల్లులతో అలంకరించి పండుగ శోభను కళ్ల ముందుంచారు. సంప్రదాయ జానపద కళలు కనువిందు చేశాయి. జడ్పీ సీఈఓ కె.రాజ్కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో పాటు, కర్నూల్ జిల్లా జడ్పీ ఛైర్మన్ వై. పాపిరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. బోగిమంటలను వెలిగించారు. తప్పెటగుళ్ల కోలాటం, గంగిరెద్దులను, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. మన సంప్రదాయ పిండి వంటలను రుచిచూశారు. సిబ్బందిని అబినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, జడ్పీ సీఈఓ రాజ్కుమార్, డిపిఓ శ్రీధర్రాజు, శ్రీకాకుళం జడ్పీ వైస్ ఛైర్మన్ జగన్మోహనరావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎఎల్ఎస్ రాజు, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ కె.వి.సూర్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవదాయ దర్మదాయశాఖ

గరుగుబిల్లి, జనవరి 13 ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానాలు ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా శ్రీ స్వామివారికి, అమ్మవారికి ఆలయ అర్చకులు వి.వి.అప్పల చార్యులు వారి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా అదిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా శనివారం దళాయివలస గ్రామం నుంచి గుపల్లి శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో సుమారు వంద మంది భక్త బృందం వారి గ్రామ నుంచి స్వామి సన్నిధికి కాలినడకన వచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. శ్రీ స్వామి వారి సన్నిదిలో భజన కార్యక్రమం నిర్వహించారు. దాతలు గుళ్లపలి శ్రీనివాసనాయుడు నారాయణమ్మ దలాయివలస గ్రామ వారు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి.సూర్యనారాయణ అన్ని చేశారు. అలాగే 14న బోగి పండుగ దనుర్మాస ఉత్సవాలు ముగింపు సందర్భంగా గోదాదేవి అమ్మవారి కల్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఆలయ దర్మకల మండలి ఛైర్మన్ శ్రీమ్రాపు సత్యనారాయణ, దర్మకర్ల మండలి సభ్యు గౌరీ శంకర్ పాత్రో కుసుమూరు సాగర్, గండేడ సింహచలం నాయుడు పాల్గొన్నారు.

empty file:Layout 1 1/1/02 7:22 AM Page 1



# ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు: దిల్‌రాజు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మించిన భారీ చిత్రం గుంటూరుకారం... శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటించారు.. భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈచిత్రం తొలిరోజున రూ.94 కోట్ల వసూళ్లను సాధించి, రికార్డు క్రియేట్ చేసింది.. ఈసందర్భంగా శనివారం మీడియా సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడారు.. గుంటూరు కారం.. సినిమా సంక్రాంతికి జనవరి 12న విడుదలైందన్నారు.. మేం ఊహించిన దానికటే గొప్ప స్పందన రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. కలెక్షన్లు చాలా బాగా వచ్చాయన్నారు.. చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఉనన సినిమా రీజనల్ తెలుగు



సినిమా వచ్చిందన్నారు. ప్రేక్షకులు ఎంకరేజ్ చేస్తున్నారని అన్నారు.. కొన్ని చోట్ల మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ ఈవెనింగ్ షోస్ కంతా ఆ టాక్ అంతా సమసిపోయిందన్నారు. చక్కగా ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే పండుగ సినిమా..కుటుంబంతో వచ్చి మహేష్, త్రివిక్రమ్‌గారి సినిమాను ఎంజాయ్ చేయండి అని అన్నారు. పాటలు, ఫైట్స్ సెంటిమెంట్ సహా అన్ని ఎలిమెంట్స్ ఉన్న ఫెస్టివల్ మూవీ అన్నారు.. అందరూ ఎంటర్‌టైన్‌మెంట్ అవుతారనే గ్యారెంటీ మాది అని అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని అన్నారు. రాత్రి ఒంటిగంట షోస్ మిక్స్‌డ్ టాక్ వచ్చిందని, నేను క్రాస్ చెక్ చేసుకోవటానికి సుదర్శన్ థియేటర్‌కి వెళ్లి సినిమా చూశానని అన్నారు. మహేష్ బాబుగారి క్యారెక్టర్‌ను బేస్ చేసుకుని చేసిన సినిమా అన్నారు. తల్లీకొడుకు మధ్య ఉండే ఫ్యామిలీ ఎమోషన్ మూవీ కుటుంబం అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసే సినిమా అన్నారు. క్లైమాక్స్‌ల వచ్చే ఎమోషన్ చివరలో వచ్చే సాంగ్ ఇలా అన్నింటిని ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. పండుగ తర్వాత సినిమా ఎంత కలెక్ట్ చేసిందనేది తెలుస్తుందన్నారు.. మరో నాలుగు రోజులు పండుగ ఉంటుందని, బాగుండే సినిమాను ఎవరూ ఆపలేరని అన్నారు.. అది చరిత్ర అన్నారు. ఏటా సంక్రాంతికి నిర్మాతల మధ్య చిన్నపాటి వార్స్ అనేవి జరుగుతుంటాయని, ఇది వ్యాపారం.. ఇక్కడ బిజినెస్ చాలెంజెస్ మాత్రమే ఉంటాయని,ఎవరికి ఎవరూ శత్రువులు లేరని అన్నారు.

## కమల్‌హాసన్ పాన్‌ఇండియా ప్రాజెక్టుకు దర్శకులుగా మాస్టర్స్ అన్బరివ్



ఉలగనయగన్ కమల్‌హాసన్, ప్రస్తుతం దిగ్గజ దర్శకుడు మణిరత్నం డైరెక్షన్‌లో మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్ స్టర్ యాక్షనర్ థగ్ లైఫ్ చేస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ జరుగుతోంది.. మరోవైపు కమల్‌హాసన్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్టు కెహెచ్237కు సంబంధించిన ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది.. ఈ చిత్రానికి ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ అన్బరిన్ (అన్బుమణి, అరివుమణి) దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని కమల్‌హాసన్ తెలిపారు.. ఇద్దరు ప్రతిభావంతులు, వారి కొత్త అవతార్‌లో కెహెచ్ 237 దర్శకులుగా చేరటం గర్వంగా ఉందన్నారు.. మాస్టర్స్ అన్బరివ్.. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌కు తిరిగి స్వాగతం అని ట్వీట్ చేశారు.. కమల్‌హాసన్ ఆర్ మహేంద్రన్ తమ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫోటో షూట్
ఆషికా రంగనాథ్

## అభిషేక్ అగర్వాల్‌కు అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ ఆహ్వానం

అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అగర్వాల్ గురించి పరిచయం అక్కర్లేదు.. ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 వంటి పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన అభిషేక్ అగర్వాల్ పాన్‌ఇండియా స్థాయిలో రూపొందించబడే కొన్ని ఎక్సయిటింగ్ ప్రాజెక్టులను లైన్ అప్‌లో ఉంచారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్నారు.. ఈ మహత్తర



కార్యక్రమానికి ఆహ్వానించబడినవారిలో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్, రెబల్‌స్టార్ ప్రభాస్ వంటి వారు ఉన్నారు.. ఈ ఆహ్వానం అందుకోవటం గౌరవంగా ఉందని పేర్కొన్నారు.. అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించటం గౌరవంగా భావిస్తున్నానని తెలి పారు.. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రానికి వెళ్లి చరిత్రను తిలకించటం గొప్ప భాగ్యమని, నా జీవితం భగవాన్ శ్రీరామునిచే ఆశీర్వదించబడిందని, మర్యాద పురుషోత్తముని అపూర్వ ఘట్టాన్ని చూసే అవకా శాన్ని నాకు కల్పించింది. అంటూ ఆయన ట్వీట్ చేశారు.. ఇది ప్రతి హిందువు , భారతీయుడు గర్వించదగ్గ సందర్భమని అన్నారు. అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జనవరి 22న జరగనుంది.

## కెప్టెన్ మిల్లర్ రిలీజ్ డేట్



నేషనల్ అవార్డు విన్నింగ్ సూపర్‌స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం తెలుగు వెర్షన్ మినహా అన్ని భాషల్లో ఈ విడుదల కానుంది... ఈసినిమా తెలుగు హక్కు లను కొనుగోలు చేసిన ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి , సురేష్ ప్రొడక్షన్స్ జనవరి 25న తెలుగు రాష్ట్రాల్లో కెప్టన్ మిల్లర్‌ను విడుదల చేయను న్నట్టు అనౌన్స్ చేశారు.. అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ఈచిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా విడుదలైన ట్రైలర్ అంచనాలను పెంచే సింది... ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. సురేష్ ప్రొడక్షన్స్ మద్దతుతో కెప్టెన్ మిల్లర్ తెలుగు రాష్ట్రాల్లో భారీస్థాయిలో విడుదల కానుంది.. ాటిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఈసినిమా మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈసినిమా ట్రైలర్, టీజర్ సంచలనం సృష్టిం చాయి.. జి.శరవణన్, సాయి సిద్ధార్థ్‌లు సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. సందీప్ కిషన్, డాక్టర్ శివరాజ్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఖండన

మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి హనుమాన్ సినిమా జనవరి 12న నుంచి ప్రదర్శన కోసం తెలంగాణలోని కొన్ని థియేటర్లు వారితో అగ్రిమెంట్ చేయటం జరిగిందని, కానీ ఆ థియేటర్లవారు ఈ అగ్రిమెంట్‌ను బేఖాతరు చేస్తూ నైజాం ఏరియా థియేటర్లలో ఈసినిమా ప్రదర్శనచేయలేదని తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, గౌరవకార్యదర్శి వైవిఎస్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిషయమై మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్, నిర్మాత నిరంజన్‌రెడ్డిగార్లు ఫిర్యాదు చేయటమైందన్నారు. థియేటర్లు అగ్రిమెంట్ ప్రకారం హనుమాన్ సినిమా ప్రదర్శన చేయకపోవటం వలన డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు అపార నష్టం జరిగిందని, కాబట్టి ఈ థియేటర్లు వెంటనే హనుమాన్ సినిమా ప్రదర్శనున ప్రారంభించటంతో పాటు ఇప్పటి వరకు జరిగిన నష్టం భరించాలని పేర్కొన్నారు. థియేటర్ల వారి ఇలాంటి చర్యల వల్ల తెలుగు సినిమా పరిశ్రమ మనుగడకే ప్రమాదమన్నారు హనుమాన్ సినిమాకు న్యాయంచేయాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కోరుతుందన్నారు.






## 'నా సామిరంగ' నుంచి 'సీసా మూత ఇప్పు' సాంగ్ రిలీజ్

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో బజ్‌ను క్రియేట్ చేసింది.. పోస్టర్లు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది... ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించిన పాటలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి... తాజాగా మేకర్స్ ఈచిత్రం నుంచి సీసా మూత ఇప్పు.. పాటను విడుదల చేశారు. కీరవాణి ఈ పాటను ఫుల్ ట్యాపింగ్ నెంబర్‌గా కంపోజ్‌చేశారు. ఆస్కార్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందించారు.. మల్లికార్జున , రేవంత్, సాయిచరణ్, లోకేష్, హైమత్, అరుణ్ కౌండియా ఈపాటను చాలా హుషారుగా ఆలపించారు.. ఈపాటలో నాగార్జున డ్యాన్స్ మూమెంట్స్ మాస్‌ను కట్టిపడేస్తున్నాయి.. నాగార్జునతో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ కలిసి డ్యాన్స్ చేయటం ప్రేక్షకులకు కనులపండువగా ఉంది.. ఈపాటకు థియేటర్లు దద్దరిల్లిపోవటం ఖాయం అని అంటున్నారు.. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్ కూడిన నా సామిరంగ సంక్రాంతికి రాబోతోంది... ఈచిత్రంలో నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించింది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పతాకంపై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందించారు.. ఈచిత్రం జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్... యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది... ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అద్భుతంగా అలరించి ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. ఈనేపథ్యంలో హీరో తేజ సజ్జ మీడియాతో మాట్లాడారు.**

## నా కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రం

**హను-మాన్ ఇంత గొప్ప విజయం అందుకోవటం ఎలా అన్పిస్తోంది?**

చాలా ఆనందంగా ఉంది.. అన్నిచోట్ల నుంచి మంచి స ్పందన వస్తోంది.. ప్రేక్షకులంతా చాలా గొప్పగా ఆదరిస్తునానరు.. బయట భాషల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంది... నేనెవరో తెలుగు ప్రేక్షకులకు పరిచయం ఉంది. కానీ ఇతర భాషల వారికి నేనెవరో కూడ తెలియదు.. ఇలాంటి వారి నుంచి వస్తున్న గొప్ప స్పందన చాలా సంతోషాన్ని ఇస్తోంది.. ఇంత ఎక్స్‌ట్రార్డినరీ ఓపెనింగ్స్ నెంబర్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది... హనుమాన్ నా కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రంగా నిలిచిపోతుంది.. ఈ విజయం ప్రేక్షకులందరిది.. అందరూ గొప్పగా ఆదరించారు.. మంచి సినిమా వస్తే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారనటానికి హనుమాన్ నిదర్శనం.. ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు.. ఏదో ఒక దైవశక్తి మనల్ని నడుపుతుందని బలంగా నమ్ముతున్నాను.



**హను-మాన్ విడుదలకు ముందు కాస్త ఒత్తిడి వాతావరణం కన్పించింది కదా? అప్పుడు మీ ఆలోచనలు ఎలా ఉండేవి?**

చివరి పది రోజులుగా అసలు ఒత్తిడి తీసుకోలేదు.. ప్రతిది అనుకున్నట్టుగా జరుగుతుందని నమ్మకం పెట్టు కున్నాం.. ఇపుడు థియేటర్స్ ప్రతి ఆటకు పెరుగుతున్నాయి.. ఇది తప్పకుండా నాలుగు వారాలకు పైగా రన్ ఉండేది చిత్రమని ముందే బలంగా నమ్మాం.. ఈ వారం చూడనివారు మరోవారం కచ్చితంగా చూస్తారని భావిస్తున్నాం.

**నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి గారి గురించి?**

మా నిర్మాత నిరంజన్‌రెడ్డిగారు మాపై చాలా నమ్మకం ఉంచారు.. దర్శకుడు, నిర్మాత నమ్మకం చూసి నేను మరో చిత్ర కమిట్ అవ్వలేదు.. ఈ మధ్యలో ఏదైనా చిత్రం చేస్తే దాని ప్రభావం ఎంతో కొంత హనుమాన్‌పై పడే అవకాశం ఉంది.. అలాంటి అవకాశం లేకుండా బలంగా నమ్మి హనుమాన్ చేశాను.. ప్రేక్షకులతో కలిసి ప్రీమియర్స్ చూశాను.. వారి అద్భుతమైన స్పందన చూసి నా బరువంతా దిగిపోయినట్టు అన్పించింది.. విజయాన్ని ఆస్వాదిస్తూనే సినిమాను ఇంకా ఎక్కువ మంది ఆడియెన్స్‌కు చేరువ చేయటానికి గురించి ఆలోచిస్తున్నాం.. బెంగళూరు, చెన్నై, ముంబై వెళ్తున్నాం.. యుఎస్ వెళ్లే ఆలోచన కూడ ఉంది.

**షూటింగ్ సమయంలో మీరు మంచి ఇన్‌పుట్స్ ఇచ్చారని దర్శకుడు ప్రశాంత్‌వర్మ చెప్పారు?**

ఒక నటుడిగా లొకేషన్‌లో నాకు ఏదైనా చెప్పాలనిపిస్తే మొహమాటం లేకుండా చెబుతాను.. నాకు అన్పించిందంటే ప్రేక్షకుడికి కూడ అన్పించే అవకాశం ఉంది కదా.. దర్శకుడు ప్రశాంత్‌వర్మగారు ఇన్‌పుట్ ఎవరు చెప్పినా వింటారు. అది ఆయన గొప్పతనం.. అంతిమంగా సినిమా అద్భుతంగా రావటమే అందరి లక్ష్యం.. హనుమాన్‌కి అందరం ఒక టీం వర్క్‌గా పనిచేశాం.

**హనుమాన్ లో బ్రదర్ సిస్టర్ ఎమోషన్ బాగా పండింది... వరలక్ష్మీశరత్‌కుమార్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

వరలక్ష్మీశరత్‌కుమార్‌గారు గ్రేట్ యాక్టర్, పెద్ద యాక్టర్‌తో వర్క్‌చేస్తున్నపుడు నేర్చుకునే అవకాశం ఉంటుంది.. పరస్పర సహకారంతోనే సన్నివేశాలన్నీ చక్కగా వచ్చాయి.

**ఇందులో హనుమాన్ విగ్రహం చూసినప్పుడల్లా చాలా దివ్యమైన అనుభూతి కలిగింది.. అది చేయటానికి ఎన్నిరోజులు పట్టింది?**

ఆ ఒక్కషాట్ కోసం ఆరునెలలు పట్టింది.

**హనుమాన్‌గా చిరంజీవిగారు కన్పిస్తారేమో అని చాలా మంది భావించారు? మీరు సంప్రదించారా?**

చిరంజీవిగారికి హనుమాన్ ప్రాజెక్టు గురించి తెలుసు.. మా ఉద్దేశ్యం కూడ చిరంజీవిగారికి తెలుసు.. (నవ్వుతూ), హనుమాన్ విషయంలో చిరంజీవిగారు చాలా ఆనందంగా ఉన్నారు. 12వ తేదీన కంగ్రాట్స్‌మై బాయ్ సో ప్రౌడ్ ఆఫ్‌యు..అని అభినందనలు తెలుపుతూ నాకు మెసేజ్ పెట్టారు.

**హరిగౌర నేపథ్య సంగీతానికి మంచి స్పందన వస్తోంది. థియేటర్‌లో చూసినప్పుడు ఏమన్పించింది?**

ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ అండి.. కొన్ని సీన్స్ చూస్తూ డివైన్ ట్రాన్స్‌లోకి వెళ్తున్నారు ఆడియెన్స్.. హనుమాన్ సినిమా మేం చేశామని అనుకోవటం లేదు. హనుమాన్ మాకు జరిగింది .

**ఈచిత్రం జర్నీలో మీరు నేర్చుకున్నది ఏంటి?**

ఓపికగా ఉండటం నేర్చుకున్నాను.. (నవ్వుతూ)

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**

ఒక సినిమా షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. త్వరలో అనౌన్స్ చేస్తాం.

## విశ్వశాంతి నగర్ కాలనీలో అడ్డగోలుగా నిర్మాణాలు!

### మున్సిపాలిటీ అధికారులు అనుమతులు ఇవ్వడంతో అడ్డగోలుగా నిర్మాణాలు -డ్రైనేజీ లేకపోవడంతో రోడ్లపైనే మురికినీరు -అంటువ్యాధులకు బలిఅవుతున్న స్థానికులు -నిమ్మకు నిరోత్తినట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ సిబ్బంది -మున్సిపాలిటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు



రాజాం, జనవరి 12, ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విశ్వశాంతి నగర్ కాలనీలో మున్సిపాలిటీ అధికారులు అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడంతో, కాలనీలో నిర్మిస్తున్న నిర్మాణదారులు అడ్డగోలుగా కట్టడాలు చేపడుతున్నారు. ఇలా కట్టడాలు నిర్మించడంతోఈ ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరు రోడ్లపై వస్తుండడంతో ప్రాంత వాసులు అనేక అంటూ రోగాలకు బలి అవుతున్నామని తెలిపారు. పలుమార్లు స్థానిక మున్సిపల్ కమిషనర్ కు మొరపెట్టుకున్న తూతూ మంత్రంగా వచ్చి చూసి వెళ్లడంతో తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ అధికారులు తీరుపై ప్రాంత వాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## లింగాలవలసలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

రేగిడి, జనవరి 13, ప్రభాతవార్త



మండలం పెద్ద లింగాలవలస గ్రామంలో లింగాలవలస యూత్ ఆధ్వర్యంలో శనివారం నుండి మూడు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ ఆధ్యాత్మిక కార్యక్రమంతో పాటు జాతీయ గీతం ఆలపించి ఘనంగా ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమమునకు గ్రామ సర్పంచ్ గొరజాన అప్పలనాయుడు, ఎంపీటీసీ రెడ్డి నరసింగరావు, గ్రామ పెద్దలు, హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సాధారణంగా టోర్నమెంట్ అంటే పలు గ్రామాల నుండి వచ్చి ఆడుతారని కానీ తమ గ్రామాన్ని తమ కుటుంబంగా భావించి క్రికెట్ టోర్నమెంట్ తమ గ్రామంలోని ఉన్న యూత్ తోనే పెట్టే ఆలోచనతో అన్నదమ్ముల ఐక్యత ఉండే విధంగా చాటిచెప్పి ఈ విధంగా టోర్నమెంట్ పెట్టే ఆలోచన లింగాలవలస యూత్ కు రావడం సోచనీయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. నిర్వాహకులు నెల్లి రామకృష్ణ, కోడి అప్పల నాయుడు, రామకృష్ణ, నాగరాజు, వెంకటేష్, సతీష్‌లు మాట్లాడుతూ శనివారం నుండి మూడు రోజులు ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా ట్రోఫీతో పాటు ఐదు వేల రూపాయలు నగదు అలాగే రెండవ బహుమతి రన్నర్ విజేతగా ట్రోఫీతో పాటు మూడు వేల రూపాయలు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ వీక్షించేందుకు పలు గ్రామాల నుండి యువత హాజరయ్యారు. లింగాలవలస ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఈనాడు విలేఖరి కుటుంబానికి కొండ్రు పరామర్శ



రేగిడి, జనవరి 13, ప్రభాతవార్త

మండలం ఉప్పర నాయుడు వలస గ్రామానికి చెందిన ఈనాడు సీనియర్ విలేకరి గొర్లే అప్పలనాయుడు తండ్రి గొర్లే సింహాద్రి నాయుడు ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి కొండ్రు మురళీమోహన్ రేగిడి మండల టిడిపి అధ్యక్షుడు కిమిడి అశోక్‌తో పాటు పలువురు టిడిపి సీనియర్ నాయకులతో కలిసి అప్పలనాయుడు కుటుంబాన్ని కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉండే ఆయన చనిపోవడం బాధాకరమని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. కొండ్రు తోపాటు రేగిడి మండల టిడిపి మండల అధ్యక్షులు కిమిడి అశోక్, మాజీ జడ్పిటిసి ఉషారాణి, ఉంగరాడ సర్పంచ్ భుజంగరావు, అంబకండి సర్పంచ్ లక్ష్మీ రాంబాబు, మహేష్, ధర్మారావు, రామినాయుడు, కోటి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఇతర మండలాల పలువురు నాయకులు, తదితరులు ఉన్నారు.

## సంక్రాంతిని పురస్కరించుకొని నిరుపేదలకు 'చారిటీ బాక్సు' సాయం

### బియ్యంతో పాటు15 రకాల వస్తువులు



శ్రీకాకుళం, జనవరి 13, ప్రభాతవార్త

సంక్రాంతిని పురస్కరించుకొని 'చారిటీ బాక్సు' ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నిరుపేదల కు నిత్యావసరాలు అందజేశారు. విశాఖపట్నం, తుని, శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, బాపట్ల జిల్లాలోని మార్టూరులో ఈ వితరణ చేపట్టారు. విశాఖపట్నం సిటీలో ప్రధానంగా పాత పోస్టాఫీసు దగ్గర నివాసం ఉంటున్న పేదలకు, ఎంవీపీ కాలనీ, పెదవాల్తేరు, తాటిచెట్లపాలెం, శివాజీపాలెం తదితర ప్రాంతాలలో ఎంపిక చేసిన నిరాశ్రయులకు నిత్యావసరాలు అందజేశారు. ఒక్కో కిట్లో 15 రకాల వస్తువులు, 15 కేజీల బరువు గల సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్సు ప్రతినిధులు చెక్కా రమాదేవి, దొలారు శంకరరావు మాట్లాడుతూ తెలుగు లోగిళ్లలో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎంతో ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా ఈ పండుగ మూడు రోజులు అందరూ హ్యాపీగా గడుపుతారని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత దయనీయంగా జీవనం గడుపుతున్న కుటుంబాలను ఎంపిక చేసి ఈ నిత్యావసరాలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా చారిటీ బాక్సు ప్రతినిధి తాడికొండ కరుణాకర్ మాట్లాడుతూ చారిటీ బాక్సు ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు నిరుపేదల ఆకలి తీర్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో చారిటీ బాక్సు తరఫున సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అమలాపురంలో కొప్పుల భాస్కరరావు ఆధ్వర్యంలో నెలలో రెండు సార్లు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలోని నిరుపేద విద్యార్థి చదువు బాధ్యతను చారిటీ బాక్సు తీసుకుందన్నారు. అందులో భాగంగా రెండో ఏడాది కాలేజీ ఫీజు 36 వేలు చెల్లించామన్నారు. ప్రకాశం జిల్లాలోని ఓ దివ్యాంగుడికి 30 వేలు విలువ చేసే ఎయిర్ ఫిల్లింగ్ మిషన్ అందజేశామన్నారు. ఇటీవల రెండు కుటుంబాలకు కుట్టు మిషన్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మో నూకరాజు, శ్రీ.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు సీఎం జగనన్న కృషి...

హిరమండలం, జనవరి 13, ప్రభాతవార్త



భారత రాజ్యాంగనిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయసాధన కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ బడుగు బలహీన వర్గాల రాష్ట్ర ప్రజలకు సీఎం మేలు చేకూర్చే విధంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని జెసిఎస్ మండలకన్వీనర్ అందవరం వెంకట్ సురేష్, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామ కృష్ణంలు అన్నారు. శనివారం హిరమండలం 3 సచివాల యంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైస్సార్సీపీ శ్రేణులు నాయకులతో సంతకాలు సేకరించి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిసిసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్‌లు మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో 404 కోట్ల రూపాయలతో 150 అడుగులదా బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆవిష్కరణ చేస్తారని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల దేవ ప్రజలకు అంబేద్కర్ ఎన్నో సేవలు అందజేశారని అంబేద్కర్ మహోన్నతమైన, ఆదర్శ నీయమైనవ్యక్తి, శక్తి అని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో పి.అప్పల రెడ్డి, రమణ, జి సురేష్, మీసాల శంకర్, నక్క ఆనంద్, జోగి శ్రీనివాస్, బి తవుడు, గ్రామ వాలంటీర్లు ఉన్నారు.

## సంతకవిటి మండలంలో బట్టల పంపిణీ కార్యక్రమం



సంతకవిటి, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలో మామిడిపల్లి సురవరం మందరాడ సిరిపురం చింతలపేట పల్లి సంతకవిటి జవాం తాలాడ తదితర గ్రామాలలో జెఎంజే గంది మల్లికార్జునరావు ప్రతి సంవత్సరం సంక్రాంతికి బట్టల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా ఈ గ్రామంలో పేదవారికి వస్త్ర దానం చేయడం జరిగింది. మామిడిపల్లి గ్రామంలో తూర్పు కార్పొరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు చేతుల మీదుగా వస్త్ర దానం చేయడం జరిగింది అలాగే చుట్టుపక్కల గ్రామంలో సర్పంచ్ చేతుల మీదుగా ప్రతిదానం చేయడం జరిగింది. ప్రతి గ్రామస్తులంతా ఆ బాబు చల్లగా ఉండాలని దీవెనలు ఇవ్వడం జరిగింది. అలాగే కొన్ని గ్రామాల్లో పాఠశాలను దత్త తీసుకుని అక్కడ వాలంటీర్లు నియమించడం జరిగింది. వాలంటీర్ ద్వారా కొన్ని సేవలను గ్రామస్తులు అందించడం జరుగుతుంది. అలాగే సంక్రాంతి రోజు గ్రామం చుట్టుపక్కల గ్రామాలకు అన్నదానం వస్త్ర ధ్యానం చేయడం జరుగుతుంది.

## అనాథ అక్కా చెల్లెళ్లకు బిగ్ హెల్ప్ సాయం

సంతబొమ్మాళి, జనవరి 13,ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడలో అనాథ అక్క చెల్లెలు కొంచాడ స్వాతి, పల్లవిలకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ మానవసేవలో భాగంగా శనివారం దుస్తులు స్టేషనరీ తదితర వస్తువులు అందజేశారు. మొత్తం రూ.23 వేల విలువైన ఏడాదికి సరిపడే వస్తువులను ఆ ఇద్దరు అక్కచెల్లెళ్లకు అందించారు. వారిద్దరూ చదివి నంత కాలం బిగ్ హెల్ప్ సాయం అందిస్తుందని తెలిపారు. బిగ్ హెల్ప్ చైర్మన్ సివి రాజా, డైరెక్టర్ జయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సన్యాసిపుట్టుగలో క్విజ్ పోటీలు



ఇచ్ఛాపురం, జనవరి 12, ప్రభాతవార్త

మండలం కేసుపురం పంచాయితీ సన్యాసి పుట్టుగ గ్రామమునందు యువ బృందం 6, 7, 8 తరగతి విద్యార్థులకు వివిధ పాఠశాలల నుంచి రప్పించి క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివేకానందుని చిత్రపటమునకు గ్రామ పెద్ద మాసుపత్రి వీరాస్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు యువత దీప ప్రజ్వలన చేసి పూలమాలతో అలంకరించారు. అలాగే క్విజ్ పోటీలకు హాజరైన 22 పాఠశాలల విద్యార్థులను ఎంపిక చేయగా స్క్రీనింగ్ టెస్ట్‌లో పది పాఠశాలలు విద్యార్థులు ఎంపికయ్యారు. ముత్యాలపేట జడ్పీ హైస్కూల్, కవిటి స్కూల్, కెజిబివి జాడపూడి కొలనీ పాఠశాలల విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన మండల విద్యాశాఖ అధికారి కె.అప్పారావు, గ్రామ పెద్ద మాసుపత్రి వీరాస్వామి, విశ్రాంతి ఉపాధ్యాయులు కరగాన ఏకాంబరరావు, బాగా మోహనరావు, బాగా జయపతి, మాస్టర్లకు గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు సన్మానం చేశారు. తదుపరి గ్రామ పెద్దలు యూత్ సభ్యులు గ్రామంలో ఉద్యోగం చేసినటువంటి వాళ్లకి వారి తల్లిదండ్రులకు మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్తు గంగయ్య మాస్టర్, బోర చిన్నారావు, మాసుపత్రి చంద్రశేఖరం, కర్రి సోమేశు, సవాడ గణేషు, నందూరు శ్రీను, యూత్ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న తరానికి యువత రోల్ మోడల్ ఉండాలి

### టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

సంతబొమ్మాళి, జనవరి 13,ప్రభాతవార్త



రాబోయే తరానికి యువత రోల్ మోడల్‌గా ఉండాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. సంతబొమ్మాళి మండలం డీజీపురంలో గంగరాపు రమేష్ కుమార్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ ముగింపు పోటీల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో రోజు రోజుకి క్రీడలు పట్ల ఆసక్తి తగ్గిపోతున్న ఈ తరుణంలో క్రీడలను ప్రోత్సహించిన రామన్న దంపతులు ను అభినందనలు తెలిపారు. మూడు రోజులు పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో 26టీమ్‌లు పాల్గొన్నారు. ప్రథమస్థానంలో సచిన్ స్పోర్ట్స్ క్లబ్ పూండి జట్టు నిలిచింది. అలాగే ద్వితీయ స్థానంలో టెక్కలి గ్రౌండ్ టీమ్, తృతీయ స్థానంలో టెక్కలి అంబేద్కర్ జట్టు విజయం సాధించింది. విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చలమయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోత మధుసూదన రావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు మనబడి సంక్రాంతి కానుక

సంతబొమ్మాళి, జనవరి 13, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని గోవింద పురం, వడ్డీవాడ, నర్సాపురం పంచాయితీల లో వల్లేవలస మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు శని వారం సంక్రాంతి కానుకగా అందజేశారు. ఈ మేరకు 15 రకాల నిత్యావసర సరుకుల తో కూడిన కిట్‌లను నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు, గేదెల శివారెడ్డి, మెండ రామి నాయుడు, ఇప్పిలీ అప్పన్న, బి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంగాంలో వైసీపీ నుంచి టీడీపీలోకి.. పలు గ్రామాల్లో కొండ్రు పరామర్శలు

వంగర, జనవరి 12, ప్రభాతవార్త



మండలంలో వైసీపీ ప్రముఖ వ్యక్తి, మాజీ ఆలయ చైర్మన్ బోను ఆనందరావు, మరికొంత మందితెలుగు దేశంలో చేరారు. శుక్రవారం రాత్రి 8.30గం.ల సమయంలో మాజీ మంత్రి, రాజాం ఇంచార్జీ కొండ్రు మురళీ మోహన్ వారికి కండువా వేసి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం ఈ సమావేశంలో వైసీపీ అక్రమాలపై ఆయన ధ్వజమెత్తారు. అంతకు ముందుగా కొండ్రు మురళీమోహన్ వంగర మండలం కింజంగి గ్రామంలో బలిజ రెడ్డి తిరుపతిరావు, కళింగ బుజ్జిలు ఇటీవల పాముకాటుకు గురైనారు వారి కుటుంబాలను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. అంతేకాకుండా కొనంగిపాడు, చౌదరివలస గ్రామాల్లో గల చౌదరి రాధాకృష్ణ సోదరుడు చౌదరి సూర్యనారాయణ ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇరువాడ గ్రామంలో మూడడ్ల ఈశ్వరరావు ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకున్నందున పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వంగర, రాజాం రూరల్, రేగిడి ఆమదాలవలస, రాజాం టౌన్, రాజాం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాన్ లోకల్ అయినా ఎమ్మెల్యే రెడ్డి శాంతికీ టిక్కట్ ఇస్తే ఓడిస్తాం

### 5మండలాల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల తీర్మానం

పాతపట్నం, జనవరి 13, ప్రభాతవార్త

నియోజకవర్గంలో స్థానిక అభ్యర్థిని రంగలోకి దింపాలనీ, ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, నియోజక వర్గంలో వైఎస్ఆర్సీపీ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించాలని, మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రికావాలనీ వైఎస్సార్సీపీ పార్టీ సీనియర్ నేతలు తీర్మానించారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి కీ ఈసారి మళ్ళీ బరిలోకి నిలిపితే అపజయం తప్పదని హెచ్చరించిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు స్థానిక అభ్యర్థిగా ఏకాభిప్రాయం మేరకు అధిష్ఠానం ప్రకటిస్తే ఖచ్చితంగా విజయం సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో 5మండలాల వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు 300మంది పైగా కలిసి సమావేశమై ఏకాభిప్రాయ తీర్మానానికి ఆమోదం తెలిపారు. గడిచిన కొన్ని దశాబ్దాలుగా స్థానికేతర నాయకుల వల్ల అభివృద్ధి కుంటపడిందన్న అభిప్రాయం మేరకు స్థానికేతర ఎమ్మెల్యేలపై పూర్తి స్థాయి వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ పార్టీ శ్రీకాకుళం జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు అధ్వర్యంలో పాతపట్నంలో సమావేశమైన వైఎస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలు ఏకాభిప్రాయ తీర్మానాన్ని అధిష్టానానికి పంపించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పాతపట్నం, మెళియపుట్టి, హిరమండలం, లక్ష్మి నర్సు పేట, కొత్తూరు మండలాలకీ సంబంధించిన పలువురు సీనియర్ నాయకులు, సర్పంచ్ ఎంపీటీసీల ప్రతినిధులు అందరూ కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతినీ వ్యతిరేకించి అసమ్మతి వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయానికి వ్యతరేకంగా ఎమ్మెల్యే రెడ్డినీ మళ్ళీ బరిలో దింపితే పాతపట్నం నియోజకవర్గం తెలుగదేశం పార్టీ కైవసం చేసుకునే అవకాశం ఉందన్న ఆవేదన మేరకు వీరంతా చర్చించి రాబోయే ఎన్నికల్లో స్థానిక అభ్యర్థిని బరిలోకీ దింపాలని సూచించారు. దాదాపు 35గ్రామాల్లో ప్రజలు వ్యతిరేకించిన రెడ్డి శాంతి మళ్లీ టిక్కెట్ కేటాయించినట్లయితే పరాభవం తప్పదని ఆవేదన వ్యక్తం చేసిన సీనియర్లు స్థానిక అభ్యర్థిగా రిపోర్టులు, సర్వేలు ఆధారంగా పాతపట్నం సీటు కేటాయించినట్లయితే ముచ్చటగా మూడోసారి సైతం వైఎస్ఆర్సిపి పార్టీ పాతపట్నంలో విజయం సాధించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్సిపి కోశాధికారి లోతుగడ్డ తులసి వరప్రసాదరావు గారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని దానికోసం పార్టీ అభివృద్ధి కోసం సమంత కష్టపడి పనిచేస్తామని పాతపట్నం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానిక నాయకులకి అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని ఈ సమావేశం ద్వారా కోరారు. అలాగే హెర్ మండలం ఎంపీపీ ప్రతినిధి మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు మాస్టారు మాట్లాడుతూ స్థానికేతర నాయకులు వల్ల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఎంతో నష్టపోతున్నారని, పాతపట్నం నియోజకవర్గం వెనకబడిందని ఈసారి కచ్చితంగా స్థానికులకే ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్ణయించిన యెడల తామంత కష్టపడి పనిచేసి గెలిపిస్తామని తెలిపారు. అలాగే పాతపట్నం జడ్పిటిసి లింగాల ఉషారాణి మాట్లాడుతూ ఈసారి కచ్చితంగా పాతపట్నం స్థానిక అభ్యర్థికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అది ఇష్టం టిక్కెట్ ఇవ్వాలని కోరారు. అది ఇష్టం ఎప్పటికీ పలుమార్లు సర్వేలు చేయించారని సర్వే ప్రకారం లోకల్ వాళ్ళకి ఇస్తే ఖచ్చితంగా ఈసారి స్థానికులకి గెలిపించి తీరుతామని పాతపట్నం జడ్పిటిసి లింగాల ఉషారాణి తెలిపారు. మెళియపుట్టి మాజీ ఎంపిపి బమ్మిడి జగన్నాథం మాట్లాడుతూ స్థానికులకే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే భారీ మెజారిటీ గెలిపించి తీరుతామని స్థానికేతర నాయకులైతే పార్టీకీ ఓటమి తప్పదని ఆయన అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ స్థానికేతర నాయకులకి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్ణయిస్తే తామంతా సహకరించలేమని పత్రిక ముఖంగా తెలిపారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 16 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

రేగిడి, జనవరి 13, ప్రభాతవార్త



మండలంలోని చాటాయివలస, గుల్లపాడు, పెద్ద సిర్లాం, గ్రామ సమీపంలో ఆయా గ్రామాల తోటల్లో దాడులు జరిపి పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై ఈ.శ్రీని వాస్ తెలిపారు. ఈ మేరకు ఎస్సై శ్రీనివాస్ వివ రాలు తెలుపుతూ గుల్లపాడు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఆడుతున్న నలుగురు వద్ద నుండి రూ.5310 అలాగే చాటాయివలస గ్రామ సమీపంలో ఆడుతున్న ఆరుగురు వద్ద నుండి రూ.20,980లు అలాగే పెద్ద సిర్లాం గ్రామ సమీపంలో ఆడుతున్న ఆరుగురు వద్ద నుండి రూ.56860 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ 16 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు హెచ్‌సి శ్రీనివాస్ పీసీలు శివ, ధనుంజయ్, సిబ్బంది ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## వంగర ఎస్ఐగా వైవీ జనార్ధన్

వంగర, జనవరి 13, ప్రభాతవార్త

వంగర ఎస్ఐగా వైవీ జనార్ధన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా ఎన్నికలు సమయంలో సమస్యత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు, అక్రమ మద్యం, ఇసుక పైన ప్రత్యేక దృష్టి సారించామని, పండగ సమయంలో పేకాట, పందెం కోళ్లు గొర్రె పందేలపై నిఘా పెట్టామని ఆయన అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో కూడా ప్రజలంతా కలసి మెలసి ప్రశాంతంగా ఉండాలని, లేనిపోని కేసుల్లో ఇరుక్కొని సమస్యలు తెచ్చుకోవద్దని ఆయన సూచించారు.

## మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తేనే సమాజ పురోగతి

### పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం, జనవరి 13, ప్రభాతవార్త



మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తే... వారి కుటుంబం తద్వారా సమాజం పురోగమిస్తుందని పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. వివిధ రకాల చేతి వృత్తులు, స్వయం ఉపాధి అంశాల్లో శిక్షణ పొందటం ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడగలరని ఆయన అభిప్రాయపడ్డారు. పాతపట్నంలోని కేఆర్పీ ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు వీలుగా మహిళల కోసం నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని వారి ఆహ్వానం మేరకు సిరిపురం తేజేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆర్థిక స్వావలంబనకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇలాంటి నైపుణ్య శిక్షణలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ఇలాంటి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబానికి ఆదాయాన్ని పెంచాలనేది తన లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ రమణ, సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, లింగాల వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన తాళ్లవలస పలు వైకాపా కుటుంబాలు

కోటబొమ్మాలి, జనవరి 13, ప్రభాతవార్త



నిమ్మాడ తెదేపా క్యాంపు కార్యలయంలో సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామానికి చెందిన పలు వైసిపి కుటుంబాలు రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో శనివారం చేరారు. వారిని అచ్చెన్నాయుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని నమ్ముకొని గత ఎన్నికలలో ఓటు వేసిన ప్రతి నాయకులు సైకో పాలన వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మన ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు. అంతేకాకుండా గ్రామాలు అభివృద్ధి అచ్చెన్నతోనే సాధ్యమని, వైకాపా పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. తాళ్లవలసకు చెందిన వారిలో మార్పు మన్మధరావు, మార్పు సూర్యనారాయణ, గున్న మల్లేష్, బెందాళం కృష్ణ,ప్రగడ నారాయణ, చమళ్ళ రాములు, గున్న పాపారావు, వల్లభ అప్పారావు, దాసరి రమణమూర్తి, గున్న రాము, మార్పు రామారావు, మార్పు రమణయ్య, దాసరి కృష్ణమూర్తి వైకాపా నుండి తెదేపాలో చేరారు. వారితో పాటు రాష్ట్ర తెదేపా బీసీ సెల్ అధ్యక్షులు బోయిన గోవిందరాజులు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు



### - రాష్ట్రానికి పట్టిన జగనాశురుని ఓడించాలి

కోటబొమ్మాళి, జనవరి 13, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, రైతన్నలకు, నిరుద్యోగ యువతి, యువకులకు, వివిధ వ్యాపార వర్గాల వారికి, అధికారులకు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు భోగీ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భోగీ భోగ భాగ్యాలతో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని అలాగే సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి ఇంట్లో సంతోషాలతో మీరు మీ కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని అలాగే ఆయురారోగ్యాలతో మనమందరం ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లుగా రాష్ట్రంలో నష్టం జరగని రంగం అంటూ లేదు. భోగి అంటే అందరికీ భోగ, భాగ్యాలు కలగాలని కోరుకునే పండగ. అలాంటి పండగనాడు రైతు, నిరుద్యోగి, వ్యాపారి అందరూ భవిష్యత్ కోల్పోయి అంధకారంలో ఉన్నారు. అంతేకాకుండా ఈ ఏడాది రాష్ట్రానికి పట్టిన జగనాశుర ఓటమితో రాష్ట్ర ప్రజలందరికి చంద్రన్న సారథ్యంలో అందరికీ భోగ భాగ్యాలు, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ జగనాసుర చీకటి పాలనను రేపటి భోగీ మంటల్లో దహించి వేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు.

## కంచమ్మ తల్లి దేవాలయంలో కోలాటం

కంచిలి, జనవరి 13, ప్రభాతవార్త



స్థానికుల ఇలవేల్పు కంచమ్మ తల్లి దేవాలయంలో శనివారం కంచమ్మ తల్లి గ్రూప్ వారిచే కోలాటం కార్యక్రమం జరిగింది. పండగ సందర్భంగా స్థానిక వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చూడటానికి చాలామంది స్థానికులు తరలివచ్చారు.

## నేడు భోగి పండుగ

వంగర, జనవరి 13, ప్రభాతవార్త

నేడు ఆదివారం వేకువ జామున భోగ, భాగ్యాలనిచ్చే భోగీ పండగలను అంతటా జరుపుకొంటారు. తెలుగు ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో మకర సంక్రాంతి ఒకటిగా చెప్పక తప్పదు. సూర్య దేవుడు ధనస్సు రాశి నుంచి మకరంలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అంటారు. ఈ పండుగకు ఒకరోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. అందుకే దక్షిణాయానంలో పడిన కష్టాలు, సమస్యలన్నీ భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత అని పండితులు చెబుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేస్తారు. ఇదే రోజున సాయంకాలం సమయంలో చిన్నారులపై భోగి పళ్లను పోస్తారు. భోగిరోజు సాయంకాలం సమయంలో బొమ్మలకొలువును కూడా జరుపుతారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, ప్రధాన పండుగలకు ముందు వచ్చే రోజులన్నీ భోగి కిందే భావిస్తారు. మహా శివరాత్రి ముందు శివ భోగి, నరక చతర్దశి అయితే దీపావళి భోగి, మహర్నవమి దసరా భోగి, అంటే పండుగకు ముందు వచ్చే కాలాన్ని భోగిగా పిలుస్తారు. ఇదిలా ఉండగా సరిగ్గా భోగి రోజు మంటలెందుకు వేస్తారు? భోగి రోజున చిన్నారుల నెత్తిన పళ్లను ఎందుకు పోస్తారు? తెల్లవారుజామునే భోగి మంటలెందుకేస్తారు. భోగి పళ్ల విశిష్టతలేంటో తెలుసుకుందాం. పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువు కు భోగి పండుగ అంటే ఎంతో ఇష్టం. గోదాదేవి ధనుర్మాసంలో నెలరోజుల పాటు చేసిన వ్రతానికి మెచ్చి స్వయంగా రంగనాథుడై దివి నుంచి భువికి దిగొచ్చాదంటారు. అందుకే భోగి రోజు తెల్లవారు జామునే నిద్ర లేచి, ఇంటి ముందు కల్లాపి చల్లి, రంగు రంగుల ముగ్గులు వేసి, వాటి మధ్యలో గొబ్బెమ్మలు పెడతారు. భోగ భాగ్యాల 'భోగి'కి ఆ పేరేలా వచ్చింది. భోగి పళ్ల ప్రాముఖ్యతలేంటో తెలుకోవలసి ఉంటుంది. భోగి మంటల విశిష్టత ఈవిధంగా పండితులు చెబుతున్నారు. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణాయానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు, ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. ఈ భోగి మంటల్లో ఆవు పేడతో చేసిన పిడకలు, ఇంట్లోని పాత బట్టలు, పాత చెక్క, పాత వస్తువులను వేస్తారు. మనలోని చెడును తగులబెట్టి, మంచి పెంచుకోవడమే ఈ భోగి మంటల అంతరార్థం.భోగి పేరేలా వచ్చిందంటే భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం, పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదా దేవి లీనమై భోగాన్ని పొందిందని, దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునేనంట ఇంకోవైపు, ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. ఇన్ని విశేషాలున్న ఈరోజును భోగి పండుగగా జరుపుకుంటారు. మకర సంక్రాంతి సోమవారంనాడు జరుపుకుంటారు. సంక్రాంతి అనగా నూతన క్రాంతిగా చెప్పాలి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమాణంగా చెబుతారు. అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. అయితే మనకు పన్నెండు రాశులు ఉన్నాయి. ఆ పన్నెండు రాశులలోకి సూర్యుడు ప్రవేశించే క్రమంలో మనకు పన్నెండు సంక్రాంతులు వస్తాయి. సూర్య సంక్రమణం జరిగేటపుడు సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారు.




# దివ్యాంగ క్రికెటర్ ఆటకు దిగ్గజాలు ఫిదా!



**శ్రీనగర్:** రెండుచేతులు లేకపోయినా క్రికెట్ ఆడుతూ అందరినీ విస్మయానికిగురిచేస్తున్నాడు జమ్ముకాశ్మీర్‌లోని అమీర్ హుస్సేన్. ఎనిమిదేళ్ల వయసులోనే తండ్రి మిల్లులో జరిగిన ఒక ప్రమాదంలో అమీర్ తన రెండుచేతులూ కోల్పోయాడు. అయినా ఆతడు కుంగిపోలేదు. అమీర్‌లోని ప్రతిభను గుర్తించిన ఒక ఉపాధ్యాయుడు ఆతడు క్రికెట్ ఆడేలా ప్రోత్సహించాడు. ఇపుడు ఆతడు పారాక్రికెట్‌లోకి ప్రవేశించాడు. మెడ, భుజం సాయంతో బ్యాట్‌పట్టుకుని బ్యాటింగ్ చేస్తున్నాడు. షాట్లు కొడుతున్నాడు. చేతిని తిప్పివేసినట్లుగానే కుడికాలివేళ్లమధ్య బంతిని ఇరికించుకుని కాలిని తిప్పి బౌలింగ్ వేస్తున్నాడు. 2013నుంచి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్న 34 ఏళ్ల అమీర్ ఇపుడు జమ్ముకాశ్మీర్ పారాక్రికెట్‌జట్టుకు కెప్టెన్.సచిన్ టెండూల్కర్ విరాట్‌కోహ్లీలను ఆరాధించే అమీర్ వాళ్లను కలవాలని కోరుకుంటున్నాడు. ఆతడు క్రికెట్ ఆడుతున్న విడియోని సచిన్ సోషల్ మీడియాలో చూసి స్పందించాడు. అమీర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసావు. నీ విడియో నన్ను ఎంతగానో కదిలించింది. అందులో ఆటపై నీకున్న ప్రేమ అంకితభావం కనిపించాయి. ఏదో ఒకరోజు నిన్ను కలిసి ఆతడిపేరుతో ఉన్న జెర్సీనిబహుమతిగా తీసుకుంటా. క్రీడల్లో రాణించాలనుకునేవారికి లక్షలమందికి ఆతడు స్ఫూర్తిగా నిలిచాడు అని విడియో ఎక్స్‌లో ట్యాగ్‌చేసాడు. అలాగే పారిశ్రామిక వేత్త గౌతమ్ ఆదానికూడా అమీర్ క్రీడాప్రతిభను కొనియాడాడు. తాను అండగా ఉంటానని ప్రకటించారు.

# రీ ఎంట్రీలో చెలరేగిన భువీ!

**కాన్పూర్:** టీమిండియా వెటరన్ పేసర్ భువనేశ్వర్‌కుమార్ ఫస్ట్‌క్రికెట్‌లో రీ ఎంట్రీలోనే చెలరేగిపోయాడు. 2018 జనవరిలో దక్షిణాఫ్రికాతో టెస్టు ఆడిన భువీ ఆరేళ్ల తర్వాత ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి ప్రవేశించి సతానత చాటాడు. రంజీల్లో ఉత్తరప్రదేశ్ తరపున బరిలోకి దిగిన భువనేశ్వర్‌కుమార్ కాన్పూర్ వేదికగా బెంగాల్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 41 పరుగులిచ్చి ఎనిమిది వికెట్లు తీసాడు. ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో భువీ ఎనిమిది వికెట్లు తీయడం ఇదే తొలి సారి. భువనేశ్వర్‌కుమార్ దెబ్బకు బెంగాల్ 188 పరుగులకు ఆలౌట్ అయింది. అంతకు



ముందు బ్యాటింగ్‌చేసిన యూపీజట్టు బెంగాల్ బౌలర్లు మహ్మద్ కైఫ్ నాలుగు వికెట్లు సూరజ్ సింధు మూడు ఇషాన్‌పారెల్ రెండు దెబ్బకు 60 పరుగులకే కుప్పకూలింది. మహ్మద్‌కైఫ్ భారత స్టార్‌పేసర్ మహ్మద్ షమీ చిన్నతమ్ముడు కావడం విశేషం. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగాల్ జట్టును భువనేశ్వర్ వణికించాడు.సౌరవ్‌పాల్‌ను 13పరుగుల వద్ద ఔట్‌చేసాడు. రెండోబంతికే సుదీప్‌కుమార్‌ను ఔట్‌చేసాడు. ఒకే స్పెల్‌లో అనుస్తుప్ మజుందార్, కెప్టెన్‌మనోజ్‌తివారి, అభిషేక్‌పారెల్‌ను ఔట్‌చేసాడు. భువీ దెబ్బకు బెంగాల్ 110 పరుగులకే ఎనిమిది వికెట్లు నష్టపోయింది. సూరజ్‌సింధు జైస్వాల్ తొమ్మిదో వికెట్‌కు 52 పరుగులుజోడించిన మహ్మద్‌కైఫ్ 45 పరుగులతో ఇషాన్‌పారెల్‌తోకలిసి చివరి వికెట్‌కు 26 పరుగులుజోడించాడు. దీనితో బెంగాల్ 128 పరుగుల ఆధిక్యం చాటింది.

# పతంగుల పోటీల్లో సన్‌రైజర్స్ విజయం!

**అహ్మదాబాద్:** సంక్రాంతం పండుగ వేళ అహ్మదాబాద్‌లో నిర్వహించిన పతంగుల పోటీల్లో సన్‌రైజర్స్ విజేతగా వచ్చింది. ఆర్సీబీని ఓడించిన హైదరాబాద్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. తద్వారా ఐపిఎల్‌లోనే కాదు పతంగుల పండుగలో కూడా ఆర్సీబీపై సన్‌రైజర్స్ తన పట్టు చాటుకుంది.

ఈ పోటీల్లో సన్‌రైజర్స్ అభిమానులు భువనేశ్వర్‌కుమార్ చిత్రంతో ఉన్న గాలిపటంతోబరిలోకి దిగితే ఆర్సీబీ ఫ్యాన్స్ కోహ్లీఫోటోతో ఉన్న గాలిపటంతో పోటీల్లో పాల్గొన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ నిర్వహించిన సంగతి తెలిసిందే. స్టార్‌స్పోర్ట్స్ ఐపిఎల్ జట్లతో



ఇండియన్ పతంగ్ లీగ్ నిర్వహించింది. ఈపోరులో ఆయా జట్ల తరపున అభిమానులు పాల్గొన్నారు. అన్నిజట్లు హోరాహోరీగా తలపడిన ఈ పతంగుల పోటీలో హైదరాబాద్ విజేతగా నిలిస్తే ఆర్సీబీ రన్నరప్‌గా నిలిచింది. ఆర్సీబీపై సన్‌రైజర్స్ విజయం సాధించడంతో 2016 ఐపిఎల్ రిపీట్ అయిందని ఫ్యాన్స్ కామెంట్లు చేసారు. ఆ ఏడాది ఐపిఎల్‌ఫైనల్‌లో వార్నర్ కెప్టెన్సీలోని ఆరెంజ్ ఆర్మీ కోహ్లీ కెప్టెన్సీలోని ఆర్సీబీపై గెలిచింది. ఫైనల్‌లోముందు బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ ఏడువికెట్లనష్టానికి 208 పరుగులుచేస్తే బెంగళూరు జట్టు ఏడు వికెట్లనష్టానికి 200 పరుగులుమాత్రమే చేయడంతో సన్‌రైజర్స్ గెలిచిన ఏకైక ఐపిఎల్ టైటిల్ అదే కావడం గమనార్హం.



# గాయంతో మరో పేసర్ ఆటకు దూరం

**న్యూఢిల్లీ:** టీమిండియా ఆటగాళ్లను గాయాలు వెంటాడుతున్నాయి ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, టి20 నంబర్‌వన్ బ్యాటర్ సూర్యకుమార్, ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌లు ఆటకు దూరంగా ఉన్నారు. వీరంతా ఆఫ్ఘనిస్తాన్‌తో స్వదేశంలో జరుగుతున్న టి20 సిరీస్‌కు దూరం అయ్యారు. మరోవైపు వన్డే వరల్డ్‌కప్ 2023 తర్వాత చీలమండ నొప్పితో జట్టుకు దూరమైన సీనియర్ పేసర్ మహ్మద్ షమీకూడా ఇంకా అందుబాటులోకి రాలేదు. ఇపుడు తాజాగా మరో టీమిండియా పేసర్ దూరం అయ్యాడు. యువపేసర్ తొడ కండరాల నొప్పితో ఆటకు దూరం కావడం గమనార్హం. కాగా దక్షిణాఫ్రికా పరనయటన సందర్భంగా టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఈకర్ణాటక బౌలర్ రెండు మ్యాచ్‌లు ఆడి ధారాళంగా పరుగులు ఇచ్చుకుని కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసాడు. సఫారీ గడ్డపై నిరాశపరిచిన నేపథ్యంలో మళ్లీ దేశవాళి క్రికెట్‌పై దృష్టిసారించిన ప్రసిద్‌కృష్ణ రంజీట్రోఫీలో ఆడేందుకు సిద్ధం అయ్యాడు. కర్ణాటక గుజరాత్ మధ్య శునరకవారం మొదలైన టెస్టులోప్రవేశించాడు. నరేంద్రమోడీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈమ్యాచ్‌లో 14.5 ఓవర్లు బౌల్‌చేసి ప్రసిద్ రెండు వికెట్లు తీసాడు. అయితే పదిహేనో ఓవర్ చివరి బంతి వేసటపుడు తొడకండరాలనొప్పితో విలవిల్లాడిపోయాడు. దీనితోపేసర్ వెంటనే మైదానం వీడాల్సి వచ్చింది. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆతడు కోలుకోడానికి సుమారు నాలుగునుంచి ఆరువారాల సమయం పడుతుంది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగే టెస్టుసిరీస్‌కు ఆతడు అందుబాటులో ఉండే అవకాశం లేదు. ఇక ఇంగ్లండ్‌తోసిరీస్‌లోభాగంగా ఇప్పటికే తొలిరెండుమ్యాచ్‌లకు జట్టుప్రకటించిన బిసిసిఐ పేస్‌దళంలో బుమ్రాతోపాటు మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్,ఆవేశ్‌ఖాన్‌లకు చోటు దకినకంది. ప్రసిద్‌కృష్ణ మాత్రం గాయం కారణంగా మిగిలిన మ్యాచ్‌ల్లో ఆడకపోవచ్చు.

# పుజారా, రహానేలకు మళ్లీ నిరాశే..!



**ముంబయి:** స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌లో సీనియర్ ఆటగాళ్లు ఛతేశ్వర్‌పుజారా, అజింక్యరహానెలకు మరోసారి నిరాశే ఎదురయింది. రంజీట్రోఫీలో డబుల్‌సెంచరీసాధించినా పుజారాపై సెలక్టర్లు విశ్వాసం ఉంచలేదు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా తొలిరెండు మ్యాచ్‌లకోసం సెలక్షన్‌కమిటీ టీమిండియానుప్రకటించింది. సుమారుగా దక్షిణాఫ్రికా సిరీస్‌లో తలపడిన జట్టునే ఎంపికచేసింది. గాయం నుంచి పూర్తిగా కోలుకనటని స్టార్‌పేసర్ మహ్మద్‌షమి జట్టుకు ఎంపికకాలేదు. వ్యక్తిగత కారణాలతో సఫారీతో టెస్టుసిరీస్‌నుంచి వైదొలిగిన ఇషాన్‌కిషన్‌ను సెలక్టర్లు విస్మరించారు. ఆతడిస్థానంలు ధ్రువ్‌జురెల్‌కు ఛాన్స్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలనుంచి కెఎస్‌భరత్ జట్టులోస్థానం నిలబెట్టుకున్నాడు. కెఎల్‌రాహులే వికెట్‌కీపింగ్ చేయాల్సి ఉంటుంది. రంజీలోగాయపడిన ప్రసిద్‌కృష్ణ స్థానంలో ఆవేష్‌ఖాన్ టెస్టుజట్టులోకి వచ్చాడు స్పిన్ విభాగంలో అశ్విన్, జడేజా, అక్షర్‌పటేల్‌లకు తోడుగా కుల్‌దీప్‌ను సెలక్టర్లు ఎంపికచేసారు. రోహిత్ కెప్టెన్సీలోని భారత్‌టీమ్ 25న హైదరాబాద్‌లో ఆరంభం అయ్యే తొలిటెస్టులో ఇంగ్లండ్‌తోతలపడుతుంది. బుమ్రా వైస్‌కెప్టెన్‌గా ఉంటాడు. జట్టులో రోహిత్, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, కెఎస్‌భరత్, ధ్రువ్‌జురేల్, అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్,జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.



# మా అమ్మ గొలుసు అమ్మి క్రికెట్ కిట్ కొనిచ్చింది..

## ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌కు ఎంపికయిన ధృవ్‌జురేల్

**ముంబయి:** భారత్ ఇంగ్లండ్‌మధ్య ప్రారంభం కానున్న ఐదు టెస్టుల సిరీస్‌కు ఉత్తరప్రదేశ్ ఆటగాడు ధ్రువ్‌జురెల్‌కు మూడో వికెట్‌కీపర్‌గా ఛాన్స్ వచినచంది. 22 ఏళ్ల యువ ఆటగాడు గత ఏడాది డిసెంబరులో ఇండియా ఏ తరపున దక్షిణాఫ్రికాలో పరనయటించాడు. అక్కడ రెండో అనధికార టెస్టులో 69 పరుగులుచేసాడు. ఇటీవల రంజీట్రోఫీలో కేరళపై రాణించాడు. దీనితో సెలక్టర్లు ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపికచేసారు. ఆర్మీస్కూలులో చదివిన ధ్రువ్ సెలవుల్లో ఆగ్రాలోని ఏకలవ్య స్టేడియంలోక్రికెట్‌క్యాంప్‌లో చేరాలనుకున్నాడు. దరఖాస్తుకూడా చేసినా తండ్రి మందలించడంతో వదిలేసాడు. తర్వాత నన్ను బుజ్జగించేందుకు 800 అప్పుచేసి బ్యాట్ కొనిచ్చాడని చెప్పాడు. కొంతకాలం తర్వాత క్రికెట్‌కిట్‌కొనివ్వాలని అడిగానని, దాని ధర ఆరునుంచి ఏడువేలుంటుందని చెప్పడంతో క్రికెట్ ఆడటం మానేయమని చెప్పాడన్నాడు. కానీ పట్టువీడకుండా బాత్రూంలోకి వెళ్లి తలుపులాక్‌చేసుకుంటే మా అమ్మ బంగారు గొలుసు అమ్మి క్రికెట్‌కిట్‌కొనిచ్చిందని ధ్రువ్‌జురైల్ చెప్పాడు. తర్వాత టీమిండియా జట్టుకు ఎంపికయ్యాననిచెపితే ఏజట్టు అని అడిగారని, రోహిత్, విరాట్ భయ్యాల జట్టుకు ఎంపికయినట్లు చెపితే నా కుటుంబం మొత్తం భావోద్వేగానికి గురయిందని జురైల్ అన్నాడు.

# సిటీ గ్రూప్ నుంచి 20వేల మంది ఉద్యోగులు ఔట్

**వాషింగ్టన్, జనవరి 13:** అమెరికాలోని ప్రముఖ బ్యాంకు ఉద్యోగులకు షాకింగ్ వార్త చెప్పింది. రాబోయే రెండేళ్లలో 20వేల మంది ఉద్యోగులను లేదా దాదాపు 10శాతం ఉద్యోగులను తొలగించాలని సిటీ గ్రూప్ యోచిస్తోంది. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాబడులను పెంచేందుకు వాల్‌స్ట్రీట్ దిగ్గజం సిటి గ్రూప్ 2024లో ఉద్యోగాలను తగ్గించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. 2023 నాల్గవ త్రైమాసికంలో 1.8బిలియన్ డాలర్ల నష్టాలను ఆ కంపెనీ వెల్లడించింది. అయితే ఆదాయం గత సంవత్సరంతో పోలిస్తే 3శాతం తగ్గి 17.4బిలియన్ డాలర్లకు చేరుకుంది. తొలగింపుల వల్ల బ్యాంకుకు 2.5 బిలియన్ల డాలర్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. 'ముఖ్యమైన అంశాల ప్రభావం కారణంగా నాలుగవ త్రైమాసికం చాలా నిరాశాజనకంగా ఉన్నప్పటికీ, సిటీని సరళీకృతం చేయడంలో 2023లో మా వ్యూహాన్ని అమలు చేయడంతో మేము గణనీయమైన పురోగతి సాధించాము' అని సిటీ గ్రూప్ సిఇఒ జేన్ ఫ్రేజర్ అన్నారు. సిటీ తొలగింపులు 2026 నాటికి దాని ఉద్యోగుల సంఖ్యను 1,80,000కి తీసుకు వస్తాయని




సిటి గ్రూప్ ప్రతినిధి పేర్కొన్నారు. గత యేడాది చివర్లో బ్యాంకులో దాదాపు 10శాతం సీనియర్ మేనేజర్ స్థాయి వారిని తొలగించారు. సిటి గ్రూప్ రాబడిని మెరుగుపర్చడం లక్ష్యంగా 2023సెప్టెంబర్‌లో భారీ మార్పులు శ్రీకారం చుట్టింది. ఉద్యోగాల తొలగింపుతో బ్యాంకు దాని లాభాల లక్ష్యాలకు చేరువయ్యే అవకాశం ఉంది. ఆర్థిక సంస్థలు తమ స్టాక్ ధరలలో క్షీణతతో కూడిన గందరగోళ సంవత్సరం నుంచి కోలుకోవడానికి ప్రయత్నిస్తున్నందున సిటీ బ్యాంకు సంస్థాగత సమగ్ర మార్పు వచ్చింది. ఫోర్బ్స్ ప్రకారం యుఎస్‌లోని 15 అతిపెద్ద బ్యాంకులు గత ఆగస్టులో ఒక్క రోజులో 46 మిలియన్ డాలర్లకు పైగా విలువను కోల్పోయాయి.

# వాణిజ్యం

# అదానీకి సర్కార్ భారీ ఆర్డర్

**ముంబై, జనవరి 13:** పండుగ సమయంలో అదానీ గ్రూప్ మరో పెద్ద ఆర్డర్ సొంతం చేసుకుంది. అయితే ఈ సారి ప్రభుత్వం నుంచి కావడం విశేషం. దీంతో అదానీకి చెందిన ఒక కంపెనీ షేర్లు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. వివరాల్లోకి వెళితే అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఇసియు) నుంచి పెద్ద ఆర్డర్‌ను అందుకుంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఈ సమాచారాన్ని స్టాక్ మార్కెట్‌కు వెల్లడించటంతో స్టాక్ మార్కెట్లలో కోలాహలం నెలకొంది. అదానీ న్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జనవరి 11, 2024న సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి లెటర్ ఆఫ్ అవార్డ్ అందుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ స్కీమ్ కింద దేశంలో ఎలక్ట్రోలైజర్‌ల తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా ఈ ఆర్డర్ వచ్చింది. దేశంలో సంవత్సరానికి 198.5 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి అదానీ న్యూ ఇండస్ట్రీస్‌కు అప్పగించబడినట్లు ఆర్డర్ నిబంధనల ప్రకారం వెల్లడైంది. ఈ ప్రాజెక్ట్ ఎలక్ట్రోలైజర్ తయారీకి సంబంధించిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్



కిందకు వస్తుంది. గత యేడాది జనవరిలో అదానీ గ్రూప్ కంపెనీలు పొందిన షాక్ తర్వాత ప్రస్తుతం గ్రూప్ కంపెనీలు తిరిగి రికవరీ ట్రాక్‌లో కొనసాగుతున్నాయి. గ్రూప్‌లో అగ్రగామి సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లలో కూడా అదే పెరుగుదల కనిపించింది. ప్రస్తుతం ఆర్డర్ అందించిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రిత్వ శాఖ కిందకు వస్తుంది. ఇది సోలార్ విండ్ రెన్యూవబుల్ ఆథారిటీ నిల్వ వ్యవస్థలు, విద్యుత్ వ్యాపారం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి ఆర్ఇ-ఆధారిత ఉత్పత్తుల ప్రచారం, అభివృద్ధిలో నిమగ్నమై ఉంది.

**న్యూఢిల్లీ, జనవరి 13:** గతంతో తక్కువ ధరకు లభించిన టివి కేబుల్ కనెక్షన్ ఇప్పుడు బాగా ప్రియమైంది. నెలనెలా పెద్దమొత్తంలో వెచ్చించాల్సి వస్తోంది. అయితే ఫిబ్రవరి 1 నుంచి ఈ విభాగంలో పలు మార్పులు జరగనున్నట్లు తెలుస్తోంది.

# కేబుల్ ఛార్జీల పెరుగుదల..

ఎంటర్‌టైన్‌మెంట్ ప్రియులపై దీని ప్రభావం ఉండనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రోజువారీ పెరుగుతున్న ఖర్చులను తట్టుకుని సేవలు అందించాలంటే ధరలు పెంచకతప్పదని ప్రముఖ బ్రాడ్‌కాస్టర్స్ ప్రకటించాయి. ఈ ఖర్చుని కస్టమర్స్‌పై రుద్దేందుకు రెడీ అవుతున్నాయి. ఓ వైపు ధరలు, మరోవైపు కంటెంట్ ఖర్చులు విపరీతంగా పెరిగిన తరుణంలో ఈ కఠిన నిర్ణయం తీసుకోక తప్పదని ఆయా సంస్థలు చెబుతున్నాయి. ప్రముఖ సంస్థలు సోనీ పిక్చర్స్, జీ నెట్‌వర్క్ పెరగనున్న ధరలపై ఇప్పటికే తమ ఖాతాదారులకు సమాచారం అందించాయి. వీటిల్లో క్రీడా వార్తలు ప్రసారం చేసే ఛానళ్ల తమ సబ్‌స్క్రిప్షన్ రేటును ఏకంగా 25శాతానికి పెంచనున్నట్లు తెలిపాయి. ఇక మిగతా ప్లేయర్స్ ఈ ట్రెండ్‌పై ఎలా వ్యవహరిస్తారో వేచి చూడాల్సిందే. ఛార్జీల పెంపుకు సంబంధించిన ప్రతిపాదనలను రిఫరెన్స్ ఇంటర్ కనెక్ట్ ఆఫర్‌లో మొదట ప్రచురించాల్సి ఉంటుంది. ఇది జరిగిన 30 రోజుల తర్వాత నుంచి పెరిగిన సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు అమల్లోకి వస్తాయి. అంటే ఫిబ్రవరి 1 నుంచి యూజర్లకు మోతమోగిద్ది.

# ఇకపై మందుల కొరత మరింత తీవ్రం

**న్యూఢిల్లీ, జనవరి 13:** భారత్‌లో రానున్న రోజుల్లో మందుల కొరత, మందుల ధరలు పెరగవచ్చు. పరిశ్రమ అధికారుల ప్రకారం మధ్యస్థ, చిన్న సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక లాబీ గ్రూపులు, సంఘాలు ఇటీవల ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించిన



నిబంధనలకు అనుగుణంగా తమ అసమర్థతను వ్యక్తంచేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో చాలా యూనిట్లు మూతపడాల్సి వస్తుందని చెప్పారు. ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు వ్యవస్థీకృత ప్రాంగణాలు, ప్లాంట్, పరికరాల అవసరాల కోసం సవరించిన నిబంధనలకు అనుగుణంగా ఉండడం తప్పనిసరి అని పేర్కొంటూ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీల పని విధానాలకు సంబంధించి సవరించిన నిబంధనల 'షెడ్యూల్-ఎం'కి సంబంధించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నియమం వార్షిక ఉత్పత్తి నాణ్యత సమీక్ష, దాని ఉత్పత్తి కోసం రిస్క్ మేనేజ్‌మెంట్, ఫార్మాస్యూటికల్ నాణ్యత వ్యవస్థకు సంబంధించిన నిబంధనలను కూడా కలిగి ఉంటుంది. ఫార్మా స్యూటికల్ కంపెనీలకు ఎంతపెద్ద ఆఫీసుఉండాలి? ఎంతపెద్ద ఫ్యాక్టరీ ఉండాలి, ఏ ప్లాంట్లు, ఏ పరికరాలు వాడాలి అనే విషయాలు ఇందులో ఉన్నాయి. వీటన్నింటికి సంబంధించిన వివరాలను అందించాలి. అంతేకాకుండా డ్రగ్స్ ఉత్పత్తికి మంచి పద్ధతులు ఏవి అనే సమాచారం కూడా ఉంది. ఇది మాత్రమే కాదు, ఔషధ కంపెనీలు ప్రతి సంవత్సరం నాణ్యత సమీక్ష, నాణ్యత రిస్క్ మేనేజ్‌మెంట్‌ను కూడా సమీక్షించవలసి ఉంటుంది. ఫార్మా పరిశ్రమలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఇ) షెడ్యూల్ నిబంధనలు దశలవారీగా తప్పనిసరిచేయాలని గతయేడాది జులైలో ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవియా చెప్పారు. దీని తర్వాత ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొత్త షెడ్యూల్ మార్గదర్శకాలను ఆరు నెలల్లో రూ.250 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన కంపెనీలు అనుసరించాల్సి ఉంటుంది. అయితే దీనికంటే తక్కువ టర్నోవర్ ఉన్న కంపెనీలకు దీని కోసం ఒక సంవత్సరం వరకు సమయం ఇచ్చింది. ప్రభుత్వం ఈకొత్త నిబంధనవల్ల చాలాయూనిట్లు మూత పడతాయని, ఫలితంగా మందులధరలు పెరిగి కొరత ఏర్పడుతుందని చెప్పారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కాలపరిమితి చాలా తక్కువ. కొత్త నిబంధనల అమలు చిన్న కంపెనీలకు సవాలుగా మారుతుందని, దీనివల్ల నిర్వహణ ఖర్చులు శాశ్వతంగా పెరగడంతోపాటు వాటి ఖర్చులు పెరిగే అవకాశం ఉందన్నారు.

# పిపిఎఫ్‌తో పన్ను మినహాయింపు చాలా ఈజీ

**ముంబై, జనవరి 13:** చాలా మంది ఆదాయం లేదని పొదుపు చేయడం మానేస్తుంటారు. కానీ చిన్న మొత్తంలో కూడా పొదుపు చేస్తే భారీ మొత్తం అవుతోంది. ముఖ్యంగా ప్రభుత్వం పథకాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా కచ్చితమైన ఆదాయం వస్తుంది. అందుకే చాలా పోస్టాఫీస్ పథకాల్లో పొదుపు చేస్తుంటారు. అయితే కొంత మంది ఉద్యోగులు టాక్స్ పే చేయాల్సి వస్తుంది. వారికి 80(సి) కింద పొదుపు పథకాల్లో పొదుపు చేస్తే ట్యాక్స్ మినహాయింపు ఉంటుంది. ముఖ్యంగా పిపిఎఫ్‌లో పొదుపు చేస్తే కచ్చితమైన రాబడి వస్తుంది. అలాగే పిపిఎఫ్ ద్వారా రూ.1,50,000లను 80(సి) చూపించుకోవచ్చు. పిపిఎఫ్ అకౌంట్ మీరు బ్యాంకులు, పోస్టాఫీసుల్లో తెరవొచ్చు. పిపిఎఫ్‌లో సంవత్సరానికి కనిష్టంగా రూ.500, గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఇందులో ఒకేసారి పెట్టుబడి పెట్టొచ్చు. లేదా నెలనెలా కూడా పెట్టుబడి పెట్టొచ్చు. అయితే సంవత్సరానికి కనిష్టంగా రూ.500 పెట్టుబడి పెట్టాలి లేకుంటే అకౌంట్ ఇన్‌యాక్టివ్ అవుతోంది. అయితే పిపిఎఫ్‌లో భద్రత ఉంటుంది. కానీ రాబడి ఎలా ఉంటుందని మీరు సందేహం వ్యక్తం చేయొచ్చు. ప్రస్తుతం పిపిఎఫ్ వడ్డీరేటు 7.1శాతంగా ఉంది. పిపిఎఫ్‌లో మెచ్యూరిటీ పిరియడ్ ఉంటుంది. పిపిఎఫ్‌లో 15యేళ్ల మెచ్యూరిటీ పిరియడ్ ఉంటుంది. ఆ లోపల మీకు ఏమైనా అత్యవసరం ఉంటే అందులోంచి లోన్ కూడా తీసుకోవచ్చు. మీరు పెట్టుబడిని మరో ఐదేళ్లు పెంచితే మీకు వచ్చేది మరింత పెరుగుతోంది. అయితే పిపిఎఫ్ అకౌంట్‌ను భారత్ పౌరులు మాత్రమే తెరిచే అవకాశం ఉంటుంది. పిల్లలపై పేరుపై కూడా పిపిఎఫ్ అకౌంట్ తీయొచ్చు.




# ఐపిఒలతో ఈక్విటీ మార్కెట్లకు రూ.82వేల కోట్ల నిధులు

**ముంబై, జనవరి 13:** ప్రపంచ మార్కెట్లతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉందని, రానున్న రోజుల్లో దేశీయ ఈక్విటీ మార్కెట్లోకి భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని కోటక్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ (కెఐబి) మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఎస్ రమేష్ అన్నారు. ప్రస్తుతం వస్తున్న ఐపిఒలు చాలా వరకు మంచి ఫలితాలను సాధిస్తున్నాయి. దీంతో రాబోయే 12-24 నెలల్లో ఐపిఒల ద్వారా ఈక్విటీ మార్కెట్లకు 10 బిలియన్ డాలర్ల నిధులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. 2023లో వచ్చిన ఐపిఒలు అంచనాల కంటే ఎక్కువ ప్రీమియంతో లిస్ట్ అయ్యాయి. టాటా టెక్నాలజీస్, మ్యాన్‌కైండ్ ఫార్మా వంటి కంపెనీలు మంచి ఫలితాలను నమోదు చేశాయి. ఇదే బాటలో రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలు ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రావడానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం సూచీలు సరికొత్త గరిష్టాలను నమోదు చేస్తున్నాయి. పరిస్థితులు కూడా ఐపిఒలకు అనుకూలం గా ఉండడంతో కంపెనీలు భారీ ఎత్తున నిధుల సమీకరణకు ముందడుగు వేస్తున్నాయని పేర్కొన్నారు. 2024లో ఇప్పటి వరకు దాదాపు 27 కంపెనీలు 28,500 కోట్ల రూపాయలను సమీకరించడానికి సెబి నుంచి అనుమతిని పొందాయి. అలాగే మరో 33-36 కంపెనీలు రూ.40,500 కోట్లను సమీకరించడానికి సెబి అనుమతి కోసం వెయిట్ చేస్తున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.